www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్  సంపుటి : 14  సంచిక : 348  శుక్రవారం, ఆగస్టు 29, 2025, పేజీలు - 12  వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



కుటుంబ వివరాలు..

పథకాల నమోదు

అందరికీ లబ్ది కలిగేలా

పథకాల రీ డిజైన్

అధికారులతో

ఉన్నతస్థాయి సమీక్షలో

సిఎం చంద్రబాబు

# ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డు

**అమరావతి, ఆగస్టు 28 :** రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ ఆధార్ తరహాలో 'ఫ్యామిలీ కార్డు' ఇవ్వాలని సిఎం చంద్రబాబు నిర్ణయించారు. ఈ కార్డులో ప్రభుత్వ పథకాలు సహా అన్ని వివరాలు పొందుపర్చాలని, ఎప్పటికప్పుడు వివరాలను అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ అవ సరాలపై క్షేత్రస్థాయి సమాచారం తీసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమం అవసరమైతే వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలి. ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదు. అందరికీ లబ్ధి కలిగేలా పథకాల రీడిజైన్ అంశం పరిశీలిద్దాం. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై ఏపీ సీఎం చంద్రబాబు గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఫ్యామిలీ కార్డ్ జారీ చేయాలని సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ కార్డు ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు.. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో మిగతా2లో...

## గోదావరి జలాల తరలింపులో శ్రీపాద కీలకం



మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారంలలో నీరు నిల్వ అసాధ్యం

ఈ మూడింట్లో నిర్మాణ,నిర్వహణ లోపాలు ఉన్నాయి

కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా అదే

అల్లుడు స్వాతిముత్యం..మామ ఆణిముత్యం అంటూ సెటైర్లు

వరద ప్రభావిత ప్రాంతాల్లో సిఎం రేవంత్ ఏరియల్ సర్వే



**హైదరాబాద్,ఆగస్ట్28:** గోదావరి జలాలను తెలంగాణలో ఎక్కడికి తరలించాలన్నా ఎల్లంపల్లి ప్రాజెక్టు కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌తో కలిసి వరదప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో వచ్చిన వరదలతో పలువురు చిక్కుకుపోయారు. ఈ నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం శ్రీపాద ఎల్లంల్లిని పరిశీలించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. స్ట్రాటజిక్ లోకేషన్‌తో కట్టిన ప్రాజెక్టు శ్రీపాద ఎల్లంపల్లి అని.. కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా ఉందన్నారు. నిపుణులు కట్టిన ప్రాజెక్టు కాబట్టే ఎల్లంపల్లి దశాబ్దాలుగా నిలబడిందని పేర్కొన్నారు. మేడిగడ్డ పనికిరాకుండా పోయింది. మేడిగడ్డ రిపేరు చేయకుండా.. అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయొచ్చు కదా? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సీఎం సమాధానమిచ్చారు. అతి తెలివితేటలతో మామ, అల్లుడు .. ఒకరు స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారు. మేడారం, అన్నారం, సుందిళ్ల.. మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యంతో నిర్మించారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలి, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలి. 3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో మిగతా2లో...

## ఆలస్యంగా విధులకు ఉద్యోగులు

చర్యలు తప్పవని హెచ్చరించిన మంత్రి తుమ్మల



**హైదరాబాద్,ఆగస్ట్28:** ఉద్యోగలు తరచూ ఆలస్యంగా విధులకు రావడంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయంలో తన మంత్రిత్వ శాఖ పరిధిలోని శాఖలు మరియు కార్పోరేషన్ల ఉద్యోగుల హాజరుపై మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. ఉదయం 10.40 వరకు కూడా తమ విధులకు హాజరుకాక పోవడంపై మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరుకాని ఉద్యోగుల నుండి వివరణ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రేపటి నుండి ఉద్యోగులంతా ఉదయం 10.30 గంటలకు వరకు విధులకు హాజరుకావాలని, హాజరుకాని ఉద్యోగులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మిగతా2లో...



## విద్యాసంస్థలకు సెలవులు ప్రకటన

**హైదరాబాద్,ఆగస్ట్28:** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో 13 జిల్లాల్లో పాఠ శాలలకు విద్యాశాఖ సెలవులు ప్రకటించింది. మిగతా2లో...

## 20 ఏళ్లలో ఎప్పుడూ ఇంతటి వర్షం చూడలేదు

● సిద్దిపేటలో భారీ వర్షంతో కాలనీల్లోకి నీరు

● ముంపు ప్రాంతాల్లో హరీష్ రావు పర్యటన



**సిద్దిపేట,ఆగస్టు 28:** గత 20 సంవత్సరాలలో సిద్దిపేటలో ఇలాంటి వర్షం ఎప్పుడు పడలేదని బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట పట్టణంలో కురిసిన వర్షాలకు కోమటి చెరువు నాల వరద ఉదృతికి గురైన ముంపు ప్రాంతాలు శ్రీనగర్ కాలనీ, శ్రీనివాస్ నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. క్షేత్రస్థాయి లో పర్యటించి చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను, మున్సిపల్ మిగతా2లో...

## అల్పపీడనంతో అతలాకుతలం

కామారెడ్డి,మెదక్ జిల్లాల్లో తీరని నష్టం

రోడ్లు, కల్వర్లుకు గండ్లు..రాకపోకలు అంతరాయం

నీట మునిగిన దాదపు అన్ని పంటలు

ఊళ్లన్నీ చెరువుల్లా మారడంతో ప్రజల అవస్థలు

డ్రోన్ల ద్వారా ఆహార పొట్లాల అందచేత

ముమ్మరంగా సహాయక కార్యక్రమాలు

ఉమ్మడి జిల్లాలో భారీ వర్షంతో జలమయం

రెండ్రోజులు పాటు విద్యాసంస్థలకు సెలవులు

అసవరమైతే తప్ప బయటకు రావద్దన్న కలెక్టర్



**నిజామాబాద్, ఆగస్టు 28 :** అల్ప పీడన ప్రభావం నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను భారీ వర్షం అతలాకుతలం చేసింది. రెండు రోజుల పాటు ఏకధాటిగా కురుస్తూనే ఉంది. దీంతో జనజీవనం స్తంభించిపోయింది. ఈ క్రమంల పాఠశాలలకు ప్రభుత్వం సెలవు మిగతా2లో...

## విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు


- హైదరాబాద్ హైటెక్ సిటీ తరహాలో రూపకల్పన




**అమరావతి,ఆగస్టు 28 :** విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ప్రభుత్వం అధికారిక ప్రకటన చేసింది. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ తరహాలో విశాఖలోని మధురవాడ దగ్గర 500 ఎకరాల్లో డేటా సిటీని అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. హౌసింగ్ డేటా సెంటర్లు, కృత్రిమ మేధ (ఏఐ) హబ్‌ల ఏర్పాటుకు అందులో చోటు- కల్పించను ంది. డీప్ -టె-క్నాలజీ, బిగ్ డేటా, ఏఐ రంగాల్లో ప్రపంచ వ్యాప్తంగా విస్తృత అవకాశాలున్నాయని భావిస్తు న్న ప్రభుత్వం.. వాటిని అందిపుచ్చుకోవడానికి ఈ డేటా సిటీపై ప్రత్యేక దృష్టి మిగతా2లో...

## సహాయక చర్యలకు హెలికాప్టర్లు

ఆర్మీ హెలికాప్టర్లు పంపాలని బండి ఆదేశం



**కరీంనగర్, ఆగస్టు 28 :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షా లకు పలు జిల్లాలు అతలాకుతలం అవుతు న్నాయి. భారీ వర్షాల కారణంగా లోతట్టు- ప్రాంతాల ప్రజలు వరదల్లో చిక్కుకున్నారు. ఈ నేపథ్యంలో వరదల్లో ఉన్నవారిని రక్షించడానికి రాష్ట్రానికి మూడు ఆర్మీ హెలికాప్టర్లు రావాల్సి ఉంది. హెలికాప్టర్లు ఎంతకు రాకపోయే సరికి రక్షణ శాఖ అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్ చేసి సమాచారం తెలుసుకున్నారు. హెలికాప్టర్లను మిగతా2లో...

## సిరిసిల్ల జిల్లా వరద ప్రాంతాల్లో కెటిఆర్ పర్యటన

వరదనష్టంపై ఆరా తీసిన బిఆర్ఎస్ నేత

రేవంత్ నీరో చక్రవర్తి అంటూ విమర్శలు




**సిరిసిల్ల, ఆగస్టు 28 :** భారీ వర్షాల కారణంగా ప్రజలు ఇంత అవస్థలు పడుతుంటే సిఎం రేవంత్ రెడ్డికి పట్టింపులే నట్లుగా ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. దోమకొండ చెరువు తెగిపోయి కామారెడ్డి రాకపోకలు నిలిచిపో యా యని అన్నారు. కెటిఆర్ సిరిసిల్లలో మీడియాతో మాట్లాడుతూ.. రోమ్ నగరం తగలపడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించి నట్లుగా ఉందని, వరదలు ముంచెత్తుతుంటే మూసీ సుందరీకరణ గురించి, ఒలింపిక్స్ క్రీడల గురించి సమీక్ష చేస్తున్నారని ఎద్దేవా మిగతా2లో...

# ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డు

(మొదటి పేజీ తరువాయి)

సహా అన్ని వివరాలను ఫ్యామిలీ కార్డులో ఏపీ ప్రభుత్వం పొందుపరచనుంది. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఏయే కుటుంబానికి ఏమేం అవసరాలున్నాయనే అంశాన్ని క్షేత్రస్థాయి నుంచి సమాచారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమం అవసరమైన వారికి వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలని మార్గనిర్దేశర చేశారు. ప్రతి కుటుంబానికి ఇచ్చే ఫ్యామిలీ కార్డులో ప్రభుత్వం ఇచ్చే పథకాల వివరాలను పొందుపరచాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డును ఉపయోగించుకోవాలని దిశానిర్దేశర చేశారు. అందరికీ లబ్ధి కలిగేలా అవసరమైతే పథకాలను రీ-డిజైన్ చేసే అంశాన్నీ పరిశీలిద్దామని సీఎం చెప్పుకొచ్చారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు పెరగాలని వాటిని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని సూచించామని అన్నారు. ప్రభుత్వ పథకాల కోసం కార్డుల్లో ఫ్యామిలీలను విభజించుకుంటున్నారంటూ సీఎం వ్యాఖ్యానించారు. కుటుంబం ఉమ్మడిగా ఉన్న సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందులో భాగంగానే ఫ్యామిలీ కార్డులకు రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# విద్యాసంస్థలకు సెలవులు ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

నల్లగొండ, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, సిద్దిపేట, జగిత్యాల, సిరిసిల్ల,కామారెడ్డి, మెదక్, నిర్మల్, ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు- విద్యాసంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయకు రాకూడదని అధికారులు సూచించారు. వర్ష ప్రభావం కారణంగా కామారెడ్డి జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు ఆగస్టు 29, 30 వరకు సెలవులు ప్రకటించినట్లు- ప్రభుత్వం తెలిపింది. భారీ వర్షాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సెలవులను మరో రెండు రోజులు పొడిగించింది. అందువల్ల పాఠశాలలు, కళాశాలలు బంద్ కానున్నాయి.సిద్దిపేట జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల ప్రభావంతో కామారెడ్డి, మెదక్ జిల్లాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

# అల్పపీడనంతో అతలాకుతలం

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించింది. రెండు రోజుల పాలు సెలవులు ప్రకటించారు. భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కామారెడ్డి పట్టణం నీట మునిగింది. లోతట్టు- ప్రాంతాల్లో భారీగా వరద నీరు చేరింది. దీంతో జిల్లా జలదిగ్భందనంలో ఉంది. అలాగే నిజామాబాద్ నుంచి హైదరాబాద్ కు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రధాన రహదారులన్నీ జలమయ మయ్యాయి. ఉరుములు, మెరుపులతో మొదలైన వర్షం క్రమంగా భారీ వర్షంగా మారింది. దీంతో నగరం దాదాపు జలమయం అయింది. దీంతో భారీగా వరద నీరు చేరి రోడ్లు చెరువులను తలపించాయి. మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లాయి. పలు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచి భారీగా ట్రాఫిక్ స్తంభించింది. దీంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు. వర్షం కారణంగా రోడ్లపై నీరు నిలిచిపోవడంతో బయటకు వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు- పరిసర ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకురావొద్దని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే ఉమ్మడి జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. అదేవిధంగా తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో గురువారం జరగాల్సిన అన్ని పరీక్షలను అధికారులు వాయిదావేశారు. శుక్రవారం జరగాల్సిన పరీక్షలను యథాతథంగా నిర్వహిస్తామని వెల్లడించారు. శ్రీరామ్ సాగర్ కు ఎగువ నుంచి వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో ప్రాజెక్టు లోతట్లు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూపరింటెండెంట్ జగదీష్ హెచ్చరికలు జారీ చేశారు.

# విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

సారించింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖలో ఐటీ- రంగం అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకుంది. ఐటీ- మంత్రి లోకేశ్ ఆలోచనలకు అనుగుణంగా 'డేటా సిటీ-' రూపుదిద్దుకోనుంది. విశాఖకు వచ్చే ఐటీ- ఆధారిత కంపెనీలకు డేటా సిటీ-ని కేంద్రంగా చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. విశాఖలో 6 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్ ఏర్పాటును ధ్రువీకరిస్తూ ఇన్వెస్ట్ ఇండియా ఎక్స్‌లో పోస్టు చేసింది. దీనిపై కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ కూడా అధికారికంగా నిర్ధరించింది. ఒక గిగావాట్ సామర్థ్యంతో ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో నిర్మాణం కానుంది. గ్రీన్ ఎనర్జీ వినియోగంతో గేమ్ ఛేంజర్‌గా నిలవనుంది. మూడు సముద్రపు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ల ద్వారా విశాఖలో ఈ కేంద్రం ఏర్పాటు-కాను

# ఆలస్యంగా విధులకు ఉద్యోగులు

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగులంతా రైతులకు అందుబాటులో ఉండేవిధంగా పనిచేయాలని, రైతులకు కావాల్సిన టార్పలిన్లు అందుబాటులో ఉంచాలని, పంటలు తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. యూరియా పరిస్థితులపై సమీక్ష నిర్వహించిన మంత్రి.. రాష్ట్రానికి వస్తున్న యూరియాను డిమాండ్ ఎక్కువగా ఉన్న జిల్లాల వారిగా కేటాయించాలని, అలాగే నిన్న జిల్లాలలో కురిసిన భారీ వర్షాలకు జరిగిన పంట నష్టం వివరాలు త్వరగా సేకరించాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపిని ఆదేశించారు.

# 20 ఏళ్లలో ఎప్పుడూ ఇంతటి వర్షం చూడలేదు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులను హరీష్ రావు ఆదేశించారు. సిద్దిపేట పట్టణ కేంద్రంలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. తొగుట మండలంలో 20 సెంటీమీటర్ల వర్షం పడి ప్రజలు ఇబ్బంది పడ్డారని బిఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ రావు సిద్దిపేటలో మీడియాతో మాట్లాడుతూ.. భారీ వర్షం వల్ల సిద్దిపేటలో పలు కాలనీలు జలమయమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేటలో వచ్చిన వరదను తగ్గించడానికి నర్సాపూర్ చెరువుకు ఒక మీటర్ తొలిగించామని, నర్సాపూర్ చెరువు నీటిని శనిగరం వాగు, మందపల్లి వాగు వైపు నీళ్లు మళ్లించామని తెలియజేశారు. భవిష్యత్తులో వరద వచ్చినపుడు ఎలా చర్యలు చేపట్టాలో ఇంజనీరింగ్ అధికారులు ప్రణాళికలు చేయాలని సూచించడం

# గోదావరి జలాల తరలింపులో శ్రీపాద కీలకం

(మొదటి పేజీ తరువాయి)

లోపం ఉంది. ఏదైనా ప్రమాదం జరిగేతే గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకుపోతాయి. మేం.. 80వేల పుస్తకాలు చదవలేదు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావిని సలహా అడుగుతున్నాం ఏం చేద్దామని. మేడిగడ్డ విషయంలో సాంకేతిక కమిటీ- సూచనల ప్రకారం వెళ్తాం. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తాం అని సీఎం స్పష్టం చేశారు. వరద పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న సీఎం.. పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్నాయి. కుండపోతగా కురుస్తున్న వానలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతకుముందు కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలపై సమీక్షించారు సీఎం రేవంత్‌రెడ్డి. అనంతరం మెదక్, పెద్దపల్లి జిల్లాలో సీఎం బృందం ఏరియల్ సర్వే చేసింది. అనంతరం వరదలపై అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు గోదావరి జలాలు గుండెకాయ అని ఉద్ఘాటించారు. కాళేశ్వరం ఘోష్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, మామ అల్లుడు ఎన్ని కుట్రలు చేసిన పాపాలు పోవని విమర్శించారు. అల్లుడు స్వాతిముత్యం.. మామ ఆణిముత్యమని ఎద్దేవా చేశారు. నీళ్లు నింపితే గ్రామాలే కొట్టుకపోతాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ అన్నారం, సుందిళ్ల ప్రాజెక్ట్‌లో లోపాలు ఉన్నాయని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో సాంకేతిక వైఫల్యం ఉందని తెలిపారు. డిజైన్లు, నిర్మాణం, నిర్వహణ లోపం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.సిఎం, ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద నుంచి కామారెడ్డికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బయలు దేరారు. కామారెడ్డిలో ముంపు పరిస్థితులను పరిశీలించారు. 3 బ్యారేజీల్లో నీటినిల్వ, ఎత్తిపోత క్షేమం కాదని ఎన్డిఎస్ఎ చెప్పిందని, నిర్మాణం, నిర్వహణలో లోపం ఉందని నిపుణుల కమిటీ- చెప్పిందని అన్నారు. నీరు నిల్వ చేశాక మొత్తం కూలిపోతే.. గ్రామాలు కొట్టు-కు పోతాయని, కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# వర్ష నష్టాలపై ప్రాథమిక అంచనా వేయండి

- నష్టాలపై నివేదికలు వెంటనే అందచుయండి
- సంబంధిత శాఖల అధికారులకు సిఎస్ సూచన

హైదరాబాద్,ఆగస్ట్28: రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు సంబంధిత శాఖల కార్యదర్శులను ఆదేశించారు. రాష్ట్రంలో గత కొద్దీ రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలవలన జరిగిన నష్టాలపై వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో గురువారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, వికాస్ రాజ్, సబ్యసాచి ఘోష్, ముఖ్య కార్యదర్శులు రాహుల్ బొజ్జ, రఘునందన్ రావు, శ్రీధర్ , పోలీస్ శాఖ ఉప మరియు అడిషనల్ డీజీ మహేష్ భగవత్ తదితర ఉన్నతాధికారులు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రధానంగా నిర్మల్, కామారెడ్డి, మెదక్, సిరిసిల్ల జిల్లాలు అధికంగా నష్టాన్ని చవి చూశాయని, వీటితో పాటు- ఇతర జిల్లాల్లో కూడా గణనీయమైన నష్టం వాటిల్లిందని అన్నారు. ఈ నష్టాలకు సంబంధించి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలన్నారు. ఈ ప్రాథమిక నివేదికలతో పాటు- జరిగిన నష్టాలను తెలియచేసే ఫోటోలు,వీడియో క్లిప్పింగులు, పత్రిక క్లిప్పింగులు కూడా జతపర్చాలని సి.ఎస్ పేర్కొన్నారు. వివిధ శాఖల కార్యదర్శులు, సంబంధిత జిల్లా కలెక్టర్లు నష్టాలపై పంపిన ఈ ప్రాథమిక నివేదికలను సంకలనం చేయాలని విపత్తుల నిర్వహణ శాఖ కు తెలిపారు. ఇప్పటికే పలు జిల్లాల్లో భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, చెరువులు, విద్యుత్ లైన్లను యుద్ధ ప్రాతిపదికన పునరుద్దరించాలని రామకృష్ణారావు ఆదేశించారు. వర్షాలు మరికొన్ని రోజులు వచ్చే అవకాశం ఉన్నందున మరింత అప్రమత్తతతో ఉండాలని స్పష్టం చేశారు. దురదృష్టవశాత్తు మరణించిన వారి కుటు-ంబాలకు నిబంధనలను అనుసరించి ఎక్స్ గ్రేషియా ను అందచేయాలని అన్నారు.గౌరవ ముఖ్యమంత్రివర్యులు పూర్తి స్థాయిలో సమీక్షించనున్నందున సంబంధిత శాఖలన్ని వివరాలతో, తీసుకున్న చర్యల నివేదికలతో సిద్ధంగా ఉండాలని కోరారు.

# సహాయక చర్యలకు హెలికాప్టర్లు

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధం చేసినట్లు- కేంద్ర రక్షణ శాఖ అధికారులు చెప్పారని తెలిపారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో బాధిత ప్రాంతాలకు చాపర్లు రావడంలో ఆలస్య మవుతోందని వివరించారు. ప్రత్యామ్నాయ స్టేషన్ల నుంచి చాపర్లను రప్పించేందుకు చర్యలు చేపడుతు న్నట్లు పేర్కొన్నారు. నాందెడ్, బీదర్ స్టేషన్ల నుంచి చాపర్లను పంపేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు బండి సంజయ్ స్పష్టం చేశారు. భారీ వర్షాలతో ఎస్సారెస్పీ, మానేరు నదులకు విపరీతంగా వరద వస్తోందని పేర్కొన్నారు. వరద ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా తరలించే పక్రియను రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన తీసుకుని చర్యలు చేపట్టాలన్నారు. సహాయక చర్యలకు పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు ఎన్డీఆర్ఎఫ్ టీ-ంలు నిమగ్నమయ్యాయని ఆయన చెప్పుకొచ్చారు. వీలైనంత తొందరగా చాపర్లను పంపాలని కేంద్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ కోరారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ముప్పు ప్రాంతాల వారిని అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. ఏదైనా సమస్య ఎదురైతే.. వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని బండి సంజయ్ సూచిస్తున్నారు. తెలంగాణకు ఆర్మీ హెలికాప్టర్ల రాక ఆలస్యంపై రక్షణ శాఖ అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఫోన్ చేశారు. తెలంగాణకు మూడు హెలికాప్టర్లను రెడీగా ఉంచామని కేంద్ర రక్షణ శాఖ అధికారులు తెలియజేశారు. ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తుండటంతో వాతావరణం అనుకూలించక పోవడంతో బాధిత ప్రాంతాలకు చాపర్ల రాక ఆలస్యమవుతోందని అధికారులు వివరించారు.ప్రత్యామ్నాయ స్టేషన్ల నుండి చాపర్లను రప్పించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారని పేర్కొన్నారు. నాందేడ్, బీదర్ స్టేషన్ల నుండి చాపర్లను పంపేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. భారీ వర్షాలతో ఎస్సారెస్పి, మానేరు నదులకు విపరీతంగా వరద వస్తోందని బండి సంజయ్ చెప్పారు.

# సిరిసిల్ల జిల్లా వరద ప్రాంతాల్లో కెటీఆర్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. గతంలో ఖమ్మంలో వరదలు వస్తే కూడా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించాలని, రైతులకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పనిచేయక పోయినా.. అధికారులు, పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని కెటిఆర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా వరదలు ముంచెత్తుతుంటే.. మూసీ సుందరీకరణపై సమీక్షనా.. అంటూ రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. సిరిసిల్లలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం కేటీ-ఆర్ మీడియాతో మాట్లాడారు. రాబోయే నాలుగు రోజుల పాటు- వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతుంది. ప్రస్తుతం పంట నష్టం ఎంత జరిగింది..? ఆస్తి, ప్రాణ నష్టం ఎంత జరిగింది..? ఎంత మంది విపత్తుల్లో ఉన్నారు..? అని చూడడం ముఖ్యమా అని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల్లో వరదలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు హెలికాప్టర్‌లను పంపి సామాన్యుల ప్రాణాలను కాపాడడం జరిగింది. ఇవాళ మన రాష్ట్రానికి చెందిన హెలికాప్టర్లు బీహార్ ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్నాయి. ఇంకా ఎక్కడెక్కడ్నో తిరుగుతున్నయ్ తప్ప సామాన్యులకు అందుబాటులో లేవు. ఖమ్మంలో వరదలు వస్తే పట్టించున్న నాథుడు లేడు. ముగ్గురు మంత్రులున్నా ఖమ్మం జిల్లాకు హెలికాప్టర్‌ను పంపలేదు. చివరకు ఇవాళ నర్మాలలో చిక్కుకున్న ఐదుగురిని ఎన్డీఆర్ఎఫ్ హెలికాప్టర్ వచ్చి కాపాడింది. ఒక వ్యక్తి వరదలో కొట్టుకుపోయాడు. కొంత ఆస్తి నష్టం, పంట నష్టం కూడా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఉంటే ఇంత నష్టం జరిగి ఉండకపోయేది. ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఎక్కడైతే పంట నష్టం జరిగిందో అక్కడ ఎకరానికి రూ. 25 వేలు పరిహారం ఇవ్వాలి. ప్రాణ నష్టం జరిగిన కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి. కూలిపోయిన ఇండ్లకు వాటి స్థానంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మా నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పర్యటిస్తూ సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారని కేటీ-ఆర్ పేర్కొన్నారు. వరద బాధితులకు ఆహారం, వైద్య సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజలను ఆదుకునే ప్రయత్నం చేస్తాం. రెవెన్యూ, పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నానని కేటీఆర్ తెలిపారు.

# కామారెడ్డి వరద ప్రాంతాల్లో మంత్రి సీతక్క పర్యటన

- స్థానిక ప్రజలతో మాట్లాడి పరిస్థితి సమీక్ష
- బాధితులకు తక్షణ సాయం అందించాలని ఆదేశం




కామారెడ్డి,ఆగస్ట్28: జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సదుపాయాలు కల్పించాలని అన్నారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, మంచినీరు, వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉంచాలని, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉండి ప్రతి కుటుంబానికి అవసరమైన సాయం అందించాలన్నారు. ఈ పర్యటనలో ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. వరుసగా కురుస్తున్న అధిక వర్షాల కారణంగా ముంపునకు గురైన కామారెడ్డి పట్టణంలోని జి.ఆర్ కాలనీని మంత్రి స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసు కున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో రవాణా అంతరాయాలు, విద్యుత్ సమస్యలు, త్రాగునీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. సహాయక చర్యలు నిరంతరంగా కొనసాగుతాయన్నారు. ప్రభుత్వం, అధికారుల అప్రమత్తత వల్ల ప్రాణనష్టాన్ని నివారించగలిగామని, వరద ముంపులో చిక్కుకున్న చాలామందిని రక్షించామనిసీఎం గారు వర్షాలు వరదల మీద వరుస సమీక్షలు నిర్వహిస్తూ మంత్రులను, అధికార యంత్రాంగాన్ని గైడ్ చేస్తున్నారన్నారు. అర్ధరాత్రి అకస్మాత్తుగా

# వర్షాల బీభత్సంతో గోడలు కూలి నిరాశ్రయులైన కుటుంబం

**లక్ష్మీదేవిపేటరాజేశ్వరరావు పల్లి శనిగరం సాంబయ్య.**





**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 28( పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లా ,వెంకటాపుర్ (రామప్ప) మండలం,లక్ష్మీదేవిపేట గ్రామం రాజేశ్వరరావుపల్లిలో గత రెండు రోజులుగా కురుస్తున్న కుంభవృష్టి వర్షాలు ప్రజల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. వెంకటాపుర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామం రాజేశ్వరావుపల్లికి చెందిన శని గారం సాంబయ్య ఇంటి గోడలు గురువారం తెల్లవారు జామున కూలిపోవడంతో ఆ కుటుంబం ఒకే క్షణంలో నిరాశ్రయులైంది.పగలు వానల్లోనూ, రాత్రి గాలివానల్లోనూ ఎప్పుడైనా ఇల్లు కూలిపోతుందే మోనన్న భయంతో కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదృష్టవశాత్తూ ఎటువంటి ప్రాణ నష్టం సంభవించలేదు. అయితే గృహోపకరణాలన్నీ మట్టిలో కలసి పోయి ఆర్థిక నష్టం వాటిల్లింది.గ్రామస్థులు వెంటనే సహాయహస్తం చాపగా, ప్రభుత్వం అకాలంలో గృహం కోల్పోయిన ఈ కుటుంబానికి అత్యవసర సాయం అందించాలని కోరుతున్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

**నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన యువనేత కుంజా సూర్య**



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 (పీపుల్స్ న్యూస్):**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ ధనసరి అనసూయ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు,మంగపేట మండలం లోని రాజుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రీ బాలయ్య చిన్న కుమారుడు కర్రీ పుల్లయ్య ఇటీవల అనారోగ్యం తో స్వర్గస్థులు అవ్వగా వారి నివాసం వద్దకు వెళ్లి అయన చిత్ర పఠానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కాంగ్రెస్ పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుంది అని భరోసానిచ్చి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ ధనసరి అనసూయ సీతక్క కుమారుడు యువ నాయకులు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్యన్న చొరవ తో అయన కుటుంబ సభ్యులకు 10,000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొట్రూ సమ్మయ్య,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, బ్లాక్ కార్యదర్శి తుమ్మూరి రాంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ చందర్లపాటి శ్రీనివాస్,సింగల్ విండో డైరెక్టర్ గంటా సునీత రామారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలన్న,సీనియర్ నాయకులు తుమ్మల ముఖర్జీ, తీగల మల్లారెడ్డి,పైయ్యావుల నర్సింహారావు,గంగెర్ల రాజారత్నం,బోనుగు హనుమంతరావ్, గంగెర్ల నాగరాజు, కొమరం సారయ్య,వీర్ల జయకృష్ణ,కర్రీ ఏడుకొండలు, కర్రీ శ్రీను, కర్రీ చిన్నోడు,సోలిపురం సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# బాధితులు పోలీస్ సహాయం కోసం 100 కు డయల్ చేయండి

**డిజిపి డాక్టర్ జితేందర్**

**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, ఆగస్టు 28, (పీపుల్స్ న్యూస్ ) :** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తెలంగాణ పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తతో ఉన్నారని , పోలీస్ సహాయం కోసం బాధితులు 100 నెంబర్ కు డయల్ చేయాలని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో డిజిపి కార్యాలయంలో గురువారం తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని కామారెడ్డి ,మెదక్, నిర్మల్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు పడుతున్నాయని స్థానిక పోలీస్ సిబ్బంది అప్రమత్తతతో ఉంటూ ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్నారని తెలియజేశారు. ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలతో కలిసి పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. భారీ వర్షాలు పడుతున్న ప్రాంతాల్లో అవసరమైతే తప్ప ప్రజలు ప్రయాణాలు చేయవద్దని డిజిపి సూచించారు. బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు హెలికాప్టర్ ను ఉపయోగిస్తున్నామని, అత్యవసర సమయాల్లో ఆదుకునేందుకు అదనపు పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని వివరించారు.

# మూసాపేట్ అంబేద్కర్ నగర్ గణనాథునికి ప్రత్యేక పూజలు



**కూకట్ పల్లి, ఆగస్టు 28,, (పీపుల్స్ న్యూస్ ) :** మూసాపేట అంబేద్కర్ నగర్ లో మూసాపేట్ శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్ కర్క మహేష్, రమేష్ పాటిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మండపాన్ని కూకట్ పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్కనాగరాజు సందర్శించి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్కడాకయ్య, కర్కరవీందర్,కర్క శ్రీకాంత్, భరత్,కర్కబిట్టు, కర్కలోహిత్ రాజ్, పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో భారీ వర్షాలు - ప్రజలు అప్రమత్తంగా ఉండాలి"

**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 28(పీపుల్స్ న్యూస్):**రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో, ములుగు జిల్లా లోని లోతట్టు ప్రాంతాలు గోదావరి, జంపన్న వాగు పరివాహక ప్రాంతాలలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తున్నాము. ప్రజలు వరద నీటి ప్రవాహంలో ఉన్న వంతెనలు, కల్వర్టులు, రహదారులపై నుంచి దాటరాదు. అలాగే శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండకూడదు. తడిగా ఉన్న విద్యుత్ కరెంట్ పోల్స్, ట్రాన్స్ఫార్మర్లు తాకరాదు. గ్రామాల్లో చేపల వేటకు ఎవ్వరూ వెళ్లరాదు. అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని, వరద ప్రవాహాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ సందర్భంలో ములుగు జిల్లా లో పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉంచబడిందని, ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా వాటిని ఎదుర్కొనేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాము. ముంపు ప్రాంతాల్లో తక్షణ సహాయ చర్యల కోసం జిల్లా విపత్తు ప్రతిస్పందన దళాలు ( డి డి ఆర్ ఎఫ్ ) ( ఎస్ డి ఆర్ ఎఫ్ ) ను ఏర్పాటు చేసాము. ఎటువంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు పోలీస్ సహాయం పొందేందుకు డయల్ 100ను వినియోగించు కోవాల ని తెలియజేస్తున్నాము.ములుగు మీదుగా ఏటూరు నాగారం మరియు వెంకటాపురం, వాజీడు, మంగపేట మండలాలు వెళ్లే ప్రయాణికులు బోగోత జలపాతం విక్షించే పర్యాటకులు కూడా వర్షాలు తగ్గే వరకు తమ ప్రయాణాలను తాత్కాలికంగా వాయిదా వేసుకోగలరు.భారీ వర్షం వలన ముంపు ప్రాంతం లో ఉన్నటువంటి ప్రాజెక్ట్ నగర్ లోని 10 కుటుంబాలను పునరావాస కేంద్రంకి తరలించడం జరిగింది, వారిని రాత్రి గౌరవ ములుగు ఎస్ పి శబరిష్, పి ఐ పి ఎస్ పరామర్శించి వారికి ఫ్రూట్స్ అందజేశారు.ఎటువంటి అవంచానియా సంఘటనలు జరగకుం డా ములుగు ఎస్ పి రాత్రి బందో బస్తు లో ఉన్నటువంటి సిబ్బంది ని ఆకస్మికంగా తనిఖీ చేసి, వారికి తగిన సూచనలు చేసి జిల్లా పోలీస్ యంత్రాంగన్ని అప్రమత్తం చేసినారు.ములుగు జిల్లాలో రాత్రి కురిసిన భారీ వర్షాల ప్రభావం:భారీ వర్షాల కారణంగా ములుగు జిల్లా లో పలు ప్రాంతాల్లో వాగుల వరద ప్రవాహం పెరిగి రహదారుల పై వరద కొనసాగుతోంది. ములుగు పోలీస్ స్టేషన్ పరిధి సర్వపూర్ శివారులో బొగ్గులవాగు వరద ప్రవాహం పెరిగి రహదారి మీదుగా వరద ప్రవహిస్తోంది. డైవర్షన్ రూట్: జగ్గన్నగూడెం వైపు ప్రయాణం చేసే వారు అంకన్నగూడెం మీదుగా వెళ్లాలి. వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధివెళ్తుర్లపల్లి నుండి కొండాపూర్ వెళ్లే రహదారిలో మోరంచ వాగు వరద ప్రవాహం పెరిగి రహదారి మీదుగా ప్రవహిస్తోంది. డైవర్షన్ రూట్: కొండాపూర్ వెళ్లేవారు ఘన్పూర్ ధర్మారావు పేట మీదుగా ప్రయాణించాలి.పస్రా పోలీస్ స్టేషన్ పరిధిపస్రా నుండి ఏటూరునాగారం వెళ్లే మార్గంలో జలగలంచ వాగు వరద ప్రవాహం పెరిగి రహదారి మీదుగా ప్రవాహం ప్రవహిస్తుంది. డైవర్షన్ రూట్: ఏటూరు నాగారం వెళ్లే వారు పస్రా – నార్లపూర్



– మేడారం రోడ్డు మీదుగా మేడారం మార్గం ద్వారా ప్రయాణిం చాలితాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధి చింతల్ నుండి ఎల్బాక మధ్యలో జంపన్న వాగు వరద ప్రవాహం పెరిగి బ్రిడ్జి మీదుగా ప్రవహిస్తోంది. డైవర్షన్ రూట్: ఎల్బాక, పడిగపూర్ వెళ్లేవారు మేడారంకొంగలమడుగు మార్గం ద్వారా వెళ్లాలి.ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ పరిధి దొడ్ల నుండి కొండయి మధ్యలో జంపన్న వాగు వరద ప్రవహం పెరిగి రాకపోకలు నిలిచిపోయాయి, కొండయి గ్రామం వెళ్లే వాళ్ళ కోసం పడవ సౌకర్యం కలదు.ఎలిశెట్టిపల్లి నుండి చలిపాక మధ్యలో జంపన్న వాగు వరద ప్రవహం పెరిగి రాకపోకలు నిలిచిపోయాయి, చలిపాక గ్రామం వెళ్లే వాళ్ళ కోసం పడవ సౌకర్యం కలదు

# పోరాట ఫలితంగా సాధించిన విజయం



**ఫారెస్ట్ ఉన్నతాధికారులతో చర్చలు సఫలం**
**జిల్లా ప్రజలకు మినహాయింపు**





**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 (పీపుల్స్ న్యూస్):**రేపటి ధర్నా ర్యాలీ తాత్కాలికంగా వాయిద గత నెల రోజులుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బ్రతుకు జీవుడా అని. వాహనదారులపై ఫ్యాగ్ స్టాక్ పేరుతో ఏటూరు నాగారం. పసర లో ఫారెస్ట్ అధికారులు చెక్ పోస్టులు (టోల్గేట్) లు ఏర్పాటుచేసిన దానిపై జిల్లావ్యాప్తంగా పోరాటాలు నిర్వహించినప్పటికీ ఫారెస్ట్ అధికారులు స్పందించక పోవడంతో ఈనెల 29 అనగానేడు ఏటూరు నాగారం లో ఫ్యాగ్ స్టాగ్ వద్ద జిల్లా వ్యాప్తంగా ప్రజాసంఘాలు బాధిత వాహనదారులతో పెద్ద ఎత్తున ధర్నా, ర్యాలీ తలపెట్టడంతో ఫారెస్ట్ ఉన్నతాధికారులు సిపిఎం జిల్లా బృందంతో చర్చలు జరపడానికి ఆహ్వానించడంతో చర్చలకు సిద్ధమై ఒక గంట పాటు చర్చలు నిర్వహించారు.చర్చల సందర్భంగా డి ఎఫ్ ఓ ఎఫ్ డి ఓ రేంజర్ సమక్షంలో అనేక ప్రతిపాదనలు పెట్టగా చట్టబద్ధం గానే ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఏది ఏమైనప్పటికీ మా ప్రాంతంలోని లోకల్ మండలాలకే అని అధికారులు చెప్పడంతో అలా కాదు జిల్లావ్యాప్తంగా అన్ని వాహనాలకు వర్తింప చేయాలని. అది ఒక ప్రైవేట్ వాహనాలకే కాకుండా టీఎస్ ఆర్టీసీ బస్సులకు కూడా మినహాయించాలని. అది లోకల్ అని నిరూపించుకోవడానికి ఆన్లైన్ ద్వారా ఒక అప్లికేషన్ ప్రింట్ చేసి ఆన్లైన్ అప్లికేషన్ ఫారెస్ట్ అధికారులు పంపాలని అప్పటి వరకు (నేటి నుండి) పక్కనుండి పంపడం కానీ లేదంటే ప్రతి వాహనా నికి చెక్ చేసి లోకల్ ములుగు జిల్లా వ్యాప్త వాహనాలు మినహా యించి మ్యానువల్ ద్వారా ప్యాగ్ స్టాక్ వసూలు చేస్తామని ఫారెస్ట్ ఉన్నతాధికారులు హామీ ఇచ్చారు. అలా అమలు కాని పక్షంలో మా దృష్టికి తీసుకురమ్మని కూడా అధికారులు తెలియజేశారు.మేము పెట్టిన ప్రతిపాదనలు అన్నియు సానుకూలంగా స్పందించినందుకు సిపిఎం జిల్లా పార్టీగా అభినందనలు తెలియజేశారు. చర్చల సారాంశం ప్రకారం అమలు చేయకుండా విస్మరిస్తే తిరిగి పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేస్తూ రేపు తలపెట్టిన ధర్నా. రాస్తారోకోను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు జిల్లా వ్యాప్తంగా వాహనదారులు. ప్రజలు గ్రహించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి దావూద్ విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. ఈ చర్చల సందర్భంగా జిల్లా నాయకులు జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ.తుమ్మల వెంకటరెడ్డి, పోదిల్ల చిట్టిబాబు. సోమ మల్లారెడ్డి. గొంది రాజేష్.లు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో ములుగుకి మూడవ స్థానం

**ప్రభుత్వం నుండి ప్రశంసాపత్రం.**
**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం.**
**నెరవేరుతున్న ఇల్లు లేని పేదల సొంతింటి కల.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 (పీపుల్స్ న్యూస్ ):**నిరుపేదలకు సొంత ఇళ్లను అందించే లక్ష్యంతో అమలు చేస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జిల్లా లో వేగవంతం గా జరిగేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేస్తున్నారని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. తెలిపారు.మొదటి విడత రెండవ విడత లో42 శాతం గ్రౌండింగ్ పూర్తి అయినందున ఈ ఆగష్టు మాసము లో రాష్ట్ర స్థాయి లో ములుగు జిల్లాకు మూడవ స్థానం దక్కిన నేపథ్యంలో ప్రభుత్వం నుండి వచ్చిన ప్రశంసాపత్రం, ల్యాప్ టాప్ ని గురువారం కలెక్టర్ తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ రెవిన్యూ, సి. హెచ్. మహేందర్ జి తో కలిసి పీడీ హౌసింగ్, యస్. సూర్య నారాయణకి అందచేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి మన జిల్లా ను రాష్ట్ర స్థాయిలో మంచి స్థానం లో నిలబెట్టేందుకు ప్రజా ప్రతినిధులు, మండల స్పెషల్ అధికారులు, హౌసింగ్ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీఓ లు, ఎం.పీ.వో.లు, పంచాయతీ అధికారులు కృషి చేయాలని నిర్దేశించారు.క్షేత్ర స్థాయి లో అధికారులు నిర్మాణాల్లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల ను ఎప్పటికప్పుడు సందర్శించి లబ్ధిదారులతో నిరంతరం మాట్లాడుతూ ఇసుక, మొరం తదితర సామాగ్రి నిర్ణిత ధరలకు అందేలా పర్యవేక్షణ చేస్తున్నారన్నారు.

# లంబాడ తీజ్ పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.







**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 (పీపుల్స్ న్యూస్ ):**బంజారా, లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది తీజ్ పండుగ అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.గురువారం ములుగు జిల్లా కేంద్రంలో లంబాడ తీజ్ పండుగ ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి లతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లంబాడి సమాజం ఆచార సంప్రదాయాలు ఎంతో గొప్పవని, వాటిని తరతరాలకు అందించడం అభినంద నీయం.తీజ్ పండుగ లాంటి వేడుకలు కేవలం మతపరమైనవి కాకుండా, సామాజిక ఐక్యతకు, సాంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకలని అన్నారు.ఈ ఉత్సవాల ద్వారా సమాజంలో ఆనందం, ఐక్యత పెరుగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో లంబాడి సమాజ ప్రముఖులు గోవింద నాయక్, ఇతర పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒకవైపు యూరియా కొరత మరోవైపు భారీ వర్షాలు

**-ఏటూరునాగారం మండల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాడూర్ రఘు**



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 (పీపుల్స్ న్యూస్):**ఇవేమీ పట్టించుకోకుండా బీహార్‌లో తిరుగుతున్న సీఎం రేవంత్ రెడ్డి రేపు ఒలింపిక్స్‌పై సమీక్ష.. మొన్న సినీ నిర్మాతలతో భేటీ రైతులు యూరియా దొరకక కష్టాలు పడుతుంటే కనీసం ఒక రివ్యూ చేయని సీఎం పైగా రాష్ట్రంలో యూరియా కొరత అసలు లేదంటూ అబద్ధాలు నిన్న రాత్రి నుండి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, ఈ సమస్యను గాలికొదిలేసి.. ఒలింపిక్స్ మీద ఫైవ్ స్టార్ హోటల్లో కూర్చొని రివ్యూ మీటింగ్లు పెడుతున్న రేవంత్ రెడ్డి రైతుల కష్టాలు, ప్రజల ప్రాణాలంటే రేవంత్ రెడ్డికి అసలు లెక్కలేదా?

# డ్రగ్స్ కేసులో మహీంద్రా యూనివర్సిటీ కీలక ప్రకటన




**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలన సృష్టించిన మల్నాడు రెస్టారెంట్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. రెస్టారెంట్ యజమాని ఇచ్చిన సమాచారం మేరకు మహీంద్రా యూనివర్సిటీలో అధికారులు తనిఖీ చేయగా.. విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో మహీంద్రా యూనివర్సిటీ కీలక ప్రకటన విడుదల చేసింది. 'మహీంద్రా యూనివర్సిటీలో, మేము క్రమశిక్షణ, నిజాయితీ, చట్టానికి గౌరవం వంటి అత్యున్నత ప్రమాణాలను పాటిస్తాము. ఇటీవల కొంతమంది విద్యార్థులకు నార్కోటిక్స్ కేసులో ప్రమేయముందని వెలువడిన పరిణామాలపై మేము తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాము. మత్తుపదార్థాల వినియోగం, కలిగి ఉండటం లేదా పంపిణీ చేయడాన్ని విశ్వవిద్యాలయం ఖండిస్తుంది"మహీంద్రా యూనివర్సిటీ జీరో టాలరెన్స్ పాలసీని అనుసరిస్తుంది. చట్టాన్ని ఉల్లంఘించే, మా విద్యార్థి సమాజం భద్రత, సంక్షేమాన్ని ప్రమాదంలోకి నెట్టే ఏ చర్యకైనా విశ్వవిద్యాలయ నియమావళి, వర్తించే చట్టపరమైన నిబంధనల ప్రకారం కఠినమైన శిక్షలు విధించబడతాయి. ఈ కేసు దర్యాప్తులో పోలీసులకు పూర్తిగా సహకరించాము. సమస్య వేగంగా, సముచితంగా పరిష్కారమయ్యేలా అన్ని విధాల సహాయాన్ని అందించాము. మా సంస్థ విలువలు, సమగ్రతను కాపాడటానికి అవసరమైన ప్రతి చర్య తీసుకుం టూ, సురక్షితమైన, బాధ్యతాయుతమైన, క్రమశిక్షణతో కూడిన క్యాంపస్ వాతావరణాన్ని కొనసాగిం చడానికి కట్టుబడి ఉన్నాము. ప్రతి విద్యార్థి అభివృద్ధి చెందగల సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడానికి అంకితభావంతో ఉన్నాము. ఉన్నత విద్యాసంస్థగా, మత్తుపదార్థాల వినియోగ ప్రమాదాలు, చట్టపాలన ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు మా విధానాలు, కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తాము. విద్యార్థులు బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకుని మహీంద్రా యూనివర్సిటీ ప్రతిపాదించే విలువలను కాపాడాలని కోరుకుంటున్నాము.' అని మహీంద్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. యాజులు మేడూరి ఓ ప్రకటనలో చెప్పుకొచ్చారు.

# బాబోయ్ భారీ వర్షంతో సిద్దిపేట అతలాకుతలం



**సిద్దిపేట, ఆగస్టు 28:** జిల్లా కేంద్రంలో (బుధవారం) రాత్రి నుంచి కుండపోతగా కురిసిన వర్షానికి పలు కాలనీలు నీట మునిగాయి. నీట మునిగిన కాలనీలను సిద్ది పేట జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి, కమిషనర్ అనురాధ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొత్త బస్టాండ్ నుంచి మోడరన్ బస్టాండ్ మధ్యలో, రోడ్డు వెంట, బ్రిడ్జి పైన నీరు నిలిచిన ప్రాంతాలను పరిశీలించి నీటి ఉధృతి తగ్గేవరకు రాకపోకలు నిలిపివేయాలని, పోలీస్ అధికారులు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు కలెక్టర్ కట్టా హైమావతి.శ్రీనగర్ కాలనీలో నీట మునిగిన ప్రాంతాన్ని ఒక ప్రైవేట్ అపార్ట్‌మెంట్‌పైన నుంచి వీక్షించి నీటమునిగినన కాలనీ వాసులను సురక్షిత ప్రాంతాలను తరలించడం కోసం ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను రప్పించి పునరావాస కేంద్రాల్లోకి మళ్లించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు కలెక్టర్ కట్టా హైమావతి.కోమటిచెరువు మత్తడి నుంచి నీరు ఉధృతంగా వెళ్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అలాగే ఎన్‌సాన్‌పల్లి నుంచి కోమటి చెరువు నీరు వచ్చే బ్రిడ్జి గుండా కాలువ నిండ నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. అలాగే శ్రీచైతన్య స్కూల్ ముందు భాగంలో ఉన్న కల్వర్టు నుంచి నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించి రోడ్ డ్యామేజ్ అయిన ప్రాంతంలో కోతకు గురికాకుండా ఇసుక బస్తాలు వేయాలని అధికారులకు ఆదేశించారు కలెక్టర్ కట్టా హైమావతి.శ్రీనివాస్ నగర్ కాలనీలో నీట మునిగిన ప్రాంతాన్ని,లోహిత్ సాయి ఆస్పత్రిపై నుంచి నర్సాపూర్ చెరువు నీట మునిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తూ కింద ఉన్న నర్సాపూర్ చెరువు మత్తడి ప్రాంతాన్ని పరిశీలించి నీరు వేగంగా వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సహాయక చర్యలను ఏసీపీ రవీందర్, తహసీల్దార్ కిరణ్, పోలీస్ ఇతర శాఖల అధికారులు తదితరులు పర్యవేక్షించారు.

# భారీ వర్షాలతో వేగంగా సహాయక చర్యలు




**హైదరాబాద్, ఆగస్టు28:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉన్నామని తెలంగాణ డీజీపీ జితేందర్ పేర్కొన్నారు. భారీ వర్షాలతో ఇబ్బంది పడుతున్న వారిలో ఇప్పటివరకు రెండు వేల మందిని రెస్క్యూ చేశామని తెలిపారు. ఎయిర్‌ఫోర్స్, ఆర్మీ సహాయంతో రెండు హెలికాప్టర్ల ద్వారా రెస్క్యూ చేశామని వెల్లడించారు. రెండు వేల మంది సిబ్బందితో ఎస్డీఆర్ఎఫ్‌నుఏర్పాటు చేసి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టామని చెప్పుకొచ్చారు, ఎన్డీఆర్ఎఫ్‌కుదీటుగా ఎస్డీఆర్ఎఫ్ టీమ్స్ పని చేస్తున్నాయని ఉద్ఘాటించారు డీజీపీ జితేందర్.తెలంగాణలో ఎన్డీఆర్ఎఫ్‌తోపాటు ఎస్డీఆర్ఎఫ్ కూడా రెస్క్యూ చేస్తోందని తెలిపారు. (గురువారం) ఏబీఎన్ డీజీపీ జితేందర్ మాట్లాడారు. తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయని.. ఎక్కడ కూడా ప్రజల ప్రాణాలు పోకుండా రెస్క్యూ చేస్తున్నామని వెల్లడించారు. గత ఏడాది నుంచి ఎస్డీఆర్ఎఫ్ మంచి ఫలితాలను ఇస్తోందని తెలిపారు. అన్ని జిల్లాల ఎస్పీలకు ఆదేశాలిస్తూ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఒకవైపు వినాయక చవితి ఉత్సవాలు జరుగుతున్నప్పటికీ వరదలపై పోలీస్ శాఖ వేగంగా సహాయక చర్యలు చేపడుతోందని తెలిపారు డీజీపీ జితేందర్.హైదరాబాద్‌లో రాత్రి పూటమే వర్షం కురుస్తోండటంతో ఇబ్బంది లేదని వెల్లడించారు. నగరంలో భారీ వర్షాలు, వరద వచ్చిన వాటిని ఎదుర్కోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పుకొచ్చారు. డీజీపీ కార్యాలయంలో సహాయక టీమ్స్‌ను సిద్ధం చేశామని తెలిపారు. కామారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ప్రధాన రహదారులు ధ్వంసం అయ్యాయని చెప్పుకొచ్చారు. ఒక రైల్వే ట్రాక్ కూడా పూర్తిగా ధ్వంసమైందని.. వాటిని పునరుద్ధరించడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని డీజీపీ జితేందర్ పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రుణ సదుపాయం - నెలకు రూ.4000 కడితే చాలు



**హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే స్థోమత లేని పేదలకు ప్రభుత్వం రుణసాయం చేస్తోంది. నల్గొండ జిల్లాలో మొదటి విడతగా స్థలం ఉన్న వారికి 19 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసింది. ఈ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రతి ఒక్క లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తోంది. తొలి దశలో ఎల్?-1 కింద మండ లానికో గ్రామాన్ని ఎంపిక చేసి నిర్మాణ కోసం ప్రోసీడింగ్స్ ఇచ్చారు. ఆ తర్వాత రెండో దశలో ఒక్కో నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇళ్లు మంజూరు చేశారు.పునాది పూర్తి చేస్తే మొదటి విడత బిల్లు మంజూరవుతుంది. దానికి పునాది తీయడం, రాతికట్టడంతో పాటు సిమెంట్?, సీకులు, ఇసుక, మేస్త్రీలకు, కూలీలకు డబ్బులు అవసరం అవుతాయి. ఆ డబ్బులు లేని కొందరు పేదలు ఇప్పటి వరకు ఇళ్ల నిర్మాణం ప్రారంభించలేదు. మహిళా సంఘాల ద్వారా వీరికి స్త్రీనిధి, బ్యాంకుల ద్వారా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఇప్పటి వరకు 250 మందికి మంజూరు : నల్గొండ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనా నిర్మించుకునేందుకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులకు ఆయా గ్రామాల్లోని మహిళా సంఘాల ద్వారా రూ.లక్ష రుణం మంజూరు చేస్తున్నారు.

# హెలికాప్టర్లు పంపించండి అధికారులకు బండి సంజయ్ ఫోన్



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు జిల్లాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు వరదల్లో చిక్కుకున్నారు. ఈ నేపథ్యంలో వరదల్లో ఉన్నవారిని రక్షించడానికి రాష్ట్రానికి మూడు ఆర్మీ హెలికాప్టర్లు రావాల్సి ఉంది. హెలికాప్టర్లు ఎంతకు రాకపోయే సరికి రక్షణ శాఖ అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్ చేసి సమాచారం తెలుసుకున్నారు. హెలికాప్టర్లను సిద్ధం చేసినట్లు కేంద్ర రక్షణ శాఖ అధికారులు చెప్పారని తెలిపారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో బాధిత ప్రాంతాలకు చాపర్లు రావడంలో ఆలస్యమవుతోందని వివరించారు. ప్రత్యామ్నాయ స్టేషన్ల నుంచి చాపర్లను రప్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.నాందెడ్, బీదర్ స్టేషన్ల నుంచి చాపర్లను పంపేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు బండి సంజయ్ స్పష్టం చేశారు. భారీ వర్షాలతో ఎస్సారెస్పీ, మానేరు నదులకు విపరీతంగా వరద వస్తోందని పేర్కొన్నారు. వరద ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా తరలించే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన తీసు కుని చర్యలు చేపట్టాలన్నారు. సహాయక చర్యలకు పూర్తి సహాయ సహ కారాలు అందించేందుకు ఎన్డీఆర్ఎఫ్ టీంలు నిమగ్నమ య్యాయని ఆయన చెప్పుకొచ్చారు. వీలైనంత తొందరగా చాపర్లను పంపాలని కేంద్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ కోరారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ముప్పు ప్రాంతాల వారిని అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. ఏదైనా సమస్య ఎదురైతే.. వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలు నుంచిబయటక రావొద్దని బండి సంజయ్ సూచిస్తున్నారు.

# తుది దశకు బీసీ రిజర్వేషన్ల బిల్లు



**హైదరాబాద్:** దేశ వ్యాప్తంగా సంచలనంగా మారిన బీసీ బిల్లు అంశం తుది దశకు చేరుకుందని అనిపిస్తుంది. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పిస్తూ.. అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. అయితే ఈ బిల్లుకు కేంద్రం అమోదం తెలపకపోవడంతో తీవ్ర దుమారం లేచింది. దీంతో..సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు తమ పార్టీ ఎంపీలతో పాటూ, ఇండియా కూటమి ఎంపీల మద్దతు కూడగట్టారు. అంతేకాదు ఢిల్లీ జంతర్ మంతర్ లో బీసీ రిజర్వేషన్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ధర్నాకు దిగారు. అయితే ధర్నా ముగిసాక రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి వినతి పత్రం ఇవ్వాలనుకున్నారు. కానీ రాష్ట్రపతి అపాయింట్మెంట్ ఇవ్వలేదు.. దాంతో మోడీ సర్కార్ బీసి రిజర్వేషన్లు అమలుకు అడ్డం పడుతుందని ఆరోపించారు. ఇక ఢీల్లీ వదిలి రాష్ట్రంలోనే ఏం చెయ్యాలనే దానిపై డిసైడ్ చేస్తామని గతంలో సీఎం రేవంత్ స్పష్టం చేశారు.రిజర్వేషన్ల కోసం కేంద్రంపై చేసిన ఒత్తడితో ఎటువంటి ఫలితం రాకపోవడంతో ఇక ఏం చెయ్యాలనే దానిపై తెలంగాణ సర్కార్ కసరత్తు చేసింది. రిజర్వేషన్ల విషయంలో పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా నిర్ణయాలు తీసుకునే అంశంపై చర్చించినట్లు సమాచారం. ఈ మేరకు బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అంశం తుది దశకు చేరుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కాంగ్రెస్ నేతలు రిజర్వేషన్ల పెంపు కోసం పలు ప్రయత్నాలు కూడా చేసినట్లు చెబుతున్నారు. తెలంగాణ షెడ్యూల్డు కులాల బిల్లు (ఎస్సీ వర్గీకరణ)-2025, తెలంగాణ ధార్మిక- హిందూ మత సంస్థల- ధర్మాదాయములు-2025 బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టింది.ఈ నేపథ్యంలో మంత్రుల సబ్ కమిటీతో పాటు న్యాయ సంప్రదింపుల కమిటీతో విస్తృత చర్చలు జరిపినట్లు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. వారు ఇచ్చిన ఆప్షన్లపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. చర్చల అనంతరం తెలంగాణ సర్కార్ ముందు... కమిటీలు మూడు ఆప్షన్లను ఉంచింది. 1. పార్టీ పరంగా బీసీలకు 42 శాతం ఎన్నికల్లో అవకాశం ఇవ్వడం 2. స్పెషల్‌తో రిజర్వేషన్లు ఇవ్వడం3. కేంద్రం ఆమోదముద్ర వేసే వరకు వేచి చూస్తూ.. ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు చేయడంస్థానిక సంస్థ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ.. బీసీ రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వంపై కూడా ఒత్తిడి పెరిగిందని చెప్పుకోవచ్చు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందనే దానిపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది.

# జలమయమైన రామాయంపేట ఎంపీ రఘునందన్ పర్యటన



**సిద్దిపేట:** మెదక్ జిల్లాలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా 30.1 సెం.మీ వర్షపాతం నమోదైంది. హావేలిఘనాపూర్ మండలం సర్దనలో 30 సెంటీమీటర్ల కుండపోత వాన కురిసింది. నాగపూర్‌లో 27 సెం. మీ వర్షపాతం నమోదైంది. చేగుంటలో 22 సెం. మీ, రామయంపేట మండలంలో 20 సెం.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తోంది. ఈ మేరకు మెదక్ నుంచి బోధన్, బాన్సువాడ వైపు బస్సు సర్వీసులు నిలిపివేసినట్లు అధికారులు ప్రకటించారు. రామాయంపేట మండలంలో వర్షం ధాటికి పలు కాలనీలు జలమయం అయ్యాయి. ప్రధాన రహదారులపై భారీగా వరద వచ్చి చేరింది. దీంతో రాకపోకలు పూర్తిగా.. నిలిపోయాయి.ఈ నేపథ్యంలో మెదక్ జిల్లా రామాయంపేటలోని వరద బాధిత ప్రాంతాల్లో ఎంపీ రఘునందన్ రావు పర్యటించారు. సిద్దిపేట - రామాయంపేట 765 డీజీ జాతీయ రహదారిపై నందిగామ వద్ద కల్వర్టు కుంగడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయని తెలిపారు. ఇక్కడ కొత్త బ్రిడ్జి కోసం కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో మాట్లాడానట్లు పేర్కొన్నారు. వరద ప్రవాహం తగ్గిన మరుక్షణం రాకపోకల పునరుద్దరవకు చర్యలు చేపడుతామని స్పష్టం చేశారు. అలాగే బీబీపేట్ వద్ద రెండు చోట్ల జాతీయ రహదారి కొట్టుకుపోయిందని చెప్పారు. గత 20 ఏళ్లలో ఇలాంటి వర్షాలు ఎప్పుడూ చూడలేదని చెప్పుకొచ్చారు. మరో రెండు మూడు రోజులు భారీ వర్షాలు ఉంటాయన్న వాతావరణ శాఖ సూచన మేరకు అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తతో ఉండాలని సూచించారు. అత్యవసరం అయితే తప్ప.. ప్రజలు ఎవరూ బయటకు రావద్దని ఆయన కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికల ఓటరు జాబితాపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ల జాబితా రూపకల్పనలో అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ సీనియర్ నాయకులతో ఇవాళ నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడిన కేటీఆర్, ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే దురుద్దేశంతో బీఆర్ఎస్ సానుభూతిపరులు, కార్యకర్తల ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగించే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఓటర్ జాబితాలో పేరు లేని వారు తమ అభ్యంతరాలను చెప్పుకోవడానికి తక్కువ గడువు విధించడం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తుందన్నారు కేటీఆర్.ఎమ్మెల్సీలు డాక్టర్ దాసోజు శ్రవణ్, ఎల్ రమణతో పాటు బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ భరత్ కుమార్‌లతో కేటీఆర్ కమిటీ ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా ముసాయిదాలో ఏమన్న అవకతవకలు, అక్రమాలు జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాయకులు ఈ కమిటీ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ రోజు నుంచే గ్రామస్థాయిలో ఓటర్ల జాబితా తయారీ ప్రారంభమవుతుందని, ఈనెల 29న జిల్లాస్థాయిలో, 30వ తేదీ నుంచి మండల స్థాయిలో ఎన్నికల సంఘం అధికారులతో రాజకీయ పార్టీల సమావేశాలు జరుగుతాయని ఆయన వివరించారు. ఈ సమావేశాలకు పార్టీ జిల్లా స్థాయి నాయకులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు లేదా పార్టీ ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేశారు.ఈ సమావేశాల అనంతరం అధికారుల నుంచి ముసాయిదా ఓటర్ల జాబితాను వెంటనే సేకరించి, దాన్ని గ్రామశాఖ నాయకులకు పంపాలని సూచించారు. ఓట్లు ఉన్నాయో లేదో క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఓట్లు గల్లంతైనట్లు తేలితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆగస్టు 31వ తేదీలోగా సంబంధిత ఎంపీడీఓ కార్యాలయంలో అధికారికంగా అభ్యంతరాలను నమోదు చేయించాలని ఆదేశించారు. ప్రభుత్వం పన్నుతున్న కుట్రలను మీడియా సమావేశాల ద్వారా ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని, సెప్టెంబర్ 2న ప్రచురించే తుది జాబితాలో అందరి ఓట్లు ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు.


# కామారెడ్డిలో ఖాళీ అవుతున్న ఇళ్లు బతుకు జీవుడా అంటున్న జనం



**కామారెడ్డి:** భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లాలోని పలు గ్రామాలను వరద ముంచెత్తుతోంది. ఈ క్రమంలో డోంగ్లి మండలంలోని సిర్పూర్ పెద్దటాక్లీ గ్రామాల్లోని ప్రజలు ఇళ్లు ఖాళీ చేసి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారు. పొరుగు గ్రామాల్లోని తమ బంధువుల ఇళ్లలో తలదాచుకుంటున్నారు. చిన్నారులు, వృద్ధులు మద్నూర్ మండలంలోని మిర్జాపూర్ (సలాబత్?పూర్?) ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఉంటున్నారు. పెద్ద టాక్లీలోని కొన్ని కుటుంబాలు డోంగ్లి మండల కేంద్రాల్లో తలదాచుకుంటున్నారు.పిట్లం మండలం కుర్తి గ్రామం పూర్తిగా జల దిగ్బంధంలో చిక్కుకుంది. నియోజకవర్గంలోని నిజాంసాగర్, కౌలాస్ నాలా జలాశయాల గేట్లు ఎత్తి నీటిని దిగువ మంజీరాలోకి విడుదల చేస్తున్నారు. దీంతో ముంపు గ్రామాల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు బాధితులకు పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఇళ్లు వదిలి ఆలయాల్లో తలదాచుకున్న వాళ్లతో ఆయన మాట్లాడి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.కామారెడ్డి లో ఖాళీ అవుతున్న ఇళు – బతుకు జీవుడా అంటున్న జనం కొట్టుకుపోతున్న వంతెనలు : బీబీపేట నుంచి కామారెడ్డి వెళ్లే మార్గంలో వరద దాటికి వంతెన కొట్టుకుపోయింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే క్యాసంపల్లి శివారులో వరద తీవ్రతకు జాతీయ రహదారి బైపాస్ రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. రాకపోకలు సాగించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు.నిజాందీంతో నిజామాబాద్ వైపు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి.పోచారం జలాశయానికి భారీగా వరద పోటెత్తడంతో మెదక్, బోధన్ ప్రధాన రహదారిపై హై లెవెల్? వంతెన కొట్టుకుపోయింది. దీంతో ఈ మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఇరువైపుల వాహనాలు రాకుండా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. మరోమార్గం నుంచి వాహనాలు రాకపోకలు సాగించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు.నిజాంసాగర్‌కు భారీ వరద : జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నిజాంసాగర్? జలాశయంలోని ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో గురువారం ఉదయం ఎగువ ప్రాంతాల నుంచి 2,31,363 క్యూసెక్కుల వరద వచ్చి చేరడంతో 24గేట్లను ఎత్తి 1,99,244 క్యూసెక్కుల నీటిని మంజీరా నదిలోకి విడుదల చేసినట్లు కామారెడ్డి సీఈ శ్రీనివాస్ వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 17,802 టీఎంసీలు కాగా ప్రస్తుతం 6.472 టీఎంసీలు ఉందని పేర్కొన్నారు. నది పరివాహక ప్రాంత ప్రజలు, రైతులు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మంజీరా నదిలోకి దిగవద్దని సూచించారు. నిజాంసాగర్ జలాశయం దిగువన మంజీరా నది పరివాహక మండలాలైన నిజాంసాగర్, మహమ్మద్ నగర్, బాన్సువాడ మండలంలోని ఆయా గ్రామాల్లో వందల ఎకరాల్లో వరిపంటలు నీట మునగడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు జుక్కల్ పరిధిలోని కౌలాస్ నాలా జలాశయంలో కూడా వరద ప్రవాహం భారీగా పెరిగింది. ఆరు గేట్లు ఎత్తి వరద నీటిని దిగువ మంజీరాలోకి విడుదల చేస్తున్నట్లు ఏఈ సుకుమార్ రెడ్డి పేర్కొన్నారు. జలాశయం ఎగువన కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవడంతో 30,682 క్యూసెక్కుల మేర ఇన్‌ఫ్లో వస్తోందని చెప్పారు. ఆరు గేట్ల ద్వారా నీటిని దిగువ మంజీరాలోకి విడుదల చేస్తున్నామన్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 458 మీటర్లతో 1.237 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉండగా ప్రస్తుతం 457.80 మీటర్ల నీటిమట్టం, 1.188 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు వివరించారు.

# రైతు బజార్లలో ఉల్లి విక్రయానికి చర్యలు తీసుకోండి

**అమరావతి, ఆగస్టు 28:** రైతుల నుంచి ఉల్లి కొనుగోళ్లపై రాష్ట్ర సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (గురువారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, మార్కెటింగ్ విభాగం అధికారులు హాజరయ్యారు.(గురువారం) నుంచే రైతుల నుంచి క్వింటాకు రూ.1200 చొప్పున ఉల్లిని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఉల్లి పంటను తక్షణమే కొనుగోలు చేసి నిల్వ చేయాలని సూచించారు. కమ్యూనిటీ హాళ్లను అద్దెకు తీసుకుని ఉల్లిని ఆరబెట్టాలని ఆదేశాలు జారీ చేశారు సీఎం చంద్రబాబు.కమ్యూనిటీ హాళ్లల్లో ఉల్లిని నిల్వ చేయాలిఉల్లికి రేటు వచ్చే వరకూ కమ్యూనిటీ హాళ్లల్లో నిల్వ చేయడానికి రైతులకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు. వచ్చే పది రోజుల్లో ఐదువేల మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వస్తుందని అధికారులు వివరించారు. కొనుగోలు చేసి ఆరబెట్టిన దిశానిర్దేశం చేశారు. తక్షణం ఉల్లిని కొనుగోలు చేసి రైతులకు నష్టం రాకుండా చూడాలని ఆదేశించారు. అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. రైతు బజార్ల సంఖ్యను పెంచటంతో పాటు ఆధునీకికరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.పెట్టుబడులపై చర్చ.మరోవైపు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశం ప్రారంభమైంది. ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలకు ప్రోత్సాహకాల ప్రతిపాదనలు,



పరిశ్రమల కోసం ఏపీఐఐసీ ప్రతిపాదనలు, ప్రైవేటు పార్కులు, ఎంఎస్ఎంఈ పార్కులు ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు చర్చించారు. ప్రైవేటు మెగా ఇండస్ట్రీయల్ పార్కులు, టూరిజం శాఖ ప్రతిపాదనలు, విద్యుత్ శాఖ ప్రతిపాదనలపై మాట్లాడారు. ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ శాఖ ప్రతిపాదనలకు నేడు పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో చర్చించి ఆమోదం తెలిపారు. ఇవాళ ఆమోదించే ఎస్ఐపీబీ ప్రతిపాదనలకు ఆమోదం తెలపడం ద్వారా రూ. 53,922 కోట్ల పెట్టుబడులతో 83437 మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశాలు ఉన్నాయి.ఫ్యామిలీ కార్డ్ జారీ చేయాలి.అలాగే.. ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఫ్యామిలీ కార్డ్ జారీ చేయాలని సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ కార్డు ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు.. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో సహా అన్ని వివరాలను ఫ్యామిలీ కార్డులో ఏపీ ప్రభుత్వం పొందుపరచనుంది. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సమీక్షలో సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఏయే కుటుంబానికి ఏమేం అవసరాలున్నాయనే అంశాన్ని క్షేత్ర స్థాయి నుంచి సమాచారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమం అవసరమైన వారికి వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలని మార్గనిర్దేశం చేశారు.పథకాల వివరాలు పొందుపరచాలి.ప్రతి కుటుంబానికి ఇచ్చే ఫ్యామిలీ కార్డులో ప్రభుత్వం ఇచ్చే పథకాల వివరాలను పొందుపరచాలని సూచించారు. ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డును ఉపయోగించుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్డులోని వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకుంటూ ఉండాలని సూచించారు. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకు రావాలని మార్గనిర్దేశం చేశారు. ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదని సూచించారు. అందరికీ లబ్ధి కలిగేలా అవసరమైతే స్కీంలను రీ-డిజైన్ చేసే అంశాన్నీ పరిశీలిద్దామని చెప్పుకొచ్చారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు పెరగాలని వాటిని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ పథకాల కోసం కార్డుల్లో ఫ్యామిలీలను విభజించుకుంటున్నారంటూ సీఎం వ్యాఖ్యానించారు. కుటుంబం ఉమ్మడిగా ఉన్న సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందులో భాగంగా ప్యామిలీ కార్డులకు రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఏపీ సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయం ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డు.

**అమరావతి, ఆగస్టు 28:** ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకుంది. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు మేలు చేసే అన్ని రకాల చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. తాజాగా రాష్ట్ర సచివాలయంలో ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికీ ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు అందించాలని సూచించారు.ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై గురువారం (ఆగస్టు 28) అధికారులతో సమీక్ష నిర్వహించారు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ ఆధార్ తరహాలో 'ఫ్యామిలీ కార్డు' ఇవ్వాలని ఈ సమీక్షలో నిర్ణయించారు. ఈ కార్డులో ప్రభుత్వ పథకాలు సహా అన్ని వివరాలు పొందుపర్చాలని, ఎప్పటి కప్పుడు వివరాలను అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం చంద్రబాబు. కుటుంబ అవసరాలపై క్షేత్రస్థాయి సమాచారం తీసుకోవాలని.. ప్రభుత్వ సంక్షేమం అవసరమైతే వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదన్న ముఖ్యమంత్రి.. అందరికీ లబ్ధి కలిగేలా పథకాల రీడిజైన్ అంశం పరిశీలిద్దామన్నారు.త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురానున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.




# నేటి నుంచి సేనతో సేనాని సమావేశాలు

**విశాఖపట్నం:** జనసేన పార్టీ కార్యకర్తలతో, ప్రజలతో మమేకమయ్యే దిశగా.. అడుగులు వేస్తుంది. ఈ మేరకు జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జనసేన పార్టీ తరఫున 'సేనతో సేనాని సమవేశాలకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో (గురువారం) నుంచి మూడు రోజుల పాటు విశాఖలో సమావేశాలు నిర్వహించనున్నారు. పవన్ కల్యాణ్ మూడు రోజులు విశాఖలోనే ఉండి కార్యకర్తలు, నేతలతో సమావేశం కానున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరుకానున్నట్లు సమాచారం. ఈ మేరకు పార్టీ నాయకులు సమావేశాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.తాజా రాజకీయ పరిణామాలు, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై పవన్ కల్యాణ్ సమావేశాల్లో చర్చిస్తారు. 29వ తేదీన ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీ ఆవిర్భావం నుంచి పని చేస్తున్న 10 మందిని ఎంపిక చేసి.. వారితో వివిధ అంశాలపై అధినేత




మాట్లాడతారు. ఆ రోజు రాత్రి ఉత్తరాంధ్ర ప్రాముఖ్యత తెలియజేసేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. మున్సిపల్ స్టేడియంలో, బీచ్‌రోడ్డులోని వైఎంసీఏ హాల్లో సమావేశాల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. అలాగే.. 30న ఇందిరా గాంధీ ప్రియదర్శిని స్టేడియంలో భారీ బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు పార్టీ శ్రేణులు తెలిపారు. ఆ రోజు సాయంత్రం 6 గంటలకు ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సభా ప్రాంగణానికి చేరుకుని ప్రసంగిస్తారు.జనపార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేపట్టిన సేనతో సేనాని సమావేశాలు జనసేన పార్టీకి కొత్త బలం ఇస్తున్నాయి. భవిష్యత్తు కార్యాచరణపై చర్చలు జరుపుకోవడానికి, వ్యూహాలు రూపొందించుకోవడానికి ఈ సమావేశాలు ఉపయోగపడుతున్నాయి. పవన్ కళ్యాణ్ పార్టీకి సమయం కేటాయించడం, భవిష్యత్తు దిశను సూచించడం జనసైనికులకు ప్రేరణనిస్తుందని పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అడవుల ద్వారా మయన్మార్‌కు భారత యువత సంచలన విషయాలు వెల్లడించిన కేంద్రమంత్రి

**అమరావతి, ఆగస్టు 28:** ఉద్యోగాలు ఇప్పిస్తామని యువతను ఏజెంట్లు మోసం చేశారని పేర్కొన్నారు కేంద్ర మంత్రి. నిరుద్యోగులను మోసం చేసిన వారిలో ఏపీ నుంచి తెలుగు ఏజెంట్లు ఉండటం దురదృష్టకరమని తెలిపారు. ఉపాధి అవకాశాలు కల్పిస్తామని థాయిలాండ్ తీసుకెళ్లి అక్కడి నుంచి రాత్రిపూట అడవుల ద్వారా మయన్మార్ తరలించారని వెల్లడించారు. అమెరికా, యూరప్ లాంటి దేశాల నుంచి ఆన్‌లైన్ మోసాలకు పాల్పడేలా యువతను చిత్రహింసలకు గురిచేశారని చెప్పుకొచ్చారు పెమ్మసాని చంద్రశేఖర్.కొంతమంది యువత బాధలు తట్టుకోలేక అక్కడే చనిపోయినట్లు తెలుస్తోందని పెమ్మసాని చంద్రశేఖర్ సంచలన విషయాలు వెల్లడించారు. ఉపాధి కోసం వెళ్లిన వారి పాస్ పోర్టులు తీసుకుని ఇవ్వకుండా చిత్రహింసలకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలో నిరుద్యోగ సమస్య ఉండి ఉండొచ్చు.. కానీ యువత క్లారిటీ లేకుండా ఎవరితో పడితే వారితో విదేశాలు వెళ్లకూడదని సూచించారు. పిల్లలను విదేశాలకు పంపించేటప్పుడు ఒకటికి పదిసార్లు తల్లిదండ్రులు ఎక్కడికి పంపిస్తున్నారో పరిశీలించుకోవాలని హెచ్చరించారు.



# అమరావతిపై అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలి

**విజయవాడ:** సీఆర్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో అమరావతిపై అబద్ధపు ప్రచారం, భావ ప్రకటన స్వేచ్ఛ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో ఎంతోమంది కన్నీరు పెట్టారన్నారు. ఆంధ్ర ప్రాంత ప్రజల కోసం ఒక రాజధానిగా అమరావతిని ఆనాటి ప్రభుత్వం ప్రకటించిందని, రాజకీయంగా అప్పుడు అందరూ ఆమోదం తెలిపారని గుర్తు చేశారు. ప్రజల సహకారంతో వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పారు. అయితే ప్రభుత్వం మారగానే అమరావతికి గ్రహణం పట్టిందన్నారు. రాజధానిని పూర్తిగా చంపేలా కుట్రలు చేశారని తెలిపారు. రాజధాని కోసం త్యాగాలు చేసిన రైతులను అవమానించారని, అమరావతిపై బురద జల్లడమే కాకుండా కుట్రలు చేశారని మండిపడ్డారు. మూడు రాజధానుల పేరుతో పక్కా ప్లాన్‌తో అమరావతి లేకుండా చేయాలని చూశారన్నారు. ఈ క్రమంలోనే అమరావతి ముంపు ప్రాంతం అని ప్రచారం చేయించారని చెప్పారు.ఇన్ సైడ్ ట్రేడింగ్ అని ప్రచారం చేయగా.. అదేం లేదని హైకోర్టు తీర్పు ఇచ్చిందని ఆలపాటి సురేష్ అన్నారు. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు కూడా సమర్థించిందని గుర్తు చేశారు. అయితే మళ్లీ ఇప్పుడు అమరావతి మునిగిపోతుందంటూ అసత్య



ప్రచారం మొదలైందన్నారు. సోషల్ మీడియాతో పాటూ ఒకవింగ్ ప్రధాన మీడియాలో అమరావతి చెరువు అంటూ కథనాలు రాశారన్నారు. రాజధాని ప్రాంతంలో వందల ఏళ్లుగా ప్రజలు నివాసాలు ఉంటున్నారని తెలిపారు. మొన్న వచ్చిన వరదలకే మునిగిపోయిందని రాశారని.. దీనిపై ప్రశ్నిస్తే.. భావ ప్రకటన స్వేచ్ఛ మాకు లేదా అని అంటున్నారని చెప్పారు. నిజాన్ని వక్రీకరించి.. దుర్మార్గంతో అబద్దాలు ప్రచారం చేయడం.. భావ ప్రకటన స్వేచ్ఛ కిందకు వస్తుందా.. అంటూ నిలదీశారు. నిజాన్ని కాదని అబద్దాలు చెప్పే హక్కు ఎవరికీ ఉండదని పేర్కొన్నారు.హక్కుల గురించి మాట్లాడేవారికి నిజాలు చూపే ధైర్యం ఉండాలంటూ ఆలపాటి సురేష్ అన్నారు. భారత రాజ్యాంగంలో మీడియా స్వేచ్ఛ అనేది ఎక్కడా లేదని.. భావప్రకటన స్వేచ్ఛ పేరుతో ఇష్టం వచ్చినట్లుగా అబద్దాలు ప్రచారం చేస్తే ఎలా అంటూ ప్రశ్నించారు. 19 1 ద్వారా వచ్చిన హక్కులే మీడియాకు కూడా వర్తిస్తున్నాయని, ఎవరైనా రాజ్యాంగ వ్యవస్థ లకు కట్టుబడే పని చేయాలని గుర్తు చేశారు. మీడియా సమాజ శ్రేయస్సు, సమాజ హితం కోసం పని చేయాలని హితవుపలికారు. అమరావతిని ఎదగకుండా చేసే కుట్ర జరుగుతుందన్నారు. అందుకే పదే పదే అబద్దాలు ప్రచారం చేస్తూ అమరావతిపై విషం చిమ్ముతున్నారని చెప్పారు.అందరూ నడుం బిగించి అమరావతిపై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టాలంటూ ఆలపాటి సురేష్ పిలుపునిచ్చారు. అమరావతి ముంపు ప్రాంతం కాదు..అభివృద్ధి చెందే రాజధాని అనే వాస్తవాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి విష ప్రచారాలను తిప్పి కొట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు మాజీ న్యాయమూర్తి సునీల్ చౌదరి, ప్రముఖ చరిత్రకారులు సాయి, వివిధ రంగాల నిపుణులు, రాజధాని ప్రాంతాల రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# భూమన కరుణాకర్ రెడ్డికి మంత్రి సవిత స్ట్రాంగ్ వార్నింగ్

**చిత్తూరు:** వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీ పాలన, కూటమి ప్రభుత్వంపై భూమన కరుణాకర్ రెడ్డి అనవసరంగా నోరు పారేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ నేతలు తమ ప్రభుత్వం జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు మంత్రి సవిత.గత జగన్ ప్రభుత్వంలో టీటీడీకి సంబంధించిన 20 ఎకరాల భూములను హిందూ ధర్మానికి వ్యతిరేకంగా తాజ్ హోటల్‌కి కేటాయించిందని గుర్తుచేశారు. చిత్తూరు జిల్లాలోని కాణిపాకం స్వయంభు వరసిద్ధి వినాయక స్వామిని మంత్రి సవిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి సవిత మాట్లాడారు. ఏపీలో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని వినాయకుడిని కోరుకున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి: హోం మంత్రి అనితమరోవైపు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు, పోలీస్ కుటుంబ సభ్యులకు ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం వినాయక చవితి ఉత్సవాల కోసం రూ.25 కోట్లు వెచ్చించి గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్తు అందించడం శుభపరిణామమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరి తరఫున సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్‌లకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించాలని హోం మంత్రి వంగలపూడి అనిత సూచించారు.అలాగే.. వినాయక చవితి పర్వదినం సందర్భంగా విజయవాడలోని 72 అడుగుల శ్రీ కార్యసిద్ధి మహాశక్తి గణపతి(దూండీ గణేష్) విగ్రహానికి సతీసమేతంగా ఎంపీ కేశినేని శివనాథ్ (%వీ ఖవంఆఅవఅఆ ాఆఅఝుఅఫ్ష్ర%) దంపతులు (చిన్ని), జానకి లక్ష్మి పూజలు చేశారు. బొజ్జగణపయ్యకు సతీసమేతంగా పట్టువస్త్రాలు సమర్పించారు. ఎంపీ కేశినేని శివనాథ్ దంపతులకు దూండీ గణేష్ సేవా సమితి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడారు. ఈ ఏడాది దూండీ గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో 72 అడుగుల శ్రీ కార్యసిద్ధి మహాశక్తి గణపతి మట్టి విగ్రహం ఏర్పాటు చేశామని తెలిపారు. విఘ్నాలు లేకుండా రాష్ట్రాభివృద్ధికి దైవ ఆశీస్సులు ఉండాలని శివనాథ్ దంపతులు ప్రార్థించారు. వినాయకుడి కరుణా కటాక్షాలతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఎంపీ కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు.



# నదుల అనుసంధానానికి పొరుగు రాష్ట్రాల సమ్మతి అవసరం లేదు.

**నెల్లూరు:** గోదావరి, కృష్ణ, పెన్న నదుల అనుసంధానంపై సీఎం చంద్రబాబు ఆలోచన చేస్తున్నారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. రూ.84 వేల కోట్లతో ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. సముద్రంలోకి పోయే వృథా జలాలపై కూడా రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. నదుల అనుసంధానానికి పొరుగు రాష్ట్రాల సమ్మతి అవసరం లేదని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన(గురువారం) మీడియాతో మాట్లాడారు.నదుల అనుసంధానంపై సీఎం చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారని ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. అదే జరిగితే.. రాయలసీమ ప్రాంతంలో రెండవ పంటకి సాగునీరు ఇవ్వగలమని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం పనులు పూర్తవుతున్నాయన్నారు. గత ప్రభుత్వం రూ.400 కోట్లు ఖర్చు చేయలేక, హంద్రీ-నీవా ప్రాజెక్టుని పక్కన పడేస్తే, కూటమి ప్రభుత్వం పూర్తి చేసిందని తెలిపారు. చివరి వరకు నీటిని అందించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 30న సీఎం చంద్రబాబు ఆయా ప్రదేశాలకు



సందర్శించనున్నారని పేర్కొన్నారు. సోమశిల నుంచి 18750 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో వస్తుంది. ప్రస్తుతం సోమశిల, కండలేరులో 150 ల నీటిని నిల్వచేస్తామని ఆయన చెప్పారు.గత వైసీపీ ప్రభుత్వం సోమశిల నుంచి కండలేరు ఫ్లడ్ ఛానల్ సామర్థ్యం 12వేల క్యూసెక్కుల నుంచి 24 వేలకి పెంచుతామని చెప్పిందని మంత్రి ఆనం గుర్తు చేశారు. మాజీ సీఎం జగన్ ఆలోచన లేకుండా కమిషన్ల కోసం టెండర్లు పిలిచారని ఆరోపించారు. సోమశిల హైలెవల్ కెనాల్ కోసం అవసరమైన భూసేకరణ కోసం సీఎం చంద్రబాబు నిధులిచ్చారని తెలిపారు. జిల్లాలో 40 పంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.12.8 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో రోడ్ల కోసం రూ.50 కోట్లు ఇచ్చారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పంచాయతీల నిధులన్ని మళ్లించిందని విమర్శించారు. ఇప్పుడు కూడా తాము నిధులు ఇస్తామంటే, ఒక మండలం వైసీపీ ప్రజాప్రతినిధులు కలిసి రావడం లేదని ఆనం మండిపడ్డారు.

# టీడీపీ నాయకుల దౌర్జన్యం డాక్టర్, వైద్య సిబ్బందిపై దాడి



**అమరావతి :** ఏపీలో టీడీపీ నాయకులు రెచ్చిపోయారు. ఆసుపత్రిలో బాధితుడిపై దాడికి పాల్పడ్డ టీడీపీ నాయకులను అడ్డుకోవడంతో డాక్టర్ (, వైద్య సిబ్బంది పై వారు విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మండలం కుటాగుల్ల బెల్టు షాపు వద్ద గొడవ జరగగా గాయపడ్డ వ్యక్తిని కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందజేస్తున్నారు.అయితే కొందరు టీడీపీ నాయకులు ఆసుపత్రికి చేరుకుని బాధితుడిపై దాడికి యత్నించారు. అడ్డుకున్న డాక్టర్, వైద్య సిబ్బందిపై విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచారు. సీసీ కెమెరాలో దాడి దృశ్యాలు రికార్డు అయ్యాయి. టీడీపీ నాయకుల దాడిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కదిరిలో డాక్టర్లు, వైద్య సిబ్బంది తెలిపారు. విధులను బహిష్కరించి టీడీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కృష్ణానదికి పెరిగిన వరద ఉధృతి

**మచిలీపట్నం:** కృష్ణానదికి వరద ప్రవాహం మెల్లగా పెరుగుతోంది. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నదీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. వరద ఉధృతిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని ఆయన తెలిపారు.ప్రకాశం బ్యారేజ్ నుండి నీటి విడుదలప్రస్తుతం ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ఉధృతి కారణంగా, ఇప్పటికే 3.26 లక్షల క్యూసెక్కుల నీరు నదిలోకి విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. తోట్లవల్లూరు ప్రాంతంలో ప్రత్యేకంగా టీమ్ సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రమాదాన్ని ముందుగానే నివారించేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోందన్నారు.



జాగ్రత్తలు తీసుకోండిబుడమేర ముంపు ప్రాంతంలోని ప్రజలను ముందుగానే హెచ్చరించాం అని కలెక్టర్ వెల్లడించారు. వరద నీరు ఎక్కువగా వచ్చేందుకు అవకాశం ఉన్నందున, ఆ ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.లంక గ్రామాల తరలింపు కృష్ణా నదికి ఆనుకుని ఉన్న లంక గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన ప్రయాణ వాహనాలు, తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలు, తాగునీరు, వైద్య సదుపాయాలు అన్ని సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నది ఒడ్డున, లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారుల సూచనలను పాటించాలని కోరారు. ఎవరూ వాగులు, వరద నీటిని దాటే ప్రయత్నం చేయకూడదని హెచ్చరించారు. అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఎవ్వరూ ఆందోళన చెందవద్దని తెలిపారు.

శుక్రవారం, ఆగస్టు 29, 2025
పీపుల్స్ న్యూస్ దినపత్రిక


# కశ్మీర్‌లో చొరబాట్లు ఇద్దరు ఉగ్రవాదులను మట్టుపెట్టిన భారత ఆర్మీ



**కశ్మీర్ :** భారత్‌లోకి చొరబడేందుకు ప్రయత్నించిన ఇద్దరు పాక్ ఉగ్రవాదులను భద్రతా దళాలు గురువారం మట్టుపెట్టాయి. బందిపొరా జిల్లాలోని గురెజ్ సెక్టర్‌లో నియంత్రణ రేఖ దాటి భారత్‌లోకి చొరబడేందుకు ఉగ్రవాదులు ప్రయత్నించారు. నౌషేరా ప్రాంతానికి సమీపంలో సంచరిస్తున్న వారిని మిలిటరీ దళాలు గుర్తించగానే ఫైరింగ్ ప్రారంభించాయి. ఈ కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు మృతి చెందారు. ఆ ప్రాంతంలో మరింత మంది ఉగ్రవాదులు దాగి ఉండొచ్చనే అనుమానంతో భద్రతా దళాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి.ఇక ఈ నెల మొదట్లో భద్రతా దళాలు చేపట్టిన ఉగ్రవాద ఏరివేత చర్యల్లో ముగ్గురు టెర్రరిస్టులు హతమైన విషయం తెలిసిందే. ఆపరేషన్ అఖల్‌లో భాగంగా జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో టెర్రరిస్టులు హతమయ్యారు. అఖల్ అటవీ ప్రాంతంలో టెర్రరిస్టులు దాగున్నారన్న సమాచారంతో రంగంలోకి దిగిన భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. ఇది గమనించిన వెంటనే ఉగ్రవాదులు కాల్పులకు దిగారు. భారత దళాలు ప్రతిదాడులకు దిగి ముగ్గురు టెర్రరిస్టులను అంతమొందించాయి. ఈ ఆపరేషన్‌లో భాగంగా అత్యాధునిక నిఘా పరికరాలను వినియోగించామని అధికారులు తెలిపారు. మృతి చెందిన ఉగ్రవాదులు టీఆర్ఎఫ్, ఎల్ఈటీ ఉగ్రసంస్థలకు చెందిన వారని తెలిపారు. పహల్గాం దాడికి తామే బాధ్యులమని టీఆర్ఎఫ్ గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికా కూడా టీఆర్ఎఫ్‌ను ఉగ్రసంస్థగా ప్రకటించింది.

# ఆ ముగ్గురి ఫొటోపై రాజకీయ రగడ డీఎంకే బీజేపీ మధ్య మాటల యుద్ధం



**బీహార్ :** బీహార్‌లో వివాదాస్పదమైన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆర్జేడీ అధినేత తేజస్వి యాదవ్‌లు చేపట్టిన 'ఓటరు అధికార్ యాత్ర కొనసాగుతోంది. సెప్టెంబర్ 1వరకు ఈ యాత్ర సాగనుంది. ఈ యాత్రలో తమిళనాడు సీఎం స్టాలిన్ పాల్గొనడంపై బీజేపీ విమర్శలు ఎక్కుపెట్టింది. ఆ ముగ్గురు అగ్ర నాయకుల ఫోటోను షేర్ చేస్తూ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఈ ముగ్గురూ ప్రస్తుతం రాజకీయాల్లో ఉన్నప్పటికీ.. ఎటువంటి భవిష్యత్తు లేకుండా నిరాశలో ఉన్న రాజకీయ వారసులని బీజేపీ ఎగతాళి చేసింది.
డీఎంకే బీజేపీ ఎక్స్ వార్ స్టాలిన్ బీహార్‌లో అడుపెట్టిన వెంటనే రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్‌లతో కలిసి ఉన్న ఫోటోను షేర్ చేస్తూ ఓ ట్వీట్ చేశారు. "చోరీ అయిన ప్రతి ఓటుతో నిండిన భూమి నన్ను మండే కళ్ళతో పలకరిస్తుంది" అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌పై వెంటనే బీజేపీ స్పందించింది. బీజేపీ నాయకుడు అన్నామలై ఆ పోస్టుకు సెటైరికల్‌గా స్పందించారు. ఈ ముగ్గురి ఫోటోను ట్యాగ్ చేసి.. నాకు మూడు నిరాశ నిండిన రాజకీయ వారసుల చిత్రాన్ని చూపించగలవా? అని చాట్‌జీపీటీని అడగ్గా.. అది రాహుల్, స్టాలిన్, తేజశ్వీ చిత్రాని చూపిస్తున్నట్లుగా ఉండే ఫొటోను ఇచ్చినట్లుగా అన్నామలై పోస్ట్ పెట్టారు. అంటే ఈ ముగ్గురూ రాజకీయ వారసులు, కానీ వారికి రాజకీయంగా ఎలాంటి భవిష్యత్తు లేదని అన్నామలై పరోక్షంగా విమర్శించారు.రాజ్యాంగాన్ని కాపాడే యాత్ర.మరోవైపు డీఎంకే ఎంపీ కనిమొళి ఈ యాత్రను ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడడానికి ఉద్దేశించిన యాత్రగా అభివర్ణించారు. ఆమె ఈ ముగ్గురు నాయకుల ఫోటోను షేర్ చేస్తూ.. భారతదేశ భవిష్యత్తు అని కీర్తించారు. "మనం కలిసి నిలబడతాం, కలిసికట్టుగా పోరాడు తాం. బీజేపీ యొక్క నిరంకుశత్వానికి వ్యతిరేకంగా గళమెత్తడానికి, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి బీహార్‌లో ఇండియా కూటమి చేతులు కలుపుతుంది" అని పోస్ట్‌లో రాసుకొచ్చింది.ఆ అవమానాలను మర్చిపోరు అటు బీజేపీ సైతం తన విమర్శలకు మరింత పదును పెట్టింది. స్టాలిన్ బీహార్ పర్యటనను ఒక రాజకీయ కుట్రగా పేర్కొంది. గతంలో బీహారీ ప్రజల పట్ల డీఎంకే నాయకులు చేసిన అగౌరవకరమైన వ్యాఖ్యలను బీజేపీ గుర్తు చేసింది. "వారు బీహారీలను తెలివి తక్కువ అని పిలవడం నుండి ఉద్యోగాల నష్టాలకు వారిని నిందించడం వరకు, డీఎంకే చరిత్ర అగౌరవంతో కూడుకున్నది. ఇప్పుడు రాహుల్ గాంధీ పక్కన స్టాలిన్ నిలబడడంతో బీహార్ ప్రజలు ఈ అవమానాలను మర్చిపోతారా" అని బీజేపీ తన ఎక్స్‌లో ప్రశ్నించింది. ఈ పర్యటన కేవలం డీఎంకే పార్టీ బిహారీ ప్రజల పట్ల చూపిన అసహ్యాన్ని కప్పిపుచ్చే ప్రయత్నమేనని బీజేపీ ఆరోపించింది.

# మంత్రిపై దాడికి జనం యత్నం కిలోమీటరు దూరం వరకు వెంబడించిన వైనం



**పాట్నా:** మంత్రి తీరుపై జనం ఆగ్రహించారు. గ్రామ సందర్శనకు వచ్చిన ఆయనపై దాడికి ప్రయత్నించారు. తప్పించుకుని పారిపోయిన మంత్రిని కిలోమీటరు దూరం వరకు వెంబడించి తరిమారు.ఎన్డీయే పాలిత బీహార్‌లో ఈ సంఘటన జరిగింది. గతవారం రోడ్డు ప్రమాదంలో 9 మంది వ్యక్తులు మరణించారు. ఈ నేపథ్యంలో గ్రామీణాభివృద్ధి మంత్రి శ్రావణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యేతో కలిసి బుధవారం ఉదయం జోగిపూర్ మలవాన్ గ్రామాన్ని సందర్శించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి సంతాపం తెలిపేందుకు వారి ఇళ్ల వద్దకు వెళ్లారు.కాగా, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. మంత్రి శ్రావణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యేను వారు చుట్టుముట్టారు. గ్రామాన్ని ఆలస్యంగా సందర్శించడం, బాధిత కుటుంబాల పట్ల సానుభూతి చూపకపోవడం, ఎలాంటి పరిహారం ఇవ్వకపోవడంపై జనం ఆగ్రహించారు. అధికార జేడీయూ నేతలపై దాడికి ప్రయత్నించారు. జనం దాడి నుంచి మంత్రి తప్పించుకోగా ఆయన బాడిగార్డు గాయపడ్డాడు.అనంతరం మంత్రి శ్రావణ్ కుమార్ తన కాన్వాయ్ వరకు పరుగెత్తారు. వాహనాల్లో పారిపోతున్న మంత్రి, ఎమ్మెల్యేను కిలోమీటరు దూరం వరకు గ్రామస్తులు వెంబడించి తరిమారు. అప్రమత్తమైన పోలీసులు జనాన్ని చెదరగొట్టారు. భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# థియేటర్ కమాండ్ ప్రతిపాదన వ్యతిరేకించిన ఏఐఎఫ్ చీఫ్



**న్యూఢిల్లీ:** త్రివిధ దళాలు ఐక్యంగా పనిచేసేందుకు థియేటర్ కమాండ్లు ఏర్పాటు చేయాలని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ రెండు రోజుల క్రితం పేర్కొన్నారు. రణ్ సంవాద్ అనే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేవీ, ఆర్మీ, వైమానిక దళం కలిసి థియేటర్ కమాండ్లు ఏర్పాటు చేస్తే, సరిహద్దుల్లో శత్రువులను ఎదుర్కొనడం సులువు అవుతుందన్నారు. సీడీఎస్ అనిల్ చౌహాన్ చేసిన ప్రతిపానను వైమానిక దళ చీఫ్ వ్యతిరేకించారు. దీంతో మూడు దళాల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో నేవీ చీఫ్ అడ్మిరల్ డీకే త్రిపాఠి కీలక విషయాన్ని వెల్లడించారు. థియేటర్ కమాండ్ల ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. చర్చల ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకునే అవకాశం ఉందని త్రిపాఠి అన్నారు.బుధవారం కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ఇప్పట్లో థియేటర్ కమాండ్లు అవసరం లేదని ఐఏఎఫ్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ తెలిపారు. ఆర్మీ వార్ కాలేజీలో ఆయన మాట్లాడుతూ ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మిలిటరీ మధ్య సహకారం కోసం మరో విధమైన ఫార్మాట్ అవసరం లేదన్నారు. సర్వీస్ చీఫ్‌ల స్థాయిలో సమావేశం ఉంటే సరిపోతుందన్నారు. అయితే థియేటర్ కమాండ్ల అంశంపై ఇవాళ నేవీ చీఫ్ అడ్మిరల్ త్రిపాఠి మాట్లాడుతూ .. థియేటర్ కమాండ్ విధానం ఏర్పాటే తమ లక్ష్యమన్నారు. తమ శక్తి సామర్థ్యాలకు చెందిన అంశాన్ని.. ఆర్మీ, ఐఏఎఫ్ తో చర్చించనున్నట్లు ఆయన వెల్లడించారు.ఓ నిర్దిష్ట ప్రాంతం లేదా ఏరియా నుంచి ఓ మిలిటరీ కమాండర్ ఆధ్వర్యంలో ఆపరేషన్స్ నిర్వహించడమే సైనిక భాషలో థియేటరైజేషన్ అంటారు. ఆ థియేటర్ కమాండ్ ద్వారా విమానాలు, చాప్టర్లు, గన్స్, ట్యాంకులు, ఎక్విప్మెంట్, మ్యాన్‌పవర్‌ను కంట్రోల్ చేయడం జరుగుతుంది. ఏకీకృత ప్లానింగ్‌తో ముందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని, సమైక్యంగా, సమగ్రమైన ఆపరేషన్స్ నిర్వహిస్తామన్నారు.రణ్ సంవాద్ సెమీనార్ ముగింపు కార్యక్రమం ఇవాళ నిర్వహిస్తున్నారు. థియేటర్ కమాండ్ల ఏర్పాటు విషయంలో ప్రభుత్వం సీడీఎస్ చీఫ్‌కు పీస్‌మేకర్ పాత్రను కల్పించింది. భిన్నాభిప్రాయం వస్తుందంటే, ఇది మంచి సంకేతమే అని సీడీఎస్ అన్నారు. దేశ ప్రయోజనాల కోసం దీన్ని త్వరలోనే పరిష్కరిస్తారని చౌహాన్ తెలిపారు. భిన్నాభిప్రాయాలను అనుకూల వాతావరణంలో చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చు అని సీడీఎస్ అన్నారు. భిన్న అభిప్రాయాలను ఓపెన్‌గా చర్చించాలన్నారు. ప్రతి ఒక దళానికి చెందిన అభిప్రాయాలను వినేందుకు ఆసక్తిగా ఉన్నట్లు చెప్పారు.ప్రస్తుతం దిగువ స్థాయిలో కొత్త విధానం అవసరం లేదని ఎయిర్ చీఫ్ మార్షల్ పేర్కొన్నారు. కొత్త విధాన రూపకల్పనకు ఎవరూ వత్తిడిలోకి వెళ్లవద్దు అన్నారు. దీంతో త్రివిధ దళాల మధ్య ఉన్న భిన్నాభిప్రాయాలు బహిర్గతం అయ్యాయి.

# హిమాచల్‌పై ప్రకృతి ప్రకోపం 310 మంది



హిమాచల్ ప్రదేశ్ : హిల్‌స్టేట్ హిమాచల్ ప్రదేశ్ ను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. క్లౌడ్‌బరస్ట్, ఆకస్మిక వరదలకు భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఈ ఏడాది జూన్ 20న రుతుపవనాల ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు కలిపి రూ.2,62,336.38 లక్షలకు పైగా నష్టం వాటిల్లింది.రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ తెలిపిన వివరాల ప్రకారం.. రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి అంటే జూన్ 20 నుంచి ఆగస్టు 27 వరకూ రాష్ట్ర వ్యాప్తంగా మరణించిన వారి సంఖ్య 310కి చేరింది. అందులో వర్షం కారణంగా సంభవించిన ప్రమాదాలు.. కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు, క్లౌడ్‌బరస్ట్‌లు, ఇళ్లు కూలిపోవడం, నీటిలో మునిగిపోవడం, విద్యుత్ షాక్ వంటి ప్రమాదాల కారణంగా 158 మంది మరణించగా.. రోడ్డు ప్రమాదాల్లో 152 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 369 మంది గాయపడ్డారు. 38 మంది గల్లంతయ్యారు.ఈ వర్షాలకు మండి జిల్లా అత్యధికంగా ప్రభావితమైంది. అక్కడ 51 మంది మరణించారు. అందులో 29 మరణాలు వర్ష సంబంధించినవి కాగా, 22 రోడ్డు ప్రమాదాల కారణంగా సంభవించినవి. ఇక కాంగ్రాలో 49, చంబాలో 36, సిమ్లాలో 28 మరణాలు నమోదయ్యాయి. ఈ వర్షాలకు భారీగా ఆస్తి నష్టం సంభవించింది. మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. ఇళ్లు ధ్వంసమయ్యాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. విద్యుత్, నీటి సరఫరా పథకాలు దెబ్బతిన్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు కలిపి మొత్తం రూ.2,62,336.38 లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు అంచనా.రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ ప్రకారం.. బుధవారం సాయంత్రం నాటికి రెండు జాతీయ రహదారులు సహా దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 582 రోడ్లు బ్లాక్ అయ్యాయి. కులు, మండి, కాంగ్రా, సిమ్లా జిల్లాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కులు జిల్లాలో మాత్రమే -03, -305లను అధికారులు మూసివేశారు. 1,155 విద్యుత్ పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. 346 నీటి సరఫరా పథకాలు పనిచయడం లేదు.

# మొరాయించిన మ్యూజిక్ సిస్టమ్ చేతబడి అనుమానంతో దంపతులపై దాడి, వ్యక్తి మృతి




**పాట్నా:** ఒక వేడుకలో ఏర్పాటు చేసిన డీజే మ్యూజిక్ సిస్టమ్ మొరాయించింది. అయితే చేతబడి వల్ల ఆ మ్యూజిక్ సిస్టమ్ పనిచేయలేదని కొందరు అనుమానించారు. ఈ నేపథ్యంలో చేతబడి చేసే భార్యాభర్తలను దారుణంగా కొట్టారు. ఆ వ్యక్తి మరణించగా అతడి భార్య తీవ్రంగా గాయపడింది. బీహార్‌లోని నవాడా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆగస్ట్ 26న ఒక గ్రామంలో ఫంక్షన్ జరిగింది. ఈ సందర్భంగా డీజే ఏర్పాటు చేశారు.కాగా, ఉన్నట్టుండి మ్యూజిక్ సిస్టమ్ ఆగిపోయింది. అది ఎంతకీ పనిచేయలేదు. అయితే చేతబడి కారణం వల్ల ఆ మ్యూజిక్ సిస్టమ్‌లో లోపం తలెత్తిందని ఆ కుటుంబం అనుమానించింది. ఆ గ్రామంలో చేతబడి చేస్తారని అనుమానించే భార్యాభర్తలను కొందరు వ్యక్తులు దారుణంగా కొట్టారు. దెబ్బలు తాళలేక 55 ఏళ్ల గయా మాంఝీ మరణించాడు. అతడి భార్య సముద్రి మాంఝీ తీవ్రంగా గాయపడింది. ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ గ్రామానికి చేరుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మోహన్ మాంఝీ, 9 మంది మహిళలతో సహా 17 మందిని అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. కాగా, ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది.

# 50 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్



**సిమ్లా:** భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడడం వల్ల హిమాచల్ ప్రదేశ్‌లో పరిస్థితి దారుణంగా ఉన్నది. ఇక చండీఘడ్ .. కులు రహదారి పూర్తిగా వాహనాలతో స్తంభించిపోయింది. సుమారు 50 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామైంది. వేల సంఖ్యలో వాహనాలు రోడ్డుపై ఉండిపోయాయి. కీలకమైన నిత్యావసరాలు తీసుకెళ్తున్న ట్రక్కులు చాలా రోజుల నుంచి కదలడం లేదు. దీంతో ఢిల్లీ, ఎన్సీఆర ప్రాంతానికి సరఫరా దెబ్బతిన్నది.చండీఘడ్-మనాలీ హైవేపై పలు ప్రాంతాల్లో రోడ్డు బ్లాక్ అయ్యింది. మండీ, కులు పాయింట్ల వద్ద వాహనాలు ఆగిపోయాయి. చిన్న వాహనాలకు క్లియరెన్స్ దక్కినా.. భారీ ట్రక్కులకు మాత్రం ఇంకా క్లియరెన్స్ లభించడం లేదు. దీంతో పండ్లు, కూరగాయలు, ఇతర కీలక వస్తువుల తరలింపు కష్టసాధ్యమవుతోంది. తీవ్ర వర్షాల వల్ల నష్టం కూడా తీవ్రంగా ఉన్నట్లు ట్రక్కు డ్రైవర్లు చెబుతున్నారు. యాపిల్ పండ్లు, టమోటాలు, కూరగాయలతో కూడిన ట్రక్కులు నిలిచిపోవడంతో అవన్నీ కుళ్లిపోతున్నాయి. ప్రతి ట్రక్కులో సుమారు 5 లక్షల మేర సరుకు ఉన్నట్లు భావిస్తున్నారు. అయితే కనీసం 50 కోట్లు ఖరీదు చేసే యాపిల్ పండ్లు ఆ వాహనాల్లోనే మురిగిపోతున్నట్లు డ్రైవర్లు చెబుతున్నారు. కూరగాయల మండీల వద్ద ట్రక్కులు జామ్ కావడంతో యాపిల్స్ అన్నీ కళ్లిపోతున్నట్లు ఓ డ్రైవర్ తెలిపాడు.

# రాష్ట్రపతి భవన్‌కు సందర్శకుల తాకిడి

**- పబ్లిక్ సందర్శనార్థం అమృత్ ఉద్యాన్**
**- సెప్టెంబర్ 14వ తేదీ వరకు అనుమతి**



**న్యూఢిల్లీ :** ఢిల్లీ రాష్ట్రపతి భవన్‌కు సందర్శకుల తాకిడి పెరిగింది. పబ్లిక్ సందర్శనార్థం ఈనెల 16వ తేదీ నుంచి సెప్టెంబర్ 14వ తేదీ వరకు రాష్ట్రపతి భవనంలోని అమృత్ ఉద్యాన్ను తెరిచి ఉంచనున్నట్లు అధికారులు తెలిపారు. ఆగస్టు 29న శుక్రవారం నేషనల్ స్పోర్ట్స్ డే, సెప్టెంబర్ 5న టీచర్స్ డే పురస్కరించుకుని క్రీడాకారులు, ఉపాధ్యాయులకు ప్రత్యేక ప్రవేశ సదుపాయం కల్పిస్తున్నామని పేర్కొన్నారు.రాష్ట్రపతి భవన్ సందర్శకులను ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రవేశం ఉంటుందని అధికారులు వివరించారు.అమృత్ ఉద్యాన్ నిర్వహణ నిమిత్తం రాష్ట్రపతి భవన్లోని ఉద్యానవనంలో బోన్సాయ్ గార్డెన్, సెంట్రల్ లాన్, బాలవాటిక, హెర్బల్ గార్డెన్, సర్క్యులర్ గార్డెన్, లాంగ్ గార్డెన్ వంటివి సందర్శనలో ఉండనున్నాయి. ప్రతి మొక్కకు ఉన్న క్యూఆర్ కోడ్ తో ఆ మొక్క జాతి, హిస్టరీ తెలుసుకోవచ్చు.అమృత్ ఉద్యాన్ సందర్శించాలనుకునే వారు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలి. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ రాష్ట్రపతి భవన్ అధికారిక వెబ్‌సైట్‌లో లభిస్తుంది. ఆఫ్‌లైన్‌లో అయితే రాష్ట్రపతి భవన్ నార్త్ అవెన్యూ వద్ద 35వ ఎంట్రీ గేట్ దగ్గర స్లాట్ బుక్ చేసుకోవచ్చు.లోపలికి ప్రవేశించే వారికి మొబైల్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు, హ్యాండ్‌బ్యాగ్స్, వాటర్ బాటిల్స్ మాత్రమే అనుమతిస్తారు. ప్రతి సోమవారం అమృత్ సందర్శనకు సెలవు అని అధికారులు స్పష్టం చేశారు.

# భారత్‌పై అక్కసు శ్వేతసౌధం సలహాదారు షాకింగ్ కామెంట్స్



**అమెరికా :** భారత్‌పై అమెరికా ప్రభుత్వ వర్గాలు అక్కసు వెళ్లగక్కుతున్నాయి. శ్వేత సౌధం సలహాదారు పీటర్ నవారో తాజాగా షాకింగ్ కామెంట్స్ వ్యక్తం చేశారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని మోదీ యుద్ధంగా అభివర్ణించారు. భారత్ చేపడుతున్న చమురు కొనుగోళ్లు రష్యా దూకుడుకు ఆజ్యం పోస్తున్నాయని అన్నారు. రష్యా చమురు కొనుగోలును నిలిపివేస్తే తక్షణం సుంకాలను 25 శాతం తగ్గిస్తామని కూడా అన్నారు. ఓ అంతర్జాతీయ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.శాంతిస్థాపనకు మార్గం ఢిల్లీ మీదుగా ప్రయాణిస్తుందని పీటర్ నవారో కామెంట్ చేశారు. అమెరికా-భారత్ మధ్య చర్చలపై కూడా పీటర్ స్పందించారు. రష్యా చమురు కొనుగోళ్లు నిలిపివేస్తే భారత్‌పై సుంకాలను 25 శాతం మేర తగ్గించగలమని అన్నారు. సుంకాల విషయంలో భారత్ తీరు గురించి నవారో మాట్లాడుతూ.. 'ఈ విషయంలో భారత్ బెట్టు చేస్తోంది. ఇది మాకు ఇబ్బంది పెట్టే అంశం. తాము అధిక అధిక సుంకాలు విధించట్లేదని భారత్ అంటోంది. సార్వభౌమ దేశంగా ఎవరి వద్ద నుంచైనా చమురు కొనే హక్కు ఉందని అంటోంది' అని పీటర్ నవారో అన్నారు.'భారత్ చర్యల కారణంగా అమెరికాలోని వారందరూ నష్టపోతున్నారు. భారత్ నుంచి రష్యాకు అందే డబ్బు యుద్ధానికి ఇంధనంగా మారుతోంది. మరింత మంది ఉక్రెయిన్ పౌరులు మరణిస్తున్నారు' అని తెలిపారు. ఇక భారత్ విధించే సుంకాలు అమెరికాకు నష్టం చేస్తున్నాయని కూడా అన్నారు. 'వ్యాపారులు, వినియోగదారులు అందరికీ నష్టమే. భారత్ విధించే అధిక సుంకాల కారణంగా అమెరికన్లు ఉద్యోగాలు కోల్పోతున్నారు. ఫ్యాక్టరీలు కనుమరుగవుతున్నాయి. జీతాల్లో కోతలు ఉంటున్నాయి. ఇది చాలదన్నట్టు మోదీ యుద్ధంపై అమెరికన్ల ధనం వ్యయం చేయాల్సి వస్తోంది. మోదీ యుద్ధం అని ఎందుకంటున్నానంటే శాంతి స్థాపనకు మార్గంలో కొంత భాగం భారత్ మీదుగా వెళుతుంది' అని కామెంట్ చేశారు.అంతకుముందు కూడా పీటర్ నవారో భారత్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికాకు ఎగుమతులతో వచ్చే డబ్బుతో భారత్ రష్యా చమురును కొనుగోలు చేస్తోందని అన్నారు. ఈ చమురును శుద్ధి చేసి విక్రయించే భారతీయ రిఫైనరీలు మరింత లాభపడుతున్నాయని తెలిపారు. చమురు కొనుగోలు చేసేందుకు భారత్ రష్యాకు చెల్లించే డబ్బు ఉక్రెయిన్‌పై యుద్ధానికి ఆజ్యం పోస్తోందని చెప్పుకొచ్చారు. ఫలితంగా ఉక్రెయిన్‌కు అమెరికా మిలిటరీ, ఆర్థికసాయం చేయాల్సి వస్తోందని, ఇదంతా అంతిమంగా అమెరికన్లపై ఆర్థిక భారం పెంచుతోందని చెప్పుకొచ్చారు. రష్యా చమురు కొనుగోలు చేస్తున్నందుకు శిక్షగా భారత్‌పై అమెరికా విధించిన 50 శాతం సుంకం బుధవారం నుంచీ అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే.

# కేసుల విచారణ..తీర్పుల్లోనూ గడువు విధించాలి !



మన న్యాయవ్యవస్థ ఇంకా బ్రిటిష్ కాలంనాటి పరిస్థితులకు అనుగుణంగానే సాగుతోంది. న్యాయ వ్యవస్థతో పాటు చట్టాలు, శిక్షల్లో భారతీయీకరణ జరగాల్సి ఉంది. కొత్త చట్టాలు ప్రవేశ పెట్టిన దరిమిలా దీనిపై చర్చ చేయాలి. రాజకీయ నాయకుల నేరాలకు సంబంధించి ఇటీవల పార్లమెంటులో రాజ్యాంగ సవరణ ప్రవేశ పెట్టిన దరిమిలా అనేక అంశాలపై చర్చించాలి. అలాగే గవర్నర్లు, రాష్ట్రపతి బిల్లుల ఆమోదంలో కాల పరిమితి విధించిన సుప్రీం కోర్టు, తన విషయంలోనూ పరిమితి విధించుకోవాలి. ఏళ్ల తరబడి కేసులు నడవడం, తీర్పులు వచ్చే సరికి కొందరు మరణించడం జరుగుతోంది. ఒక్కో కేసు పరిమిత కాలంలో ముగించేలా సంస్కరణలు రావాలి. ఏ కేసయినా ఏడాదికి మించకుండా చూడాలి. సిబిఐ, ఇడి దాడుల కేసుల్లో కూడా సత్వర విచారణ జరగడం లేదు. ఎపికి సంబంధించి వివేకా హత్య కేసు ఆరేడేళ్లుగా ఎటూ తేలలేదు. సిబిఐ విచారణ జరిపినా దోషులు ఎవ్వరన్నది తేల్చలేదు. ఇకపోతే జగన్ ఐదేళ్లు బెయిల్ మీద ఉంటూ పాలన చేశారు. అనేక కేసులు ఇంకా కొలిక్కి రాలేదు. కెసిఆర్ అవినీతిపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఎలూ తేల్చలేదు. సత్వరంగా కేసులను విచారించి దోషులకు కేసు పడేలా చేయాలి. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేసులో పరస్పర విరుద్ధ తీర్పులు ఇవ్వడమే గాకుండా 17 ఏళ్లుగా కోర్టులో నానింది. రాజకీయ నాయకుల కేసుల విషయంలో మరీ త్వరగా తీర్పులు రావాలి.ఎందుకంటే పెరుగుతున్న నేరాలు, కొత్తకొత్త మోసాలు, ఐటి మోసాలు, అత్యాచారాలు వంటి వాటిని పరిశీలించి చట్టాల ను మార్పు చేసుకోవాల్సి ఉంది. హత్యాచారం ఘటనలు మళ్లీ మళ్లీ జరుగుతూనే ఉన్నాయి. అత్యాచారాలపై ప్రజల్లో భయం లేకుండా పోతున్నది. లిక్కర్ కేసులో సత్వర విచారణ సాగడం లేదు. నేతల అవినీతిపైనా విచారణ సాగడం లేదు. ఇప్పటివరకు పనిచేసిన న్యాయమూర్తులు ఆయా సందర్భాల్లో తమ విలువైన సూచనలు చేశారు. వాటిని సలహాలుగా తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగాలి. ప్రజలకు ఏంచేస్తే సత్వర న్యాయం అందుతుందో ఆలోచించాలి. అవసరమైతే మాజీ ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తుల సలహాలు తీసుకోవాలి. ప్రతిపేదవాడికి న్యాయం అందించడమే న్యాయమూర్తి ప్రధాన లక్ష్యం కావాలి. దేశంలో న్యాయం పట్ల జరుగుతున్న ఆలస్యాన్ని గుర్తించి సత్వర న్యాయం అందేందుకు అసవరమైన చర్యలను చేపట్టాలి. నిర్ణిత కాలంలోగా న్యాయ విచారణలు, తీర్పులు వచ్చేలా నట్టబద్దం చేసుకోవాలి. ఇదే సందర్భంలో పెండింగ్ కేసులు సమస్యగా మారాయని కూడా గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలి. ప్రతి తీర్పులోనూ ప్రజలకు న్యాయం జరిగిందన్న భావన కలగించాలి. రాజకీయ నాయకుల కేసుల విషయంలో త్వరగా విచారణ జరిపి శిక్షలు వేస్తే మంచిది. కోర్టు తీర్పులను అమలు చేయని ప్రభుత్వాలపై కఠిన చర్యలకు అవకాశం ఉండాలి. ఇటీవల పలువురు సుప్రీం చీఫ్ జస్టిస్‌లుగా పనిచేసిన వారు న్యాయవ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇవన్నీ కూడా పేదలకు సత్వర న్యాయం అందాలన్న తపనతో చేసినవే తప్ప మరోటి కాదు. భారత న్యాయ వ్యవస్థ సాధారణ ప్రజలకు ఎంతో దూరంలో నిలిచిందన్న ఆరోపణల్లో వాస్తవాలను గుర్తించాలి. ఇప్పటికీ కోట్ల మంది అణగారిన వర్గాల ప్రజలకు న్యాయ సహాయం అవసరం ఉంది. తమకు అన్యాయం జరిగిందని భావించిన ప్రతి వారూ కోర్టులకు వెళ్లడం లేదు. ఎందుకంటే కోర్టులకు వెళితే తేలేదేమీ లేకపోగా అనవసర కాలయాపన, డబ్బులు దండగ అన్న భావనలో ప్రజలు ఉన్నారు. అవసరమైన వెంటనే న్యాయ వ్యవస్థను ఆశ్రయించడానికి ఇంకా వారు జంకుతూనే ఉన్నారు. న్యాయవ్యవస్థ రాజ్యాంగబద్ధమైన విధులు నిర్వర్తి స్తున్నప్పటికీ నిర్ణీత కాలవ్య వధిలో కోర్టుల్లో కేసులు తేలడంలేదు. తీర్పులు వచ్చాక అమలు కావడం లేదు.అంబేద్కర్ మహాశయుడి ఆలోచనలకు అందని విధంగా మన రాజకీయాలు మారుతున్నాయి. సామాన్యులకు న్యాయం అందకుండా పోతోంది. నిరంతరం రాజకీయ కేసులు తప్ప సామాన్యుల పక్షాన న్యాయవ్యవస్థ బలంగా నిలబడడం లేదు. నేటికీ ఎందరో చేయని నేరాలకు జైళ్లలో మగ్గుతున్నారు. ఇలాంటి వారిని ఎలా బయటకు తీసకుని వస్తారన్నది కూడా ముఖ్యం. అలాగే ఎలాంటి కేసునైనా కనీసం 3నెలల్లో ముగించి తీర్పును ఇచ్చేలా కఠిన చట్టాలను అమలు చేయాలి. తెలంగాణలో పలువురు ఎమ్మెల్యేలపై అనర్హత కేసును మూడు నెలల్లో తేల్చాలని సుప్రీం ఆదేశించింది. నిజానికి ఎన్నికలయిన ఓ నెలరోజుల్లోగా ఎన్నికైన ప్రజాప్రతినిధులపై ఏవైనా కేసులు ఉంటే తేల్చేయాలి. ఏళ్లతరబడి కేసునలు నాన్చేయడం వల్ల ఐదేళ్ల పుణ్యకాలం గడిచిపోతోంది. చిట్టచివరకు ఎన్నికల ముందు తీర్పులు వ్యతిరేకంగా వచ్చినా చేయగలిగేది ఏమీ లేదు. కనుక వీటిపైనా దృష్టి సారించాల్సి ఉంది. న్యాయవ్యవస్థలో సమూల మార్పులు జరగాలని గుర్తు చేసుకోవాలి. ప్రధానంగా స్థానిక భాషల్లో కోర్టు కార్యకలాలపాలు సాగాలి. కోర్టుల్లో న్యాయ చర్చలను స్థానిక భాషల్లో చర్చించేలా చట్టం చేసుకోవాలి. గతంలో ప్రధాని మోడీ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. కాబట్టి ఇప్పుడీ విషయంపై చర్చించాల్సిన అవసరం ఉంది. ప్రజలకు అర్థంకాని భాషలో కాకుండా ప్రజలకు అర్థం అయ్యే భాషలో న్యాయచర్చలు సాగాలి. కోర్టుతీర్పులు స్థానిక భాషల్లో విడుదల చేయాలి. పాలకులు పేదలకు న్యాయన్ని చేరువ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలి. అనేక సంస్కరణలు తీసుకుని వచ్చామని చెబుతున్న ప్రధాని మోడీ ఈ న్యాయవ్యవస్థలో ఉన్న లోటుపాట్లను గుర్తించి తక్షణ చర్యలకు పూనుకోవాలి. పార్లమెంట్ వేదికగా దీనికి శాశ్వత పరిష్కారం చూపాలి. వివేకానందరెడ్డి హ్యతకేసు, కోడికత్తి కేసులు తీసుకుంటే ఎంతలా జాప్యం జరుగుతుందో చూడవచ్చు. పోలీసుల విచారణలో జాప్యం.. కోర్టుల్లో జాప్యం వంటివన్నీ పోవాలి. కేసు తీవ్రతను బట్టి సత్వర విచారణ, తీర్పులు రావాలి. ఇందుకు అవసరమైతే.. మనదేశం వేల ఏళ్లుగా అనుసరించిన రాజ్యాంగ వ్యవస్థలను, న్యాయవ్యవస్థలను, ఇతర దేశాల్లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలి. నిజానికి కోర్టులు, రాజ్యాంగం పట్ల ప్రజలకు సరైన అవగాహన లేదు. ప్రజలను కోర్టులకు చేరువ చేయడం రాజ్యాంగ విధి కావాలి. రాజ్యాంగం అంటే పాలకులకు సంబంధించిన వ్యవహారంగా ఉండరాదు. న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు, విశ్వాసం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రజలకు న్యాయవ్యవస్థ పట్ల విశ్వాసం కలిగించాలి. లోకల్ కోర్టులను పెంచి సత్వర న్యాయం కలిగించాలి. మన న్యాయవ్యవస్థ, ప్రొసీడింగ్స్ ఇంకా ఆంగ్లేయులనాటి విధానాలనే అవలంబిస్తోందన్న ఆరోపణల నుంచి బయటపడి పటిష్టమైన న్యాయ చట్టాలను రూపొందిం చాలి. దీనిని ప్రాతిపదికగా తీసుకుని మన పాలకులు న్యాయవ్యవస్థలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. సత్వర న్యాం అందడం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి.

# ఈ బిల్లు ఫెడరల్ స్ఫూర్తికి తూట్లు



పార్లమెంట్ సమావేశాల ముగింపు సమయంలో హడావుడిగా 130 వ రాజ్యాంగ సవరణ బిల్లుతోపాటు మరో రెండు బిల్లులను కేంద్ర ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టింది. ప్రధాని, ముఖ్యమంత్రులు, మంత్రులు తమ పదవుల నిర్వహణలో ఎలాంటి అవినీతికి, అవకతవకలకు చోటివ్వకుండా జవాబుదారీతనంతో ఉండాలన్న లక్ష్యంతో ఈ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశ పెట్టినట్టు కేంద్రం వెల్లడించింది. తీవ్ర నేరాభియోగాలున్న కేసుల్లో జైలుకెళ్లి 30 రోజుల్లోపు బెయిల్ పొందలేకపోయిన ప్రధాని నుంచి ముఖ్యమంత్రులు, మంత్రులు అయినాసరే పదవులు వెంటనే పోయేలా ఈ బిల్లు తెచ్చామని కేంద్రం చెబుతోంది. అయిదేళ్లకు మించి శిక్షపడడానికి అవకాశం ఉన్న తీవ్రమైన కేసుల్లోనే పదవిని వదులుకోవలసి వస్తుంది తప్ప చిన్న చిన్న ఆరోపణలతో కాదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు.బెయిల్ పొందిన వెంటనే నాయకులు తమ పదవులు స్వీకరించవచ్చని, 30 రోజులకు బదులు 40 రోజులకు బెయిల్ వస్తే 41వ రోజు మళ్లీ పొందవచ్చని షా చెప్పారు. అయితే విపక్షాలు, న్యాయకోవిదులు ఈ ప్రతిపాదనలు కేవలం అధికార కేంద్రీకరణ చట్టబద్ధం చేయడానికే అని ఆందోళన వెలిబుచ్చుతున్నాయి. ప్రధానికి కూడా ఈ ప్రతిపాదిత చట్టపరమైన పాలన వర్తిస్తుందని కేంద్రం చెబుతున్నా ఆచరణలో అసాధ్యం. ఎందుకంటే దరాప్తు సంస్థలన్నీ కేంద్ర ప్రభుత్వ పరిపాలనా నియంత్రణలోనే ఉంటాయన్నది వాస్తవం. దర్యాప్తు సంస్థలు అనేక మంది విపక్ష ముఖ్యమంత్రులను అరెస్టు చేసినప్పటికీ ఏ దర్యాప్తు సంస్థా ప్రధానిని అరెస్టు చేయలేదు.ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టరేట్ (ఇడి), సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) తదితర కేంద్ర దర్యాప్తు సంస్థల పనితీరును పరిశీలిస్తే కేంద్రం కనుసన్నల్లో అవి ఎలా పని చేస్తున్నాయో అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం కొత్త బిల్లు ప్రతిపాదనల్లోని అసలు ఉద్దేశం రాజకీయ ప్రత్యర్థులకు వ్యతిరేకంగా విస్తృతమైన అధికారాలతో ఏకపక్ష శక్తులతో తనను తాను బలోపేతం చేసుకోవడానికే అని తెలుస్తోంది. ఇక పోలీసు యంత్రాంగం అరెస్టు పట్లనే ఆసక్తి చూపిస్తుంది. బెయిల్ మంజూరు విషయం పరిశీలిస్తే ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్, అన్‌లాఫుల్ యాక్టివిటీస్ ప్రివెన్షన్ వంటి చట్టాల్లో నిబంధనలు చాలా కఠినతరంగా ఉండడంతో బెయిల్ దొరకడం అంత సులువు కాదు. బెయిల్ మంజూరు చేయడంలో న్యాయపరమైన వ్యత్యాసం స్వేచ్ఛను కలవరపెట్టే విధంగా, బెయిల్ మాట వదులుకోవలసిన విధంగా చేస్తోంది. అవినీతి అన్నది సమాజానికి ప్రమాదకరమైనదే. కానీ దానిని ఎదుర్కోడానికి న్యాయ సూత్రాలను పణంగా పెట్టకూడదు. గత కొన్ని సంవత్సరాలుగా అవినీతి ఆరోపణల విచారణలు రాజకీయ ప్రేరేపితమైనవిగా స్పష్టమవుతుండడం గమనార్హం.ఎవరైనా ప్రతిపక్షానికి చెందిన వ్యక్తి అయితే దర్యాప్తును టార్గెట్‌గా చేసుకుంటున్నారు. కానీ ఆ వ్యక్తి బిజెపి వైపు మారితే ఇక దర్యాప్తు అన్నదే వెనక్కుపోతోంది. ఇప్పుడు ఈ కొత్త ప్రతిపాదనలు చట్టంగా మారి అమలులోకి వస్తే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధి న్యాయమైన విచారణ కానీ, న్యాయపరమైన శిక్ష చెప్పనవసరం కానీ లేకుండానే కేవలం పోలీస్ చర్యతోనే బాధ్యతల నుంచి తప్పుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. బిల్లు నిశ్చయతను పరిగణనలోకి తీసుకుంటే రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోనే దీన్ని అమలు చేస్తారని తెలుస్తోంది. ఇది కూడా ఫెడరల్ (సమాఖ్య) సూత్రాలను ఉల్లంఘించడమే అవుతుంది. ప్రతిపక్షానికి చెందిన ఒక ముఖ్యమంత్రి రానున్న ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో పోలింగ్‌కు నెల రోజుల ముందు ఏదో ఒక పన్నాగంతో అరెస్టు చేయిస్తే అతని పార్టీ నిర్వీర్యమైపోతుంది. అరెస్టయి కస్టడీలో ఉన్నంత మాత్రాన ఎవరూ దోషి కాదు. అరెస్టయిన వ్యక్తి నిర్దోషి కావచ్చు.కానీ ఈలోగా ఆ వ్యక్తి నేరం చేసిన వాడిగా ప్రజల దృష్టిలో ముద్రపడేలా చేయడమే ఈ తతంగం. నేరం రుజువయ్యే వరకు ఎవరినీ దోషిగా చూడకూడదన్న న్యాయశాస్త్ర సిద్ధాంతానికి ఈ రాజ్యాంగ సవరణ తూట్లు పొడుస్తుంది. అధికారంలో ఉన్న పాలకవర్గం తమ ప్రత్యర్థి ముఖ్యమంత్రిని అరెస్టు చేయించి, ఆ ప్రభుత్వాన్ని కూలదోసే ప్రయత్నాలు చేయవచ్చు. ప్రభుత్వాలను పడగొట్టడానికి బ్యాలట్ కన్నా లాకప్ ఒక మార్గంగా మారుతుంది. అరెస్టయిన వారు బెయిల్ సంపాదించ లేకుండా మాయోపాయాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. బెయిల్ దరఖాస్తును పరిశీలించే జడ్జీలు ఎవరు పాలిస్తారో నిర్ణయించే శక్తిమంతులుగా మారతారన్న అపోహలు కలుగుతున్నాయి. పెండింగ్ కేసుల భారంతో సతమతమవుతున్న కోర్టుల్లో కేసుల విచారణ పూర్తి కావడానికి ఎంత కాలం పడుతుందో అందరికీ తెలిసిందే.రాజకీయ అవినీతిని తుదముట్టించడానికి ఈ 130 వ రాజ్యాంగ సవరణ బిల్లును అమలు లోకి తెస్తున్నామని పదేపదే గొప్పగా చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం తమ కనుసన్నల్లో మెలిగే దర్యాప్తు సంస్థలకు స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించడంతోపాటు ఆ సంస్థలపై విశ్వసనీయతను పెంచడానికి ప్రయత్నించాలి. ఇడి వంటి దర్యాప్తు సంస్థలు హద్దులు మీరుతున్నాయని సుప్రీం కోర్టు ధర్మాసనం కూడా అనేకసార్లు మందలించిన సంగతి తెలిసిందే.గత పదేళ్లలో ఇడి 193 మంది రాజకీయ నాయకులపై కేసులు బనాయించగా, వారిలో కేవలం ఇద్దరికే శిక్షపడడం ఈ సందర్భంగా గమనించవలసి ఉంది. అరెస్టయిన ఆప్ ప్రభుత్వ మంత్రి సత్యేంద్రజైన్ పై సిబిఐ నాలుగేళ్లు దర్యాప్తు జరిపినా చివరకు తేల్చలేక కేసును మూసివేస్తున్నట్టు న్యాయస్థానానికి వెల్లడించడం దర్యాప్తు సంస్థల నిర్వాకానికి అద్దం పడుతుంది. ఈ నేపథ్యంలో వస్తున్న రాజ్యాంగ సవరణ బిల్లు కేవలం విపక్షాలను టార్గెట్ చేయడానికే అన్న వాస్తవం అంతర్గతంగా తెలుస్తోంది

# ఆర్థికానికి ప్రమాద ఘంటికలు



తాత్కాలికంగా లేదా శాశ్వతంగా ఉద్యోగుల తొలగింపు అంటే ఆర్థిక సవాళ్లు లేదా పని లేకపోవడంవల్ల ఉద్యోగులను పని నుండి తీసివేయడం. ఈ భావన 1980 -90లలో వాటాదారుల విలువను పెంచడానికి ఖర్చు తగ్గించే వ్యూహంగా, విస్తృతంగా ప్రాచుర్యం పొందింది. ఇది కంపెనీలకు ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చినప్పటికీ, ఉద్యోగుల తొలగింపులు తరచుగా అనిశ్చితిని సృష్టించడం, ఉద్యోగ భద్రతను తగ్గించడం, ఉద్యోగుల ప్రేరణను, ధైర్యాన్ని దెబ్బతీస్తాయి. ఇటీవల కార్పొరేట్ సంస్థలు ఆర్థిక ఒత్తిళు ,, పెట్టుబడిదారుల డిమాండ్లు, పునర్నిర్మాణం, కృత్రిమ మేధస్సు(ఎఐ), క్లౌడ్ కంప్యూటింగ్, స్థిరత్వం వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల వైపు మారడం వల్ల ఉద్యోగుల తొలగింపులను అమలు చేస్తున్నాయి.భారతదేశంలో అతిపెద్ద ఐటి సంస్థ అయిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) తన శ్రామిక శక్తిని 2%(దె12,000 ఉద్యోగాలు) తగ్గిస్తోంది. అమేజాన్, మెటా, సిస్కో (10,000 ఉద్యోగ విరమణలు), సిస్కో , డెల్ కూడా తగ్గించుకున్నాయి. టెక్ సంస్థలతోపాటు, పిడబ్లుసి 1,500మంది అమెరికా ఉద్యోగులను తొలగించింది. రిటైల్, మీడియా (ఉదా., డిస్నీ, సిఎన్ఎస్), బయోటెక్ /ఫార్మా రంగాలు కూడా ఆర్థిక ఒత్తిళ్లు, కృత్రిమ మేధస్సు (ఎఐ) ఏకీకరణ, వ్యూహాత్మక మార్పుల కారణంగా విస్తృతమైన కోతలను చవిచూశాయి.వీడియో గేమ్ పరిశ్రమ 2022 నుండి 2025 మధ్యకాలం వరకు 35,000 కంటే ఎక్కువ ఉద్యోగాలను కోల్పోయింది. 2025 మొదటి ఐదు నెలల్లో అమెరికాలోనే దాదాపు 7,00,000 ఉద్యోగాలు పోయాయి. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 80% పెరుగుదలను సూచిస్తుంది. 2025లో కూడా టెక్ లేఆఫ్ బలంగా ఉంది, 2024తో పోలిస్తే ఎక్కువ ఉద్యోగాల తగ్గింపు ధోరణిని కొనసాగిస్తోంది. స్వతంత్ర ట్రాకర్ లేఆఫ్లై ప్రకారం, గత సంవత్సరం 549 కంపెనీలలో 1,50,000 కంటే ఎక్కువ టెక్ ఉద్యోగాలు తొలగించబడ్డాయి. 2025లో ఇప్పటివరకు 22,000 కంటే ఎక్కువ టెక్ కార్మికులు తమ ఉద్యోగాలను కోల్పోయారు, ప్రతి నెలా తొలగింపులు జరుగుతున్నాయి. జనవరిలో 2,403 మంది, ఫిబ్రవరిలో 16,234 మంది, మార్చిలో 8,834 మంది, ఏప్రిల్‌లో 24,500 మంది, మేలో 10,397 మంది, జూన్‌లో 1,606 మంది, జులైలో 16,142 మంది ఉద్యోగులను తొలగించినట్లు ప్రకటనలు ఉన్నాయి. ఈ వివరాలు టెక్ రంగంలో కొనసాగుతున్న అస్థిరతను నొక్కి చెబుతున్నవి.ఆకస్మిక తొలగింపులు ఉద్యోగులకు మాత్రమే కాకుండా చాలా విస్తృతమైన పరిణామాలను కలిగి ఉంటాయి. తరచుగా కార్మికులకు ఆర్థిక అస్థిరత, ప్రయోజనాల నష్టం ఆందోళన, ఒత్తిడి, నిరాశ వంటి మానసిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. కెరీర్ అంతరాయాలు సర్వసాధారణం. ముఖ్యంగా విస్తృతమైన కోతలను ఎదుర్కొంటున్న పరిశ్రమలలో, వ్యక్తులు తక్కువ జీతం లేదా సంబంధం లేని ఉద్యోగాలలోకి బలవంతంగా పంపబడతారు. కంపెనీలు కూడా తమంతటట తాముగా ప్రతిష్ఠకు నష్టం, ఉత్పాదకత కోల్పోవడం, మిగిలిన సిబ్బందిలో తక్కువ నైతికత, చట్టపరమైన సమస్యలను ఎదుర్కోవచ్చు. విస్తృత స్థాయిలో ఉద్యోగుల తొలగింపులు అధిక నిరుద్యోగానికి, వినియోగదారుల ఖర్చు తగ్గడానికి, స్థానిక ఆర్థిక వ్యవస్థలకు హాని కలిగించడానికి దోహదం చేస్తాయి.ఫలితంగా మార్కెట్ అస్థిరత కూడా ఉండవచ్చు, సామాజికంగా ఉద్యోగుల తొలగింపులు అసమానతను తీవ్రతరం చేస్తాయి. ప్రజల నమ్మకాన్ని తగ్గిస్తాయి. బలమైన కార్మిక రక్షణలు, నియంత్రణ సంస్కరణల కోసం ఆందోళనలు రేకెత్తిస్తాయి. 2025లో భారతదేశం ముఖ్యంగా టెక్, స్టార్టప్ సమాచారం, సాంకేతికత (ఐటి) సేవల రంగాలలో గణనీయమైన తొలగింపులను చవిచూసింది. ప్రపంచ ఆర్థిక ఒత్తిళ్లు, ఎఐ ఆధారిత ఆటోమేషన్, నిధుల కొరత కార్పొరేట్ పునర్నిర్మాణం కారణంగా ఇది జరిగింది. సమాచారం, సాంకేతికత (ఐటి), సాఫ్ట్‌వేర్ సేవలలో, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) 12,000 మందికి పైగా ఉద్యోగులను తొలగించింది – ఇది ఇప్పటివరకు అతిపెద్ద తగ్గింపు అయితే ఇన్ఫోసిస్, విప్రో, టెక్ మహీంద్రా, హిందుస్తాన్ కంప్యూటర్స్ లిమిటెడ్ (హెచ్‌ఎల్‌సి) సంస్థలు టెక్ మార్జిన్ ఒత్తిళు ,, ప్రపంచ ఒప్పందాలను ఆలస్యం చేయడం వల్ల నియామకాలను తగ్గించాయి లేదా సిబ్బందిని తొలగించాయి.

# మృతుడి కుటుంబానికి సగర సంఘం జిల్లా కమిటీ పరామర్శ



**జమ్మికుంట** : జమ్మికుంట పట్టణానికి చెందిన చిదురాల శంకరయ్య ఇటీవల మృతి చెందాడు. కాగా విషయం తెలుసుకున్న కరీంనగర్ జిల్లా సగర సంఘం జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాసు సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టరాజు సగర, జిల్లా కోశాధికారి కాటిపెల్లి కుమారస్వామి సగర తదితర నాయకులు గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట సగర సంఘం నాయకులు కుర్మిండ్ల అశోక్‌కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.


# "స్మార్ట్‌స్ఫియర్ టెక్నాలజీస్" కంపెనీ పోస్టర్‌ను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్






**కరీంనగర్** :కరీంనగర్‌లో యువ పారిశ్రామిక వేత్తలు మరియాల ఆశ్రిత్ స్థాపించిన నూతన స్టార్టప్ కంపెనీ "స్మార్ట్‌స్ఫియర్ టెక్నాలజీస్" పోస్టర్‌ను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు.స్మార్ట్‌స్ఫియర్ టెక్నాలజీస్ ప్రధానంగా బీపీవో సర్వీసులు, డిజిటల్ మార్కెటింగ్ రంగాల్లో ఆధునిక సాంకేతిక పరిష్కారాలను అందించేందుకు కృషి చేయనుంది. ఈ స్టార్టప్ ద్వారా స్థానికంగా యువతకు కొత్త ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, కస్టమర్‌లకు నాణ్యమైన సేవలను అందించడమే తమ లక్ష్యమని కంపెనీ స్థాపకులు పేర్కొన్నారు. పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ, "కరీంనగర్‌లో యువ విద్యార్థులు సాంకేతిక రంగంలోకి ప్రవేశించి స్టార్టప్‌లను స్థాపించడం ఎంతో సంతోషకరమన్నారు.స్మార్ట్‌స్ఫియర్ టెక్నాలజీస్ అభివృద్ధి చెందుతూ మరింత మంది యువతకు ఉపాధి కల్పించాలని ఆశిస్తున్నట్టు తెలిపారు. . ఈ సందర్భంగా కంపెనీ బాధ్యులను కేంద్ర మంత్రి బండి సంజయ్ అభినందించారు.

# కవ్వంపల్లికి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పరామర్శ..



**అడ్డతీగల** :బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి గురువారం రోజున మానకొండూరు ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణ ను పరా మర్శించారు. కవ్వంపల్లి సత్య నారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల అకాల మరణం నేపథ్యంలో కరీంనగర్లోని కవ్వం పల్లి ఇంటికి గంగాడి కృష్ణారెడ్డి వెళ్లి ఆయనను పరామర్శించారు. కవ్వంపల్లి ని పరామర్శించిన వారిలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి , దండు కొమురయ్య , ఏనుగుల అనిల్ తదితరులు ఉన్నారు.

# అల్లూరి: ఎల్లవరంలో గణపతి మహోత్సవాలు.





**అడ్డతీగల** : అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలం ఎల్లవరం గ్రామంలో వర్షాకాలంలో ప్రారం భమైన గణపతి నవరాత్రులు సంబరా లు. స్థానిక సర్పంచ్. బెన్నోజీ నూకరాజు చేతుల మీదగా ఎస్టి పేట కమిటీ హాల్ నందు ముత్తయిదు పేరంటాలతో పూజ పునస్కారాలతో డప్పులు వాయిద్యాలతో నవప్రసాదాల తో. విఘ్నేశ్వర స్వామి విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది. మరి తొమ్మిది నవరాత్రులలో స్వామివారికి సేవా కార్యక్రమాలు ఎస్టీ యూత్ కమిటీ కుర్రోళ్ళు. గంత సూర్యకిరణ్. కారు బాబ్జి. తొంట గణేష్. నిమ్మల సాయి. జర్త నాని. బేలం రాజశేఖర్. మరి యూత్ కుర్రాళ్ళు తెలియపరిచారు.

# కొండేపల్లి లో ఇంటెన్సిఫైడ్ ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ ఐ ఇసి క్యాంపెయిన్ హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన సదస్సు







**తాడిపత్రి** :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, అనంతపురము జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ జిల్లా మాస్ ఎడ్యుకేషన్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఇసి క్యాంపెయిన్ మరియు కరపత్రాలు కొండేపల్లి గ్రామంలోలో హెచ్.ఐ.వి. ఎయిడ్స్ పై అవగా హన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమము లో భాగముగా హెచ్.ఐ.వి. ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది,ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి.ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి.ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలని హెచ్.ఐ.వి.ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, హెచ్.ఐ.వి.ఎయిడ్స్ ఏక్ట్ 2017ఏ ఆర్ టి మందులు, ఏపి ఎస్ ఏ సి ఎస్ యాప్ టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ అవగాహన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,ప్రాజెక్టు మేనేజర్ జగన్నత రెడ్డి, ,ఓ ఆర్ డబ్ల్యూ అరుణ, పీర్ ఎడ్యుకేటర్స్ జీవిత, శివమ్మా రపాల్గొన్నారు.

# చురుకైన మెదడు బలమైన శరీరంలో ఉంటుంది !

**(29 ఆగస్టు "జాతీయ క్రీడా దినోత్సవం" సందర్భంగా)**

భారత హాకీ దిగ్గజం, హాకీ మాంత్రికుడు, హాకీ విజర్డ్, లేదా హాకీ మెజీషియన్ అనే పలు పేర్లతో పిలువబడే భారత వీర సైనికుడు, భారత హాకీ జట్టుకు నాటి నాయకుడు అయిన మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా ప్రతి ఏట 29 ఆగస్టు రోజున దేశవ్యాప్తంగా "జాతీయ క్రీడా దినోత్సవం" లేదా "నేషనల్ స్పోర్ట్స్ డే" పాటించడం ఆనవాయితీగా వస్తున్నది. దేశ ప్రజలకు, ముఖ్యంగా స్టూడెంట్స్, యువతీయువకుల దృష్టిని క్రీడల వైపు ఆకర్షించడం, క్రమశిక్షణ, పట్టుదల, ధైర్యం, స్నేహం, సమానత్వం, క్రీడా విలువలను కాపాడడం, ఆటలతో ఆరోగ్యకర పౌర సమాజాన్ని నిర్మించడం, క్రీడా ప్రతిభతో దేశ ఖ్యాతిని ఇనుమడింపజేయడం, జట్టు స్ఫూర్తిని పెంపొందించుకోవడం, జాతి ఐక్యతను పెంపొందించడం, గెలుపోటములను సమానంగా తీసుకునే తత్వాన్ని అలవర్చుకోవడం లాంటి ప్రయోజనాలను సామాన్య ప్రజలకు అవగాహన కల్పించడం అనే లక్ష్యంతో జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుంది.

**హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ ::**

29 ఆగస్టు 1905న ప్రయాగ్‌రాజ్, యూపీలో జన్మించిన ధ్యాన్ చంద్ పాఠశాల విద్య అనంతరం 1922లో భారత ఆర్మీలో సైనికుడిగా చేరడం, తన సీనియర్ అధికారి ఎస్.ఎం. తివారీ ప్రేరణ, శిక్షణలతో హాకీ బ్యాట్ చేతపట్టి ప్రాక్టీసు చేయడం, ఆట పట్ల ఆసక్తి పెరిగి మంచి క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం, అద్భుత ఆట తీరును ప్రదర్శించి క్రీడాకారుల దృష్టిని ఆకర్షించడం చూస్తుండగానే జరిగి పోయాయి. మూడు ఒలంపిక్ బంగారు పతకాలు పొందిన భారత హాకీ జట్టులో ప్రధాన ఆటగాడిగా, 1936 బెర్లిన్ ఒలంపిక్స్‌లో భారత జట్టుకు కెప్టెన్‌గా సేవలు అందించిన ధ్యాన్ చంద్? ఆర్మీలో పదోన్నతులను త్వరత్వరగా పొందుతూ అధికారి హోదా మేజర్ స్థాయికి ఎదిగాడు. తన క్రీడా జీవితంలో 1926 నుంచి 1948 వరకు 400లకి పైగా అంతర్జాతీయ స్థాయిలో గోల్స్ చేయడంతో పాటు పలు జాతీయ స్థాయి పోటీల్లో 1,000 వరకు గోల్స్ చేయడం ధ్యాన్ చంద్?కు మాత్రమే ప్రత్యేకతగా చెప్పుకోవాలి. ఆయన చూపిన అద్భుత క్రీడా ప్రతిభకు గుర్తింపుగా ధ్యాన్ చంద్ పుట్టిన రోజును జాతీయ క్రీడా దినోత్సవంగా పాటించడం 2012 నుంచి ప్రారంభం అయ్యింది. ధ్యాన్ చంద్ క్రీడా ప్రతిభకు మురిసి పోయిన భారత ప్రభుత్వం 1956లో ఆయనకు పద్మ భూషణ్ పురస్కారం అందజేయడం సముచితంగా ఉన్నది.

**2025 జాతీయ క్రీడా దినోత్సవం-2025 ఇతివృత్తం:**

భారత ప్రభుత్వం 2025 జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా 29 నుంచి 31 ఆగస్టు వరకు మూడు రోజుల పాటు క్రీడా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించింది. 2025 జాతీయ క్రీడా దినోత్సవం ఇతివృత్తంగా "సమ్మిళిత సమాజ నిర్మాణం, శాంతియుత సమాజ స్థాపనకు క్రీడలు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతుంది. ప్రతి ఒక్కరికీ గంట పాటు మైదాన క్రీడలు ఆడాలని "ఎక్ గంట, ఖేల్ కే మైదాన్ మే" అంటూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు ఇవ్వడం సముచితంగా ఉన్నది. జాతీయ క్రీడా దినోత్సవం రోజున ప్రతి ఏట అత్యుత్తమ క్రీడాకారులకు ఖేల్ రత్న, ద్రోణాచార్య, అర్జున అవార్డులను అందించడం ఒక సదాచారంగా వస్తున్నది.నేటి యువత వీడియో గేమ్స్ పట్ల చూపు తున్న ఆసక్తితో క్రీడలకు దూరం అవుతున్నారు. విద్యాలయాల్లో కూడా మార్కులు, ర్యాంకులు అంటూ యువతను క్రీడలకు దూరం చేయడం జరుగుతోంది. చిన్నతనం నుంచే స్మార్ట్‌ఫోన్ తెరలకు అతుక్కుపోతున్న పిల్లలు స్థూలకాయులుగా మారి అనారోగ్యాల బారిన పడుతున్నారు. మైదాన క్రీడల పట్ల నేటి పిల్లలకు చిన్నతనంలోనే ఆసక్తి జూదాలను నాటాలి. ఆటలతో శారీరక ఆరోగ్యం, మానసిక చురుకుదనం పెరుగుతాయనే అవగాహనను తల్లిదండ్రులు, క్రీడా ఉపాధ్యాయులు, పౌర సమాజం కల్పించాలి. ఆట స్థలాలన్నీ యువ క్రీడాకారులతో నిండిపోవాలి. భారత త్రివర్ణ పతాకాన్ని ప్రపంచ క్రీడా యవనికపై రెపరెపలాడే స్థాయికి చేర్చాలని కోరుకుందాం. రేపటి ఆరోగ్య భారత్ నిర్మాణానికి నేటి పిల్లలు, యువత అవిరళ కృషి చేయాలని కోరుకుందాం, అలాంటి క్రీడాకారులను ప్రోత్సహిద్దాం, పురస్కారాలు అందజేద్దాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి .

# తాడిపత్రి పట్టణం పోరాట కాలనీలో హస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ పట్టించుకోని మున్సిపల్ అధికారులు సిపిఐ







**తాడిపత్రి** :తాడిపత్రి పట్టణంలోని పోరాట కాలనీ 11వ వార్డు నందు డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా పేలూర్ అయి డ్రైనేజ్ నీరు మొత్తం బజార్లలోకి రావడం జరుగుతున్నదని డ్రైనేజీ వ్యవస్థను మరమ్మతులు చేయాలని పట్టణ సిపిఐ సమితి ఆధ్వ ర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది, పట్టణ సిపిఐ కార్యదర్శి చిరంజీవి యాదవ్ మాట్లాడుతూ! తాడపత్రి పట్టణంలోని పోరాట కాలనీ 11వ వార్డు నందు సైడ్ కాలవలు సరి చేయక సైడ్ కాలవలు బ్లాక్ ఐ సైడ్ కాలంలో పోవాల్సిన మురికి నీరు రోడ్లమీద పారుతున్న మున్సిపల్ కమిషనర్ స్పందించకుంటే ఎలా? పన్నులు వసూలు చేసే శ్రద్ధ పనిమీద మీద ఉన్న ప్రజల సౌకర్యాలు బాగు చేద్దాం అనే దాని మీద లేకపోతే ఎలా? ప్రజలు ఆ వాసనకి భోజనం కూడా చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆదోమల కాటు వల్ల వచ్చే జ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తున్నదని. ఈ మధ్యకాలంలోనే ఈ మురికి నీరులో భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ సమితి ఆధ్వర్యంలో నిరసన తెలిపిన స్పందించరా? ఉద్యమాలు చేస్తేనే స్పందిస్తారా? వెంటనేమున్సిపల్ ఆఫీస్ సిబ్బంది, కమిషనర్ స్పందించి పోరాటా కాలనీలోని డ్రైనేజీ వ్యవస్థను మరమ్మత్తులు వెంటనే చేయాలని చెప్పి భారత కమ్యూనిస్ట్ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో పట్టణ సహాయ కార్యదర్శులు,శ్రీరాములు, నాగేంద్ర,అబ్రహం, రత్నమయ్య, సావిత్రమ్మ, శ్రీనివాసులు, పాతీమా, రజియా, బాబాయ్య, రంగస్వామి తదితరులు.

# ప్రజలకు భారంగా మారే విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి: సిపిఎం తాడిపత్రి పట్టణ కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి



**తాడిపత్రి** :తాడపత్రి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెచ్చిన విద్యుత్ స్మార్ట్ మీటర్లను వెంటనే రద్దు చేయాలని పాత మీటర్లు ఉండే విధంగా ప్రభుత్వం నిర్ణయంతీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తూ తాడిపత్రి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యుత్ అమరవీరులకు సిపిఎం నాయకులు పూల హారం వేసి నివాళులర్పిస్తూ నిరసన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 2000 సం?లో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ముగ్గురు అమరులైై 25సం?లు కావస్తున్నదని. ఆ ఉద్యమం ఫలితంగా దాదాపు 2 దశాబ్దాల పాటు విద్యుత్ చార్జీల పెంపుకు ఏ ప్రభుత్వం సాహసించలేదని కానీ గత వైసిపి ప్రభుత్వం సంస్కరణల పేరుతో ప్రజలపై వేసిన వేలాది కోట్ల రూపాయల భారాలను రద్దు చేస్తామని ప్రకటించిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అదే విధానాలను కొనసాగిస్తున్నదని. గత ప్రభుత్వం ప్రారంభించిన అదాని కంపెనీ స్మార్ట్ మీటర్లను ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నదని. ఫలితంగా ప్రత్యేకించి పేద, మధ్య తరగతి ప్రజలు, చిన్న మధ్య తరహా పరిశ్రమలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి గత ప్రభుత్వం తెచ్చిన విద్యుత్ సంస్కరణలను రద్దు చేయాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నామన్నారు అందుకనే రాష్ట్ర వ్యాప్తంగా ఆగష్టు 28వ తేదీన ప్రతిజ్ఞా దినంగా పాటించాలని సిపిఎం పార్టీగా పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు నర్సింహారెడ్డి హనుమంతు రెడ్డి సిపిఎం, పెద్దపప్పూరు మండల కార్యదర్శి కుల్లాయప్ప నాగరాజు రామ్మోహన్ పూసల సంఘం నాయకులు రమణ ఓబులేష్ రాముడు భాస్కర్ సిపిఐ తాడపత్రి పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ నాగేంద్ర రమణ అబ్రహం సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భీమవరం ప్రతిష్టను దిగజార్చకండి..

**బలవంతంగా కలెక్టరేట్ భవనం ఉండికి తీసుకువెళ్తారా....**
**భీమవరంలో స్థలం లేదని ఎవరు చెప్పారు...**
**కలెక్టరేట్ కట్టడానికి ప్రభుత్వం వద్ద డబ్బు లేదా....**
**అనవసర సమస్యలను సృష్టించకండి....**
**శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు**



**భీమవరం,** .:పశ్చిమగోదావరి జిల్లాకు భౌగోళికంగా మధ్యలో, అన్ని శాసనసభ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉన్న రాజధాని భీమవరంలో కలెక్టరేట్ ను వెంటనే నిర్మించాలని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు డిమాండ్ చేశారు. గురువారం తన క్యాంపు ఆఫీసులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భీమవరంలో నిర్మించవల సిన కలెక్టరేట్ కు సంబంధించి కూటమి ప్రజాప్రతినిధులు అనవసరంగా ప్రజల మధ్య వివాదాలు సృష్టించటానికి కార కులు అవుతున్నారన్నారు.. 2023లో భీమవరం అగ్రికల్చర్ మార్కెట్లో 20 ఎకరాల్లో నిర్మించడానికి ఆనాటి వైయస్ ఆర్ పి ప్రభుత్వం 124 జీవోను విడుదల చేసిందన్నారు.. ఆ జీవో పోర్స్ లో ఉండగా ఉండి నియోజకవర్గం లో కలెక్టరేట్ నిర్మించడానికి ప్రయత్నాలు చేయడం ఏమిటని మోషేన్ రాజు ప్రశ్నించారు.. ఇటువంటి ప్రయత్నాలు నియోజకవర్గాల ప్రజల మధ్య వివాదా లు ఘర్షణలకు అవకాశం కలిగిస్తాయన్నారు.భీమవరం ప్రతిష్టను కూటమి నేతలు దిగజార్చుని వద్దని ఆయన కోరారు కలెక్టరేట్ కు భీమవరంలో స్థలం లేదని ఎవరు చెప్పారని,నాయకులు చెప్పారా,ప్రజలు చెప్పారా అని ఆయన ప్రశ్నించారు.. నియోజక వర్గ శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) కలెక్టరేట్ విషయములో మెత్తగా ఉంటడం భావ్యం కాదన్నారు.. దిరుసుమర్రు రోడ్డులోను,గొల్ల వాని తిప్ప రోడ్ లోనూ కలెక్టరేట్ కోసం భూములు చూస్తామని చెప్పడం కాదని కలెక్టరేట్ నిర్మాణం వెంటనే ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతమున్న అద్దెకు ఉంటున్న కలెక్టరేట్ సమీపంలోనే 10 ఎకరముల దేవస్థానం భూమి ఉందని ఆయన తెలియజేశారు.. అలాగే టిడ్కో ఇల్లు నిర్మిస్తున్న చోట 30ఎకరముల భూమి ఖాళీగా అందుబాటులో ఉందన్నారు.. భీమవరం నడిబొడ్డున ఉన్న తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో కూడా ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మించడానికి అవసరమైన స్థలం ఉందన్నారు..ఉండి నియోజకవర్గం లోని జల వనరుల శాఖకు చెందిన కాలువ భూములలో కలెక్టరేట్ అర్ధాంతరంగా కట్టవలసి న అవసరం ఏముందని ప్రశ్నించారు.. ప్రజాస్వామ్యంలో డబ్బు ఉందని ధనవంతులు కలెక్టరేట్‌లను ఎక్కడికి కావాలంటే అక్కడికి తీసుకు పోవాలనుకుంటే ఎలా అని ఆయన ప్రశ్నిం చారు.ఇటువంటి చర్యలతో ధనవంతులు ప్రజాస్వామ్య ప్రభుత్వంలో కూడా వారు ఏమైనా చేయగలరనే సంకేతాలు ప్రజల్లోకి వెళ్తాయన్నారు.. ఉండి నియోజకవర్గానికి చెందిన ధనవంతులు భూస్వాములు రైతులు భీమవరం పట్టణంలోనే నివసిస్తున్నారని ఆయన గుర్తు చేశారు.. భీమవరంలో కలెక్టరేట్ కడితే భీమవరంలో ఉంటున్న ఆ దాతలు సహకరించరా అని ఆయన ప్రశ్నించారు..కలెక్టరేట్ కట్టాలని ప్రతిపాదిస్తున్న స్థలం ను ఉండి నియోజకవర్గ నుండి భీమవరంలో కలపాలని ఎవరైనా కోరారా అని ఆయన ప్రశ్నించారు కొత్తగా ఏర్పాటు అయిన జిల్లా రాజధానులలో పలుచోట్ల కలెక్టరేట్ నిర్మాణాలు ప్రారంభమ య్యాయని ఆయన చెప్పారు. భీమవరంలో కలెక్టరేట్ నిర్మించడా నికి కూటమి నేతలు ,ప్రభుత్వం సహకరించాలన్నారు..

# ఘనంగా విహెచ్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**అనంతపురం** :అనంతపురం జిల్లా కేంద్రంలో వి హెచ్ పి ఎస్ ఆవిర్భవ దినోత్సవము సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి: డా: ఓ. పెద్దన్న. ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు సామ్రాట్ మదు విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులుసాకే జానకిరాముడు విహెచ్పిఎస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు జయమ్మ ఎంఆర్పిఎస్ మహిళ అధ్యక్షురాలు జగ్గుల స్వతంత్రకుమారి ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజనేయులు నాయకులు మల్లికార్జున రెడ్డెప్ప తదితరులు

## కనసానివారి పల్లి గణపతి పూజ లో పాల్గొన్న జనసేన నాయకులు శేట్టి రంగనాథ్ బాబు ఫతేపురం హరిబాబు



**మదనపల్లి :** కృపలకోట మండలానికి చెందిన కనసాని వారి పల్లి గ్రామంలో ఘనంగా వినాయక చవితి జరుపుకుంటున్నారని ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కి చెందిన నాయకులు శేట్టి రంగనాథ్ పతేపురం హరిబాబు పాల్గొని బొజ్జ గణపతయ్యకు గ్రామ ప్రజలతో కలిసి ఘనంగా పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురబల కోట మండల వ్యాప్తంగా గ్రామాలలో ఘనంగా వినాయక చవితి జరుపుకుంటుఎన్నారని గ్రామాభివృద్ధి యువత చైతన్యం మరియు సామాజిక సేవలో భాగస్వామ్య అంశాలపై మాట్లాడారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువత మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమం విజయవంతం చేశారు

## విభిన్న ప్రతిభావంతులకు శుభవార్త చెప్పిన కూటమి ప్రభుత్వం



**ఏలూరు జిల్లా :** వికలాంగుల పెన్షన్ విషయంలో 40% కన్నా మించి వైకల్యం కలిగి సదరం సర్టిఫికెట్ ఉన్న వారి కి పెన్షన్ యధావిధిగా ఇవ్వవలసిందిగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది ఇప్పటివరకు వికలాంగు పెన్షన్ తీసుకుంటున్న వారి వైకల్యం 40 శాతం కు మించి ఉంటే వారి పెన్షన్ ను యధావిధిగా కొనసాగించాలంటూ ఆదేశాలు జారీ చేసింది కావున పెన్షన్ తీసుకుంటున్న విభిన్న ప్రతిభావంతులైన సోదర సోదరీమణులు ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ తీపి కబురు చెప్పారు.

## వచ్చేనెల 6 నుంచి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ: జెసి



**అల్లూరి జిల్లా :** సెప్టెంబర్ 6 నుంచి జిల్లాలుగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ప్రక్రియ ప్రారంభమవుతుందని జెసి అభిషేక్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా 2.98 లక్షల లబ్ధిదారులు ఉన్నారన్నారు. వారం రోజుల వ్యవధిలో స్మార్ట్ కార్డులు పంపిణీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 671 చౌక ధరల దుకాణాలు ఉన్నాయని, వాటిలో 33 ఆన్లైన్ షాపులు 638 ఆఫ్ లైన్ షాపులు ఉన్నాయి అన్నారు. చౌక ధరల దుకాణాలను రెవిన్యూ అధికారులు తనిఖీ చేయాలన్నారు.

## రంగాపురం బోగోలు గ్రామాల్లో పొలం పిరుస్తుంది కార్యక్రమం





**అల్లూరి జిల్లా :** లింగపాలెం మండలం రంగాపురం బోగోలు గ్రామాలలో గురువారంపొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది ముఖ్యఅతిథిగా వ్యవసాయ అధికారి వి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ పంటలు ఈ నమోదు తద్వారా ప్రభుత్వ పథకాలు పొందుటకు వీలుపడుతుందని తెలిపారు రైతులు ఎరువులను అదేవిధంగా వేయకుండా మరియు నాలో యూరియా డిఏపి ఎరువుల పై పెట్టే ఖర్చు మరియు వాడుకలో సులభతరంగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు మరియు రైతు సేవ కేంద్రం విద్యార్థులు పాల్గొన్నారు.

## రంపచోడవరం : ఇంటి స్లాబ్ అద్దెకి ఇస్తే నెలకు రూ 200



**అల్లూరి జిల్లా :** రంపచోడవరం ఏజెన్సీలో ఇంటి స్లాబ్ అద్దెకి ఇస్తే నెలకు 200 రూ అద్దె చెల్లిస్తామని ITDA PO కట్ట సింహాచలం ప్రకటించారు. స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో ఆయన మాట్లాడారు. డివిజన్లోని ఎస్సీ,ఎస్టీ విద్యుత్ వినియోగదారులు తమ నివాస గృహాల స్లాప్ పైన సోలార్ ప్లేట్లు అమర్చేందుకు అంగీకరిస్తే ఏ పి డి సి ఎల్ నెలకు రూ 200 అద్దెకు చెల్లిస్తామన్నారు. అలాగే 200 యూనిట్ విద్యుత్ వాడుకోవచ్చు అన్నారు.

## చింతలపూడి: తమ్మిలేరుకు వరద ఉద్ధృతి.



**ఏలూరు జిల్లా :** తెలంగాణ లోని వేంసూరు, అశ్వరావుపేట, సత్తుపల్లి మండలాల్లో గత రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తమ్మిలేరు నదికి వరద ఉద్ధృతి పెరిగింది. ఈ వరదతో చాట్రాయి మండలం చిన్నంపేట, చింతలపూడి మండలం శివపురం గ్రామాల మధ్య ఉన్న కాజ్వేపై నీటిమట్టం ప్రమాదకరంగా పెరుగుతోంది. ప్రస్తుతం 500 క్యూసెక్కుల ఇన్ఫ్లో వస్తున్నట్లు ఏఈ లాజరుబాబు తెలిపారు. ఈ పరిస్థితిని అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు.

## విద్యుత్ సంస్కరణకు వ్యతిరేకంగా బషీర్బాగ్ పోరాట స్ఫూర్తితో పోరాడాలని వామపక్షాలు పిలుపు




**మదనపల్లి :** స్థానిక సిపిఐ కార్యాలయం నందు విద్యుత్ అమరవీరుల ప్రతిజ్ఞ దినం సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా వామపక్ష నాయకులు ఈ ప్రతిజ్ఞను చేశారు. విద్యుత్ ఉద్యమ అమరవీరులారా ఉమ్మడి రాష్ట్రంలో ప్రపంచ బ్యాంకు ఆదేశిత ప్రభుత్వ విధానాల వ్యతిరేక పోరాటంలో ప్రజల కోసం తృణప్రాయంగా ప్రాణాల పించిన మీకు విప్లవ జోహార్లు నీ త్యాగాలను వృధా కానివ్వ బోమని మీరు చూపిన సమరసిల బాటలో రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తున్న మోదీ ఆదాని అనుకూల విద్యుత్ సంస్కరణలు పెంచిన విద్యుత్ చార్జీలు ట్రూవాప్ చార్జీలు స్మార్ట్ మీటర్లు తదితర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని వాము పక్ష నాయకులు ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ పి పాండురంగారావు ఆర్వీఎస్ సత్యనారాయణ డి సత్యనారాయణ సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు మండల కమిటీ సభ్యులు కంచర్ల గురవయ్య సహాయ కార్యదర్శి దంతా కృష్ణ తో ర్లపాటి రాజు తాడిగడప మాణిక్యాలరావు మోర్తా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

## కర్నూలు మార్కెట్ యార్డ్ లో ఉల్లి రైతు ఆర్తనాదాలు

**కేజీ ఒక్క రూపాయికి పడిపోయిన దుస్థితి**
**వారం రోజుల నుంచి కొనే దిక్కు లేక మార్కెట్ యార్డ్ లో వేచి చూస్తున్న రైతులు**
**యార్డును సందర్శించి రైతులకు ధైర్యం చెప్పిన కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగాల భరత్ కుమార్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్లు సురేందర్ రెడ్డి**



**కర్నూలు :** కష్టపడి పండించిన పంట అమ్మితే కనీసం ఆటో బాడిగలకు రాలేదని వాపోయిన రైతులు, ఒక ఎకరా ఉల్లిని పండించడానికి లక్ష నుండి 1,30,000 ఖర్చు అవుతుందని కానీ పంట 50 నుంచి 70 క్వింటాలు వచ్చినా మార్కెట్లో క్వింటాల్ 100 నుంచి 300 మాత్రమే ధర పలుకుతుందని ఈ విధంగా అయితే ఒక ఎకరాకు 20 నుంచి 30 వేలు మాత్రమే చేతికొస్తాయని రైతులు కన్నీరు మున్నీరయ్యారు..జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఉల్లి ధర తగ్గితే ప్రభుత్వం కొనుగోలు చేసి రాష్ట్రంలో ఉన్నటువంటి రైతు బజార్ల ద్వారా విక్రయించి రైతులను ఆదుకుందని కానీ కూటమి ప్రభుత్వం రైతులను పట్టించుకోవడంలేదని వాపోయారు. ఒకవైపు ఎరువులు లేక పురుగుమందుల ధరలు పెరిగి ఎంతో కష్టపడి పంట పండిస్తే కనీసం కూలీ ఖర్చులకు చెల్లించలేని దుస్థితి నెలకొందని మార్కెట్ యార్డ్ నుంచి ఇంటికి వెళ్లలేని పరిస్థితిలో ఉన్నామని రైతులు మొరపెట్టుకున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆత్మహత్యలే శరణ్యమని రైతులు చెప్తే..ఎస్వీమోహన్ రెడ్డి భయపడొద్దు అలాంటి తప్పుడు ఆలోచనలు చేయవద్దని మీకు అండగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగన్ మోహన్ రెడ్డి ఉంటారని మీకోసం పోరాడుతారని ధైర్యం చెప్పారు. ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో పొగాకుకు ధర పడిపోతే జగన్ మోహన్ రెడ్డి ఒంగోలు రైతులను పరామర్శిస్తే అప్పుడు ప్రభుత్వం మేల్కొందని, మిర్చికి ధర పడిపోతే జగన్ మోహన్ రెడ్డి గారు గుంటూరు మార్కెట్ యార్డుకు వెళ్తే ప్రభుత్వం కదిలిందని, మామిడి ధర పడిపోతే రైతులను జగన్ మోహన్ రెడ్డి పరామర్శిస్తే కేంద్ర ప్రభుత్వం కదిలిందని కావున ఉల్లి రైతుల కోసం కూడా జగన్ మోహన్ రెడ్డి అండగా ఉంటాడని తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే ఉల్లిని రూ. 2,000 నుంచి రూ. 5,000 వరకు కొనుగోలు చేసి రాష్ట్రంలో రైతు బజార్లలో విక్రయించాలని డిమాండ్ చేశారు.. వంగాల భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ప్రధానమైన పంట ఉల్లి పంట అని రాష్ట్రంలో సాగు జరిగే ఉల్లిలో 90% కర్నూల్ జిల్లాలోనే సాగు చేస్తారని సంవత్సరంలో మార్కెట్ కు వచ్చే మొట్టమొదటి పంట కూడా ఉల్లి పంటనే అని సీజన్ మొదట్లోనే ఈ పరిస్థితి ఉంటే ఇంకా 50 రోజుల పైన ఉల్లి పంట మార్కెట్ కి వస్తుందని వారం రోజుల నుంచి రైతులు అష్టకష్టాలు పడుతున్నారని కనీసం వారి వైపు ప్రభుత్వం కాని అధికారులు కానీ చూసిన దాఖలాలు లేవని విమర్శించారు..కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఉల్లిని కొనుగోలు చేసి రైతులను ఆత్మహత్యల నుంచి కాపాడాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి, మల్లికార్జున, తిరుమలేష్ రెడ్డి, రైతు భాగం కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ నాయకుడు షరీఫ్, నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

## తుమ్మలగుంటలో కనువిందు చేసిన తుంబుర వినాయకుడు..!

**పరమేశ్వరుని ఒడిలో ధ్యానం చేస్తున్నట్టుగా రూప కల్పన**
**10 అడుగుల ఎత్తు 7 అడుగుల వెడల్పుతో మట్టి విగ్రహం**
**తుంబుర వినాయకున్ని దర్శించిన భూమన**



**తిరుపతి :** వినాయకచవితి పర్వదినం వస్తోందంటే చాలు.. అందరి చూపు తుమ్మలగుంట వైపు చూస్తాయి.. గత పాతికేళ్లుగా చెవిరెడ్డి కుటుంబీకులు రకరకాల కళాకృతులతో వినాయకుని ప్రతిమను తయారు చేయించడం ఆనవాయితీ. ఈ ఏడాది 10 అడుగుల 5 అడుగుల వెడల్పు, 300 కేజీలకుపైగా బరువుతో ప్రత్యేక ఆకర్షణగా తయారు చేసిన వినాయకుని ప్రతిమను భక్తులు దర్శించారు. శివలింగం తో పాటు పానవటంపై కూర్చుని చేతిలో తుంబర బట్టుకుని ధ్యానం చేస్తున్నట్టుగా విగ్రహాన్ని తయారు చేయించారు. ఆ విగ్రహం మొత్తం బంకమట్టి, గడ్డితో తయారు చేయడం, రసాయనాలకు దూరంగా సహజ సిద్ధమైన రంగులు అద్దడం జరిగిందని వినాయకుని ప్రతిమను తయారు చేసే రూప శిల్పులు చెప్పారు. విగ్రహాల తయారీలో నిపుణులైన చిట్టి, రాజ్ కుమార్ల ఆధ్వర్యంలో 10 మంది కార్మికులు నాలుగు రోజులు శ్రమించి ఆ విగ్రహాన్ని తయారు చేశారు. శ్రీ బాల వినాయక కమిటీ ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి హాజరై స్వామిని దర్శించారు.

బంక మట్టితో ప్రత్యేక ఆకర్షణగా..

ప్రతి ఏటా మట్టి గణపతికి ఏదో ఒకరకమైన కళాకృతులను జోడించి భక్తులను ఆకర్షింప చేయడం చెవిరెడ్డి ప్రత్యేకత. ఈ దపా ఆయన కుమారులైన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు ఆ బాధ్యతను తీసుకుని బంక మట్టితో తుంబర వినాయకుని ప్రతిమను తయారు చేయించారు. ఆ ప్రతిమను తయారు చేయించారు. చూడముచ్చటగా తయారవుతున్న ఆ విగ్రహాన్ని ఆలయంలోని కల్యాణ మండపంలో విద్యుత్తు వెలుగులతో సెట్టింగ్ వేసి కొలువుదీర్చారు.

చవితి వేడుకలకు దూరంగా చెవిరెడ్డి

ప్రతి ఏటా వినాయక చవితి వేడుకులను దగ్గరుండి పర్యవేక్షిస్తూ భక్తులు అందరినీ ఆత్మీయంగా పలుకరించే చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి ఈ ఏడాది చవితి వేడుకలకు దూరమవుతున్నారు. కూటమి ప్రభుత్వం అక్రమ కేసుల్లో ఇరికించి ఆయనను జైలులో నిర్బంధించడంతో చవితి వేడుకల కు దూరం కావాల్సి వచ్చిందని చెవిరెడ్డి కుటుంబీకులు ఆవేదన ను వ్యక్తం చేస్తున్నారు. తమ కుటుంబం ఎంత కష్టాల్లో వున్నా భగవంతునికి కొరత లేకుండా,తమ నియోజక వర్గప్రజల సంక్షేమం, శ్రేయస్సు దృష్ట్యా ఎప్పటిలాగానే వినాయక చవితి వేడుకల ను ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆయన కుమారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు స్పష్టం చేశారు.

## గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టండి

**ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరత్వాజ్**



**ఆదోని :** గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. గురువారం ఆదోని పట్టణంలో నిమజ్జనం వెళ్లే ప్రధాన దారి అయినా , తిక్క స్వామికి దర్గా, ఎమ్మిగనూరు సర్కిల్, బీమా సర్కిల్, ఫరిసా మోహల్ల, శ్రీనివాస్ భవన్, గణేష్ సర్కిల్, న్యూ ఫ్లైవర్, వినాయక ఘాట్ ప్రధాన దారులను తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ... నిమజ్జనం కు ఎటువంటి ఆటంకం లేకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా గణేష్ విగ్రహాల ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తుతో నిమజ్జన ఏర్పాట్లకు చేయాలని పోలీసులకు ఆదేశించారు. విగ్రహాలు వెళ్లే దారిలో రోడ్లో ఉండే ప్యాచ్ వర్క్ ను తర్వాత గతిన పూర్తి చేయాలని కొన్ని ముఖ్యమైన ప్రదేశాలలో బారికేడ్లను ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో విద్యుత్ తీగలు, కేబుల్ వైర్లు ను అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఊరేగింపు జరిగే వీధుల్లో రోడ్డు కన్స్ట్రక్షన్ సంబంధించిన ఇసుక, కంకర అడ్డు లేకుండా చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. నిమజ్జనం సమయంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా పకడ్బందీ నియంత్రణ చేపట్టాలని పోలీసులకు సూచించారు. కెనాల్ దగ్గర గజ ఈతగాలను ఏర్పాటు చేయాలని ఫిషరీస్ డిపార్ట్మెంట్ అధికారులను సబ్ కలెక్టర్ ఆదేశించారు. మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశించారు. నిమజ్జనం సమయంలో క్రేన్లు గతంలో కంటే ఎక్కువ సంఖ్యలో ఉంచుకొని ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జనం విజయవంతం చేయాలని సబ్ కలెక్టర్ స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో డిఎస్పి హేమలత, తాసిల్దార్ రమేష్, మున్సిపల్ కమిషనర్ కృష్ణ, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మనాభ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్టు మణికి మాతృ వియోగం..!

**లక్ష్మమ్మ భౌతిక కాయానికి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నివాళులు..!**





**రామచంద్రపురం :** చంద్రగిరి నియోజక వర్గం రామచంద్రాపురం మండలంకు చెందిన ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్టు టి.మణికి మాతృ వియోగం కలిగింది. ఆ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి తనయుడు, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గురువారం గంగిరెడ్డి పల్లిలోని మణి ఇంటికి చేరుకుని ఆయన తల్లి తంజావూరు లక్ష్మమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.అనంతరం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగ ఉపాధ్యక్షులు ఓబుల్ రెడ్డి, రామచంద్రపురం మండలం విద్యార్థి విభాగం అధ్యక్షులు యశ్వంత్ రెడ్డి, డివిజన్ పార్టీ కార్యాలయం అధ్యక్షులు యం. భాస్కర్ రెడ్డి, పి.వి పురం పంచాయతీ కన్వీనర్ భాస్కర్ రాయల్ లు వున్నారు.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# వాడ వాడలా నిలిచిన గణనాథుడు



భారతీయ పండుగల గొప్ప వైభవంలో ప్రతి పండుగలోనూ దైవికత,మానవత్వం ఒకదానితో ఒకటి కలిసిపోయి కనిపిస్తాయి. వాటిలో వినాయక చవితి ఒక ప్రత్యేకమైన కాంతిని విరజిమ్ముతుంది. ఇది కేవలం ఒక ఆచారం కాదు, కొత్త ఆశను, పునరుద్ధరణను, సమాజ ఏకత్వాన్ని మన ముందుంచే పండుగ. విఘ్నాలను తొలగించే వాడు, జ్ఞానానికి ప్రతీక అయిన గణనాథుడు మనలో విశ్వాసాన్ని నింపి సమాజాన్ని ఒకే తాటిపైకి తెస్తాడు. ఆయన పండుగలో భక్తి ఆనందం రెండూ కలిసిపోతాయి. అలంకారాలు, శోభాయమాన విగ్రహాలు, ఆచారాల అందం ఒక వైపు ఉంటే, వినాయక చవితి అసలు సారాంశం మరో వైపు మన హృదయాన్ని తాకుతుంది. మానవ శరీరంతో, గజముఖంతో ఉన్న వినాయకుడు జ్ఞానం, బలం, మేధస్సు, కరుణప్రతీక. ఆయన పెద్ద చెవులు ఓపికగా వినమని చెప్పుతాయి. ఆయన చిన్న కన్నులు ఏకాగ్రతను గుర్తుచేస్తాయి. విరిగిన ఒక దంతం జ్ఞానార్థం త్యాగం చేయమని నేర్పుతుంది. ఈ పండుగలో మనం కేవలం దేవుణ్ణి కాదు, ఒక ఆదర్శాన్ని కూడా ఆరాధిస్తున్నాం. చిన్న పిల్లలు మట్టి బొమ్మలు ఆడుకుంటూ ఆనందిస్తే, పెద్దలు భజనలు పాడుతూ గణనాథుని గుణాలను గుర్తుచేసుకుంటారు. ఈ విధంగా వినాయకుడు దైవత్వం కేవలం ఆకాశంలో కాకుండా, మన ప్రతిరోజు జీవితంలోనే ఉందని చెప్పే వారధిగా నిలుస్తాడు.నేటి వేగవంతమైన జీవనంలో ఈ పండుగ మరింత ప్రాముఖ్యత పొందింది. టెక్నాలజీ (సాంకేతికత) హడావుడి మధ్య ఈ పండుగ మన మూలాలవైపు మళ్లిస్తుంది. కుటుంబం కలిసే బంధాన్ని తిరిగి గుర్తు చేస్తుంది. పిల్లలు పెద్దల వద్ద నుంచి వినాయకుని కథలు వింటారు. పొరుగువారు ఒకరితో ఒకరు భోజనం పంచుకుంటారు. కొత్తగా కలిసినవారు కూడా ఒకే భక్తి గీతంలో కలిసిపోతారు. ఈ విధంగా తరాల మధ్య స్నేహం, బంధం బలపడుతుంది. ఆనందం, బాధ్యత కలసి నడవాలి అని వినాయకుడు నేర్పినట్లే ఈ పండుగ మనకు సమతుల్యతను గుర్తు చేస్తుంది. ఎక్కడ ఉన్నా, ఏ దేశంలో ఉన్నా గణనాథుని ఆత్మ మనల్ని ఏకం చేస్తూనే ఉంటుంది.మన సంప్రదాయం మొదటి రోజుల నుంచే వినాయకుణ్ణి ప్రతి కొత్త ఆరంభంలో ఆహ్వానిస్తారు. రైతులు విత్తనం వేసే ముందు ప్రార్థిస్తారు. విద్యార్థులు చదువులు మొదలు పెట్టే ముందు నమస్కరిస్తారు. కుటుంబాలు కొత్త కార్యక్రమాలు మొదలు పెట్టేటప్పుడు ఆయనను పిలుస్తాయి. ప్రతి ఇంటిలో మట్టి విగ్రహాలను పూలతో, స్వీట్లతో అలంకరించి ఆరాధిస్తారు. ఆ క్షణంలో కులం, భాష, ప్రాంతం అన్నంతా మాయమైపోతాయి. మిగిలేది ఒక్కటే విశ్వాసం.మట్టి విగ్రహాల తయారీ భూమి నుండి జీవితం ఎలా పుడుతుందో సూచిస్తుంది. వాటిని నిమజ్జనం చేయడం సృష్టి-లయ చక్రాన్ని గుర్తు చేస్తుంది. మోదకాలు, లడ్డూలు సమర్పించడం జీవితం తీపి పట్ల కృతజ్ఞతగా నిలుస్తుంది. పిల్లలు పాటలు పాడతారు. పెద్దలు వినాయకుని గుణాలను గుర్తు చేస్తారు. ఈ విధంగా ఈ పండుగ సంస్కృతి, ఆధ్యాత్మికత కలిసిన వేడుకగా మారుతుంది.హైదరాబాద్ వంటి నగరాల్లో ఈ పండుగ మరింత వైభవంగా కనిపిస్తుంది. ఖైరతాబాద్ గణేశుడు, ముషీరాబాద్ ఉత్సవాలు, దిల్‌సుఖ్‌నగర్ ు సమాజం ఏకం అయ్యే ప్రదేశాలు. ఇవి మతపరమైన కేంద్రాలే కాదు, కళ, సంగీతం, సాంఘిక జీవితం కలిసే వేదికలు కూడా.ఈ పండుగ సేవా కార్యక్రమాలకు వేదికగా కూడా నిలుస్తోంది. పండాళ్లలో రక్తదానం,ఆరోగ్య శిబిరాలు,పేదలకు అన్నదానం జరుగుతున్నాయి. ఇలా వినాయక చవితి భక్తిని దయతో కలిపి చూపిస్తోంది. ఇటీవల పర్యావరణ చైతన్యం కూడా ఈ పండుగలో భాగమైంది. ప్లాస్టర్ విగ్రహాల వల్ల కలిగిన నష్టాన్ని తగ్గించడానికి పౌరులు మట్టి విగ్రహాలను తయారు చేస్తున్నారు. పిల్లలకు పసుపు, మట్టి, సహజ రంగులతో వినాయకుణ్ణి మలచడం నేర్పిస్తున్నారు. నిమజ్జనానికి ప్రత్యేక కుంటలు ఏర్పాటుచేశారు. ఈ విధంగా ప్రకృతి రక్షణతో పండుగ జరుపుతున్నారు.తెలంగాణలో ప్రత్యేకంగా కనిపించే లడ్డూ వేలం కూడా ఈ పండుగలో భాగం. వందల కిలోల లడ్డూలను ప్రసాదంగా వేలం వేస్తారు. బాలాపూర్, ఖైరతాబాద్ లడ్డూ వేలాలు కేవలం ధన ప్రతిష్ట కాకుండా సమాజ గౌరవానికి ప్రతీకలు. వీటి ద్వారా వచ్చిన డబ్బు విద్యా, సేవా కార్యక్రమాలకు వినియోగిస్తారు.నేటి కాలంలో పండుగ అవగాహన వేదికగా కూడా మారింది. నీటి సంరక్షణ,వృక్షారోపణ,ప్లాస్టిక్ వ్యతిరేక ప్రచారాలను చూపిస్తున్నారు. విద్యార్థులు, యువజన సంఘాలు ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. వినాయకుడు ఒకప్పుడు విఘ్నాలను తొలగించే దేవుడైతే, ఇప్పుడు పర్యావరణ నిర్లక్ష్యాన్ని తొలగించే ప్రేరణగా నిలుస్తున్నాడు.పండుగలో ముఖ్యంగా కనిపించేది విగ్రహాల వైభవం కాదు, సమాజం కలిసే ఆత్మీయత. వీధుల్లో భక్తి గీతాలు, పూల వాసనలు, స్వీట్ల పరిమళయి కలిసిపోతాయి.అందరూ ఒకే గణనాథుని ఆశీర్వాదంలో భాగమవుతారు. ధనవంతుడైనా, పేదవాడైనా, చిన్నవాడైనా, పెద్దవాడైనా గణనాథుని ముందు అందరూ సమానమే. ఈ విధంగా వినాయక చవితి కొన్ని రోజుల పండుగ మాత్రమే కాకుండా జీవితాంతం కరుణ, ధైర్యం, విశ్వాసం నింపుతుంది.అందువల్ల వినాయక చవితి ఒక సాధారణ ఆచారం కాదు. ఇది విశ్వాసం, బాధ్యత, ఆనందం, కరుణ కలిపిన ఒక శాశ్వత జ్ఞాపకం. గణనాథుడు ఇళ్లలో, మనసుల్లో ఆహ్వానించబడినంతకాలం ఈ పండుగ కాంతి నిత్యంగా వెలుగుతూ మనల్ని జ్ఞానం, సమూహాభివృద్ధి వైపు నడిపిస్తుంది.

డా. చిటికెన కిరణ్ కుమార్

# రామగిరిలో నేడు ఎన్టీఆర్, పరిటాల రవి కాంస్య విగ్రహాల ఆవిష్కరణ

## పరిటాల రవి జయంతి సందర్భంగా విగ్రహాల ఆవిష్కరణ

**అనంతపురం** :పెనుకొండలో పరిటాల రవి కాంస్య విగ్రహావిష్కరణకు ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ కు ఆహ్వానం లేఖ అందించారు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. రామగిరి మండల కేంద్రంలో ఈనెల 29వ తేదీన పరిటాల రవి జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అదే రోజు పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహాలను ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. పార్టీ కార్యాలయం వద్ద మెగా రక్తదాన శిభిరం, వైద్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. పరిటాల రవి జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు కూడా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనడానికి టిడిపి నాయకులు,



కార్యకర్తలు పరిటాల అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఆరాధ్య దైవమైన ఎన్టీఆర్, అనంతపురం జిల్లా ప్రజల అభిమాన నాయకుడు పరిటాల రవీంద్ర విగ్రహాలు ఏర్పాటు చేయాలని చాలా రోజుల నుంచి కార్యకర్తలు విజ్ఞప్తి చేస్తున్నారని.ఈ నేపథ్యంలోనే ఈ విగ్రహాల ఏర్పాటు జరుగుతోందన్నారు. పరిటాల రవి జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని. ప్రతి ఒక్కరూ తరలివచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు పెనుకొండలో 30వ తేదీన పరిటాల రవీంద్ర విగ్రహావిష్కరణ చేస్తున్న నేపథ్యంలో ఆ కార్యక్రమానికి హాజరు కావాలని ఎమ్మెల్యే సునీతను ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఈనెల 30వ తేదీ పరిటాల రవీంద్ర జయంతి సందర్భంగా పెనుకొండలో పరిటాల రవి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటాపురం గ్రామానికి వెళ్లి ఎమ్మెల్యే సునీతకు ఆహ్వాన పత్రిక అందజేశారు. పరిటాల రవి జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా మంత్రి సవితకు పరిటాల సునీత, శ్రీరామ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు....

# ఉత్తమ జాతీయ గ్రామ సర్పంచ్ అవార్డు గ్రహీత కు సన్మానం

## వజ్రకరూర్ సర్పంచ్ మండ్ల మోనాలిసా కు అభినందనలు

**అనంతపురం** :ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, దళిత సంఘాల నాయకులు ఆధ్వర్యంలో ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు గ్రామ పంచాయతీ ఆఫీస్ నందు గ్రామ సర్పంచ్ మండ్ల మోనాలిసా కి జాతీయ ఉత్తమ గ్రామ సర్పంచ్ అవార్డు వచ్చిన సందర్భంగా నెరమెట్ల ఎల్లన్న ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ,దళిత సంఘాల నాయకులు కలిసి జ్ఞాపిక,శాలువా కప్పి పూల బొకేతో ఘనంగా సన్మానించడం జరిగింది ఆమెకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. నేరమెట్ల ఎల్లన్న, బండారు కుళ్ళాయప్ప మాట్లడుతూ భారతదేశంలోనే మన ప్రాంతానికి మన జాతి బిడ్డకు ఉత్తమ గ్రామ సర్పంచ్ అవార్డు రావడం మన జాతికి గర్వకారణం అదే విధంగా ప్రతి ఒక్కరు కూడా



మోనాలిసే ని ఆదర్శంగా తీసుకోవాలని సందర్భంగా తెలియజేశారు, మోనాలిసా ఒక మహిళ అయి ఉండి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ పలు సేవా కార్యక్రమాలు చేసి జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకురావడం మనందరికీ గర్వకారణం.అని నాయకులు అందరూ కలిసి ఆమెను అభినందించారు,ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నెరమెట్ల ఎల్లన్న , అనంతపురం డివిజన్ సభ్యులు బండారు కుళ్లాయప్ప, అప్పా టీం రాష్ట్ర నాయకులు బంగిఓబుళపతి ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బెంజిమెన్ ,ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర నాయకులు మీనుగ రామాంజనేయులు, వన్నూరు స్వామి రాజశేఖర్.రాజు, తదితరులు పాల్గొన్నారు.

## భాను ప్రకాష్ కు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పరామర్శ..!



**తిరుపతి ఆగస్టు.28:** తిరుపతి రూరల్ మండలం కేసీ పేట గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత రామ్మూర్తి రెడ్డి కుమారుడు భాను ప్రకాష్ రెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆ విషయం తెలుసుకున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి భాను ప్రకాష్ రెడ్డిని పరామర్శించారు.

# పెన్షన్లు పంపిణీకి సన్నద్ధం కావాలి

## జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం** :అనంతపురం జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 1న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి సన్నద్ధం కావాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.అనంతపురంలోని కలెక్టరేట్ క్యాంపు కార్యాలయంలో గురువారం జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెన్షన్లు పంపిణీ, రేషన్ పంపిణీలో ఎలాంటి జాప్యం, అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు

## అంగళ్ళు జనసేన పార్టీ ఆఫీసు లో జనసేన టీం మెంబెర్స్ అందరికీ పల్లెబాట ప్రోగ్రాం ఆర్గనైజర్స్ గా గుర్తింపు...





**మదనపల్లి :**అంగళ్ళు జనసేన పార్టీ ఆఫీసు లో గురువారం సాయంకాలం పల్లెబాట జనసేన టీం మెంబెర్స్ అందరూ మీటింగ్ లో పాల్గొని...శెట్టి రాజేష్ గారిని పల్లెబాట ప్రోగ్రాం కి కురబలకోట మండల అధ్యక్షులు గా ఎన్నుకున్నారు..ఆ తరవాత శెట్టి రాజేష్ మాట్లాడుతూ టీం మెంబెర్స్ అందరికీ పల్లెబాట ప్రోగ్రాం ఆర్గనైజర్ గా గుర్తిస్తూ అందరికీ పదవులు ఇవ్వడం జరిగింది..ఇందులో గ్రామ కమిటీలో ... తెట్టు1 గ్రామ కమిటీ అధ్యక్షులు గా భరత్ నాయక్, తెట్టు2 గ్రామ కమిటీ అధ్యక్షులు గా రామచంద్ర రాజోళ్ళ, అగళ్ళు గ్రామ అధ్యక్షులుగా కాకర్ల సుధీర్, కనసానివారి పల్లి గ్రామ అధ్యక్షులు గా పత్తే హరిబాబు,నందిరెడ్డి గారిపల్లి గ్రామ అధ్యక్షుడు గా పూల రామచంద్ర అదేవిధంగా గా మండల కమిటీ లో పల్లెబాట మండల అధ్యక్షులు గా శెట్టి రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి గా జన్నె అంజి, మండల పల్లెబాట ప్రోగ్రాం ఆర్గనైజర్స్ గా శెట్టి చంద్రశేఖర్ మరియు బండపల్లి ఉదయ్, మండల కమిటీ మేనేజర్ గా కోసూరి రెడ్డి శేఖర్, మండల కమిటీ సలహాదారులు గా బిజినేముల జబిబుల్ల మరియు శెట్టి రంగనాథ్, మండల మీడియా కన్వీనర్ బండి వినోద్ కుమార్, మండల సోషల్ మీడియా %ు% రఘుపతి రుక్మంగ్ధ, మండల జనసేన యూత్ లీడర్ గా నేరుసుపల్లి అనిల్ కుమార్,మండల ట్రాన్స్పోర్ట్ ఇన్చార్జి గా ఇమ్రాన్ ను ఎన్నుకున్నారు...అదేవిధంగా ఈరోజు తంబళ్లపల్లె నియోజక వర్గం లో కొందరు సాఫ్ట్వేర్లు బాలినేని రాంబాబు, రమేష్, లక్ష్మీ నారాయణ నీ జనసేన పార్టీ లోకి తీసుకోవడం జరిగింది అని మండల అధ్యక్షులు శెట్టి రాజేష్ గారు చెప్పుకొచ్చారు.

# రియల్ హీరో బండి సంజయ్

**నర్మాల గ్రామస్తుల ప్రాణాలను కాపాడారంటూ కొనియాడుతున్న ప్రజలు**

**వరదల్లో చిక్కుకున్నారని తెలిసిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన రక్షణ శాఖ మంత్రితో మాట్లాడిన బండి సంజయ్**

**బండి సంజయ్ విజప్తి మేరకు 4 ఆర్మీ హెలికాప్టర్లను పంపించిన రక్షణ శాఖ**

**నర్మాల వరదల్లో చిక్కుకున్న 5గురు ప్రాణాలను కాపాడిన రెండు ఆర్మీ చాపర్లు**

**మరో రెండు హెలికాప్టర్లను సిరిసిల్ల జిల్లా కేంద్రానికి పంపిన అధికారులు**

**ముంపు బాధితులను ఆదుకునేందుకు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని అప్రమత్తం చేసిన కేంద్ర మంత్రి**

**నిరంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడుతూ పరిస్థితిని వాకబు చేసిన బండి సంజయ్**

**వరదల్లో గలంతైన నాగం కుటుంబాన్ని పరామర్శించిన కేంద్ర మంత్రి**

**రూ. లక్ష సాయం అందజేత**

**వరద బాధితులను పరామర్శించి వస్తుండగా నర్మాలలో ఎదురుపడిన మాజీమంత్రి కేటీఆర్**


**కేంద్ర మంత్రి వద్దకు వచ్చి అభివాదం చేసిన కేటీఆర**





**కరీంనగర్:** సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో వరదల్లో చిక్కుకుపోయిన 5 గురు వ్యక్తులను కాపాడేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిన్నటి నుండి చేసిన క్రుషి ఫలించింది. ఆర్మీ హెలికాప్టర్లను ప్రత్యేకంగా రప్పించి బాధితులను ఎయిర్ లిఫ్ట్ చేసి కాపాడారు. దీంతో ప్రాణభయంతో వరదల్లో చిక్కుకుని బిక్కుబిక్కుమంటున్న బాధితులు క్షేమంగా బయటకు రావడంతో ఊపిరి పీల్చుకు న్నారు. మరోవైపు ఆర్మీ హెలికాప్టర్లు వస్తున్నాయనే సమాచారం అందుకున్న బండి సంజయ్ ఈరోజు మధ్యాహ్నం నర్మాలకు చేరుకోవడం, అప్పటికే ఆర్మీ హెలికాప్టర్లు బాధితులను బయటకు తీసుకురావడం చకచకా జరిగిపోయాయి.ఈ నేపథ్యంలో నర్మాల కు కేంద్ర మంత్రి చేరుకోగానే క్షేమంగా బయటపడ్డ బాధితులు బండి సంజయ్ వద్దకు వచ్చి తమ ప్రాణాలను కాపాడినందుకు ధన్యవాదాలు తెలిపారు. మరోవైపు నర్మాల గ్రామస్థులతోపాటు అక్కడికి వచ్చిన జనమంతా బండి సంజయ్ ను "రియల్ హీరో" అంటూ అభివర్ణించారు. వారందరికీ అభివాదం చేస్తూ నర్మాల శివారులో పొంగుతున్న పొర్లుతున్న వరద ప్రవాహాన్ని వీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా బండి సంజయ్ సూచించారు. మరో వైపు వరదల్లో గల్లంతైన నర్మాలకు చెందిన పంపుకాడి నాగయ్య నివాసానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ వెళ్లారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మనోధైర్యం కోల్పోవద్దని, అండగా ఉంటామని వారిని ఓదార్చారు. నాగం కుమారుడు సాయికి రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. ధైర్యంగా ఉండాలంటూ భరోసా ఇస్తూ ముందుకు కదిలారు. నిన్నటి నుండి రెస్క్యూ ఆపరేషన్లలో నిమగ్నమైన ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది చేసిన క్రుషి మరువలేనిదన్నారు. నర్మాలలో రెస్క్యూ ఆపరేషన్ ను పర్యవేక్షిస్తున్న ఎన్డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ దామోదర సింగ్ ను అభినందిస్తూ కేంద్ర మంత్రి శాలువాతో సన్మానించారు.అంతకుముందు బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ "భారీ వర్షాలు, వరదలతో ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. నర్మాల వరదల్లో బాదితులు చిక్కుకుపోయారని తెలిసిన వెంటనే కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను కోరిన వెంటనే ఆర్మీ హెలికాప్టర్లను పంపారు. అయితే వాతావరణం అనుకూలించకపోవడంతో నిన్న రాలేకపోయాయి. ఈరోజు వర్షం కొద్దిసేపు తెరిపి ఇచ్చిన వెంటనే హెలికాప్టర్లు వచ్చి బాధితులను ఎయిర్ లిఫ్ట్ చేశారు. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా లకు ధన్యవాదాలు. బాధితుల ప్రాణాలను కాపాడేందుకు నిన్నటి నుండి కష్టపడి పనిచేస్తున్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేకించి ఆర్మీ చాపర్లను తెచ్చి బాధితుల ప్రాణాలు కాపాడిన రక్షణ శాఖ అధికారులకు అభినందనలు. ముఖ్యంగా ఎయిర్ కమాండర్ వీఎస్.శైని చేసిన క్రుషి అంతా ఇంతా కాదు. ఆయనకు హ్యాట్సాఫ్ చెబుతున్నా. ప్రస్తుతమున్న రెండు హెలికాప్టర్లతోపాటు అదనంగా మరో రెండు హెలికాప్టర్లు సిరిసిల్లకు వచ్చాయి. వరద బాధిత ప్రాంతాల్లోని ప్రజలను ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఈ టైంలో దయచేసి రాజకీయాలు వద్దు. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం సరికాదు. బాధితులను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో పూర్తిగా సమన్వయంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాం. ముఖ్యమంత్రి, మంత్రులతో నిరంతరం మాట్లాడుతూ పరిస్థితిని అంచనా వేస్తున్నాం." అని తెలిపారు.జిల్లా కలెక్టర్, ఎస్పీలకు హ్యాట్సాఫ్ చెప్పిన కేంద్ర మంత్రిఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ సిరిసిల్ల జిల్లా కలెక్టర్, ఎస్పీలను ప్రత్యేకంగా అభినందించారు. నర్మాలకు వచ్చిన కేంద్ర మంత్రిని జిల్లా కలెక్టర్, ఎస్పీ కలిసి పరిస్థితిని వివరిస్తూ తీసుకుంటున్న సహాయ చర్యలను వివరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ "జిల్లా కలెక్టర్, ఎస్పీ నిన్నటి నుండి కష్టపడి పనిచేస్తూనే ఉన్నారు. వీళ్లు లేకుంటే భయంతో బాధితులు ఏమైపోయేవారో. వాళ్లకు ఎప్పటికప్పుడు భరోసా ఇస్తూ వారికి అవసరమైన సాయం చేస్తూ ప్రాణాలు కాపాడిన వీరిద్దరికీ హ్యాట్సాఫ్"అని అభినందించారు.నర్మాలలో ఎదురపడ్డ కేటీఆర్ మరోవైపు నర్మాల బాధితులను పరామర్శించి కేంద్ర మంత్రి బండి సంజయ్ వెళుతుండగా మాజీ మంత్రి కేటీఆర్ ఎదురుపడ్డారు. బండి సంజయ్ ను చూడగానే ఆయన కాన్వాయ్ వద్దకు కేటీఆర్ వచ్చారు. వాహనం దిగి కేటీఆర్ వద్దకు వచ్చిన బండి సంజయ్ అభివాదం చేశారు. బాగున్నారా? అంటూ ఒకరికొకరు పలకరించుకున్నారు.

# ఐపీఎల్‌కు వీడ్కోలు పలికిన రవిచంద్రన్ అశ్విన్




భారత దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఐపీఎల్‌కు వీడ్కోలు పలికాడు. ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన అశ్విన్.. తాజాగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ నుంచి కూడా తప్పుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఈ మేరకు వినాయక చవితి రోజున బుధవారం (ఆగస్టు 27, 2025) సోషల్ మీడియా పోస్ట్ పెట్టాడు.ప్రతి ముగింపుకి ఒక కొత్త ఆరంభం ఉంటుందని పెద్దలు అంటారు. ఐపీఎల్ క్రికెటర్‌గా నా ప్రయాణం ఈ రోజుతో ముగుస్తోంది, కానీ ప్రపంచవ్యాప్తంగా వివిధ లీగ్‌లలో ఆటను అన్వేషించే నా సమయం ఈ రోజు నుంచే మొదలవుతుంది. ఇన్నేళ్ల పాటు నాకు ఎన్నో అద్భుతమైన జ్ఞాపకాలను, అనుబంధాలను ఇచ్చిన అన్ని ఫ్రాంచైజీలకు, ముఖ్యంగా ఐపీఎల్, బీసీసీఐకి నా కృతజ్ఞతలు. ముందున్న నా ప్రయాణాన్ని ఆస్వాదించడానికి, సద్వినియోగం చేసుకోవడానికి ఎదురుచూస్తున్నాను. అంటూ అశ్విన్ ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు. ఐపీఎల్‌కు గుడ్‌బై చెప్పి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇతర ఫ్రాంచైజీ లీగ్స్‌లో ఆడాలని అశ్విన్ భావిస్తున్నాడు. అతడి పోస్ట్ ద్వారా తెలుస్తుంది.అశ్విన్ ఐపీఎల్ కెరీర్ హైలైట్స్ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (), పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ వంటి ఐదు జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. అలాగే పంజాబ్ జట్టుకు కెప్టెన్‌గా కూడాలీగ్‌లలో ఆటను అన్వేషించే నా సమయం ఈ వ్యవహరించాడు. ఐపీఎల్‌లో మొత్తం 221 మ్యాచ్‌లు ఆడిన అశ్విన్ 187 వికెట్లు పడగొట్టాడు. ఈ లీగ్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో ఐదో స్థానంలో ఉన్నాడు. 2025లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఆడిన అశ్విన్ ఆశించిన స్థాయిలో రాణించలేక పోయాడు. ఈ సీజన్‌లో అతను 9 మ్యాచ్‌లలో కేవలం 7 వికెట్లు మాత్రమే తీశాడు.

# నా పని తేలిక చేసినందుకు థ్యాంక్యూ పుజ్జీ అద్భుతమైన కెరీర్ నీది



అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ఛతేశ్వర్ పూజారా భారత జట్టుపై చెరగని ముద్రవేశాడు. అత్యంత కష్టమైన మూడో స్థానంలో క్రీజులోకి వచ్చి వికెట్ల పతనాన్ని అడ్డుకొని టీమిండియాను ఒడ్డున పడేసిన వీరుడు అతడు. ఆస్ట్రేలియాపై అత్యుత్తమ బ్యాటింగ్ నైపుణ్యాలు కనబరిచి 'నయావాల్' ట్యాగ్‌కు వందపాళ్లు న్యాయం చేశాడీ మిస్టర్ ఫర్ఫెక్ట్. పునరాగమనం కోసం రెండేళ్లుగా ఎదురు చూసిన పుజారా ఇక చోటు కష్టమేనని తెలిసి వీడ్కోలు వార్తతో అందరిని తన ఆట గురించి చర్చించుకునేలా చేశాడు.టాపార్డర్‌లో అలుపెరగని యోధుడిలా పోరాడి.. చిరస్మరణీయ విజయాల్లో భాగమైన ఈ సౌరాష్ట్ర బ్యాటర్‌పై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. మాజీ సారథి విరాట్ కోహ్లీ (%ఎఱతీఠ్ ఖశీష్ట్రశ్రీఱ%)సైతం టెస్టు స్పెషలిస్ట్ రిటైర్మెంట్‌పై స్పందిస్తూ ధన్యవాదాలు తెలిపాడు. మూడో స్థానంలో ఆడి తనపై ఒత్తిడి తగ్గించినందుకు పూజారాకు ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా కోహ్లీ కృతజ్ఞతలు తెలియజేశాడు.'నాలుగో స్థానంలో నా పనిని తేలిక చేసినందుకు ధన్యవాదాలు పుజ్జీ. నీ కెరీర్ అద్భుతంగా సాగింది. భారత జట్టుకు విశేష సేవలందించి రిటైర్ అవుతున్న నీకు అభినందనలు. నీ తదుపరి ప్రయాణం గొప్పగా సాగాలని కోరుకుంటున్నా. ఆ దేవుడి అనుగ్రహం నీకు ఎల్లప్పుడు జట్టులోకి వచ్చిన పుజారా అనతికాలంలోనూ ఉంటుంది' అని విరాట్ తన పోస్ట్‌లో పుజారాపై ప్రశంసలు కురిపించాడు. ఓపెనర్లు విఫలమైన తర్వాత ఇన్నింగ్స్ చక్కదిద్దే బాధ్యతను భుజాన వేసుకున్నారిద్దరూ. విరాట్, పుజారాలు 83 టెస్టు ఇన్నింగ్స్‌ల్లో 3,513 పరుగులు జోడించారు. ఏడు శతక, 18 హాఫ్ సెంచరీ భాగస్వామ్యాలతో జట్టును పటిష్ట స్థితిలో నిలిపారీ వెటరన్ ప్లేయర్లు.చెక్కుచెదరని ఏకాగ్రతజిడ్డు ఆటకు.. ఆపద్బాంధవుడి పాత్రకు కేరాఫ్ అయిన రాహుల్ ద్రవిడ్ వారసుడిగా జట్టులోకి వచ్చిన పుజారా అనతికాలంలోనూ నయావాల్ అనిపించుకున్నాడు. తన పటిష్టమైన టెక్నిక్, చెక్కుచెదరని బంతిని పాతబడేలా చేసి తర్వాతి బ్యాటర్ల పని తేలిక చేసేవాడు. అందుకే.. పుజారాను గొప్ప బ్యాటర్‌గా అభివర్ణిస్తారు మాజీ క్రికెటర్లు. మూడో స్థానంలో పుజారా ఆడినన్ని రోజులు భారత జట్టు సురక్షింతంగా ఉందని క్రికెట్ పండితులు వ్యాఖ్యానించడం అతడి సామర్థ్యానికి కొలమానం.రంజీల్లో పరుగుల వీరుడిగా సెలెక్టర్ల దృష్టిలో పడిన పుజారా 2010లో టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. సుదీర్ఘ ఫార్మాట్‌నే తన అడ్డాగా మార్చుకున్న అతడు103 మ్యా చుల్లో 7,195 పరుగులు సాధించాడు. బట్టి గేర్ మార్చగల పుజ్జీ.. 43.61 సగటుతో 19 సెంచరీలు, 35 అర్ధ శతకాలు బాదాడు.

# ఆసియా కప్ ప్రోమోపై వివాదం




ఆసియా కప్ టోర్నీకి కౌంట్‌డౌన్ మొదలైంది. పొట్టి ఫార్మాట్‌లో జరుగబోయే ఈ టోర్నీ సెప్టెంబర్ 9న మెగా టోర్నీ మొదలు కానుంది. ఈ నేపథ్యంలో ప్రసారహక్కులు దక్కించుకున్న సోనీ స్పోర్ట్స్ ప్రోమో వీడియో విడుదల చేసింది. అయితే.. భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌పై ఉత్కంఠ పెంచుతూ రూపొందించిన వీడియో వివాదానికి కేంద్రమైంది. ప్రస్తుతం ఇరుదేశాలు ఉప్పు నిప్పులా ఉన్న సమయంలో దాయాదుల మ్యాచ్ గురించి ప్రచారం చేయడం తగదని పలువురు విమర్శిస్తున్నారు. ఈ ప్రోమోలో మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ నటించడంతో నెటిజన్ల ఆగ్రహం తారాస్థాయికి చేరింది. ఎందుకంటే. .పహల్గాంపై ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన సెహ్వాగ్ ఆసియా కప్ ప్రోమోలో భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌ను ప్రమోట్ చేశాడు. సెప్టెంబర్ 14న షార్జాలో తలపడనున్న చిరకాల ప్రత్యర్థుల గేమ్‌పై నెలకొన్న ఉత్కంఠను చూపిస్తున్న ఈ వీడియో వీరూ ఉండడం కొందరు అభిమానులకు మింగుడుపడడం లేదు. అప్పుడు దాయాదితో క్రికెట్ వద్దే వద్దని చెప్పిన వీరూ ఇప్పుడు నవ్వుతూ యాడ్‌లో కనిపించడం ఏంటీ? మనసు మార్చుకున్నాడా ఏంటీ? అని సందేహాలు వెలిబుచ్చుతున్నారు. అయితే.. ఐసీసీ, ఆసియా కప్ వంటి మెగా టోర్నీలు మినహా పాక్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడబోమని బీసీసీఐ తేల్చి చెప్పిన విషయాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు క్రికెట్ లవర్స్. ఈ ప్రోమో రూపొందించిన సోనీ స్పోర్ట్స్ మాత్రం ఈ వివాదంపై ఇంకా స్పందించాల్సి ఉంది.కాల్పుల విరమణతో.ఐసీసీ టోర్నీ అయినా.. అసియా కప్ అయినా భారత్, పాకిస్థాన్ మ్యాచ్ ఇచ్చే కిక్కే వేరు. అందుకే అభిమానులు దాయాదుల మ్యాచ్‌పై ఎక్కడలేని ఆసక్తి కనబరుస్తారు. కానీ.. ఈసారి ఇరుదేశాల నడుమ సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పహల్గాంలో ఉగ్రదాడి.. ఆపై భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టడం వంటివి ఉద్రిక్తతలకు దారితీశాయి. ఎట్టకేలకు కాల్పుల విరమణతో రాజీకి వచ్చినా దౌత్య, వాణిజ్య, క్రీడాపరమైన అంశాల్లో వైరుధ్యం కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలోనే వరల్డ్ ఛాంపియన్స్ ఆఫ్ లెజెండ్స్ లీగ్‌లో పాక్‌తో ఆడేందుకు ఇండియా ఛాంపియన్స్ ఆటగాళ్లు నిరాకరించారు. లీగ్ దశ.. సెమీ ఫైనల్ మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేశారు. దాంతో, ఆసియా కప్‌లోనూ పాకిస్థాన్‌తో ఆడొద్దని పలువురు నెట్టింట పోస్ట్‌లు పెడుతున్నారు.

# దూకుడులో విరాట్ కోహ్లీనే ఆదర్శం



హైదరాబాద్: ఇటీవలే ముగిసిన ఇంగ్లండ్ పర్యటనలో భారత జట్టు సిరీస్‌ను 2-2తో డ్రా చేసుకోవడంలో కీలకపాత్ర పోషించిన హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ ఆ టూర్‌లో మరో టెస్టు అయినా ఆడేవాడినని ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. దూకుడులో తనకు విరాట్ కోహ్లీనే ఆదర్శమని మియాభాయ్ చెప్పుకొచ్చాడు. ఐదు మ్యాచ్‌ల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో సిరాజ్.. ఒక్క టెస్టు కూడా మిస్ కాకుండా ఏకంగా 185.3 ఓవర్లు వేసి 23 వికెట్లు పడగొట్టి సిరీస్‌లో అత్యధిక వికెట్ల వీరుడిగా ఉన్న విషయం విదితమే.ఓ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సిరాజ్ మాట్లాడుతూ.. 'ఇంగ్లండ్‌లో మరో టెస్టు అయినా ఆడేవాడిని. అందులో సందేహమే లేదు. టెస్టు క్రికెట్ అంటే నాకు చాలా ఇష్టం. ఆ ఫార్మాట్ కోసం ఏమైనా చేస్తా. ఒక క్రికెట ర్‌లోని సమర్థతకు టెస్టు క్రికెట్ అసలైన పరీక్ష.

# ట్రంప్ సుంకాల ఎఫెక్ట్ 600 పాయింట్స్ నష్టపోయిన సెన్సెక్స్




అమెరికా సుంకాల ఎఫెక్ట్ దెబ్బకు గురువారం స్టాక్ మార్కెట్స్ నష్టాలతో ప్రారంభమయ్యాయి. నిఫ్టీ 180 పాయింట్ల మేర నష్టపోయి 24,583 వద్ద కొనసాగుతుండగా బీఎస్ఈ సెన్సెక్స్ ఏకంగా 600 పాయింట్ల నష్టపోయి 80,315 వద్ద ట్రేడవుతోంది. భారత్‌కు ఆర్థికంగా కీలకమైన 16 రంగాల్లో 14 రంగాల షేర్స్ నష్టాలను మూటగట్టుకున్నాయి. స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్ షేర్లు కూడా వరుసగా 0.2 శాతం, 0.1 శాతం మేర నష్టాలను చవి చూశాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ. 87.50 వద్ద కదలాడుతోంది. మంగళవారం నాడు కూడా నిఫ్టీ, సెన్సెక్స్ నష్టాలను చవి చూశాయి. ఒక్క రోజులో ఏకంగా 1 శాతం మేర నష్టపోయాయి. ఒక్క రోజులో ఈ స్థాయి నష్టం గత మూడు నెలల్లో ఇదే తొలిసారి. ఇక బుధవారం సెలవు కావడంతో గురువారం మార్కెట్స్ ప్రారంభంలోనే నష్టాలను చవిచూశాయిస్టాక్ మార్కెట్ నష్టాలకు కారణం ఇదేట్రంప్ సుంకాల ఎఫెక్ట్ స్టాక్ మార్కెట్‌పై అధికంగా ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా ట్రేడింగ్ మొదట్లోనే అమ్మకాలు జోరందుకున్నాయి. విదేశీ పెట్టుబడులు తరలిపోవడం, లాభల్లో కోత వంటి వాటి ప్రభావం పెరిగింది. సుంకాల విషయంలో అంతిమంగా ఇరు దేశాలు మధ్యే మార్గం అనుసరించే అవకాశాలు ఉన్నా అప్పటివరకూ మార్కెట్‌లో స్వల్ప కాలిక ఒడిదుడుకులు తథ్యమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు

## 2038 నాటికి ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్



ఇప్పటివరకు అభివృద్ధి చెందుతున్న దేశంగా ఉన్న ఇండియా, త్వరలోనే ప్రపంచంలో టాప్ ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలవబోతోంది. ఈ విషయం ఏదో ఊహ కాదు... ప్రముఖ అంతర్జాతీయ కాంపెనీ తాజా నివేదిక ప్రకారం, 2038 నాటికి భారతదేశం కొనుగోలు శక్తి సమతుల్యత ప్రకారం ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగబోతుంది. కొంతమందికి అన్న పదం కొత్తగా అనిపించవచ్చు. సింపుల్‌గా చెప్పాలంటే, ఒక్కో దేశంలో ఒకే తరహా వస్తువులకు ఉన్న ధరల తేడా ఆధారంగా ఆ దేశం ఆర్థిక శక్తిని అంచనా వేస్తారు. దీనివల్ల వాస్తవానికి ప్రజలు ఎంత కొనగలుగుతున్నారన్న దాని మీద స్పష్టమైన అవగాహన వస్తుంది. ఈ అంచనాల ఆధారంగా రూపొందించబడింది. 2030 నాటికి భారత్ ఆర్థిక వ్యవస్థ 20.7 ట్రిలియన్ స్థాయికి చేరుకుంటుందని అంచనా. ఇది అమెరికా, జర్మనీ, జపాన్ లాంటి పెద్ద దేశాల కంటే ఎక్కువ కావడం విశేషం.భారత్ ఎదుగుదలకు కొన్ని ప్రత్యేక కారణాలు:యువ జనాభా: 2025 నాటికి భారత జనాభా మాధ్య వయస్సు 28.8 సంవత్సరాలు మాత్రమే. ఇది పని చేయగల శక్తివంతమైన వయస్సు.ఉన్నత ఆదాయం %ఉ% పొదుపు రేటు: భారత్?లో పొదుపు చేయడానికీ పెట్టుబడులకు మంచి పెరగడం, ప్రభుత్వ రుణం పెరగడం వంటి ఆదరణ ఉంది.కరెంట్ అకౌంట్ స్థిరత్వం: ప్రభుత్వ రుణం జీడీపీతో పోల్చినప్పుడు 2024లో 81.3% ఉండగా, 2030 నాటికి అది 75.8%కి తగ్గే అవకాశం ఉంది.ఇతర దేశాల పరిస్థితి ఎలా ఉంది?చైనా ఇప్పటికీ ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది ( ప్రకారం), అయితే వారిలో వృద్ధాప్య జనాభా పెరగడం, ప్రభుత్వ రుణం పెరగడం వంటి సవాళ్లు ఉన్నాయి.అమెరికా మంచి స్థితిలో ఉన్నా, వారి రుణం జీడీపీ కంటే 120% ఎక్కువగా ఉంది. జర్మనీ, జపాన్ వంటి దేశాలు వృద్ధ జనాభా, గ్లోబల్ ట్రేడ్‌పై ఎక్కువ ఆధారపడటం వల్ల కొంత పరిమితుల మధ్య కొనసాగుతున్నాయి.వికసిత భారత్ 2047 నివేదిక ప్రకారం, మనం టెక్నాలజీ, మానవ వనరులు, పెట్టుబడుల పరంగా ముందుకు సాగుతున్నాం. మార్పుల వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా మారుతోంది. భారత్‌కు ఉన్న యువశక్తి, పెట్టుబడుల అవకాశాలు, స్థిరమైన అప్పు పరిమితి ఇవన్నీ గ్లోబల్ అస్థిరత ఉన్నా మనకు మంచి వృద్ధిని కలిగిస్తాయని నివేదిక అంచనా వేస్తోంది. 2028 నాటికి మార్కెట్ ఎక్స్ఛేంజ్ రేట్ ప్రకారం జర్మనీని దాటి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ మారనుంది.

# బంగారం ధరల్లో పెరుగుదల.



తెలుగు రాష్ట్రాల్లో ఆగస్టు 28, గురువారం బంగారం ధరలు పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్ మార్పులు, డాలర్ విలువలో ఊగిసలాట కారణంగా ఈ పెరుగుదల నమోదైంది. హైదరాబాద్‌లో ధరలు స్వల్పంగా పెరిగినప్పటికీ, రాష్ట్ర స్థాయిలో మాత్రం గణనీయమైన పెరుగుదల కనిపించింది. హైదరాబాద్ మార్కెట్ రేట్లు: 24 క్యారెట్: రూ. 10,245/గ్రాము (౦1), 22 క్యారెట్: రూ. 9,391/గ్రాము (౦1)బ్యాంక్ బజార్ రిపోర్ట్ ప్రకారం.. తెలంగాణ రాష్ట్ర స్థాయి రేట్లు ఇలా ఉన్నాయి: 24 క్యారెట్: రూ. 9,860/గ్రాము (౦37), 22 క్యారెట్: రూ. 9,390/గ్రాము (౦35)బ్యాంక్ బజార్ రిపోర్ట్ ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి రేట్లు ఇలా ఉన్నాయి: 24 క్యారెట్: రూ. 9,860/గ్రాము (౦37), 22 క్యారెట్: రూ. 9,390/గ్రాము (౦35)హైదరాబాద్‌లో ధరలు స్వల్పంగా మాత్రమే పెరిగాయి. కానీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి సగటు రేట్లలో గణనీయమైన పెరుగుదల చోటు చేసుకుంది. నిపుణుల అంచనా ప్రకారం.. బంగారం ధరలు రాబోయే రోజుల్లో అంతర్జాతీయ బంగారం డిమాండ్, క్రూడ్ ఆయిల్ ధరలు, డాలర్ విలువల ఆధారంగా మారవచ్చు.ఇక్కడ గుర్తుపెట్టుకోవాల్సిన విషయం ఏంటంటే.. స్థానిక జ్యువెలర్స్ వద్ద ధరలు కొద్దిగా వేరుగా ఉండవచ్చు. మేకింగ్ చార్జీలు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. బంగారం కొనుగోలు చేసే ముందు స్థానిక మార్కెట్ రేట్లు తప్పక చెక్ చేసుకోవాలి.తెలుగు రాష్ట్రాల్లో వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ 1,30,000 కాగా, విజయవాడలో అది రూ 1,29,900గా ఉంది.

# బలపడుతున్న రూపాయి




గత కొన్ని సంవత్సరాలుగా, భారతదేశం బలం ప్రతి రంగంలోనూ పెరిగింది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది. మరోవైపు, భారతదేశ స్టాక్ మార్కెట్ ప్రపంచంలోనే 5వ అతిపెద్ద స్టాక్ మార్కెట్‌గా నిలిచింది. కొన్ని నెలలు తప్ప, స్టాక్ మార్కెట్ నిరంతరం విదేశీ పెట్టుబడిదారుల నుండి కాసులు కురిపిస్తోంది. ఈ రెండింటితో పాటు, భారతదేశ కరెన్సీ రూపాయి కూడా అంతర్జాతీయీకరణను చూసింది. దీని అర్థం అనేక దేశాలు వాణిజ్య ఒప్పందాలు, మార్పిడి ఒప్పందాల కోసం రూపాయిని సరిహద్దు దాటడం గురించి మాట్లాడుతున్నాయి. ముఖ్యంగా, భారతదేశ బ్యాంకింగ్ నియంత్రణ సంస్థ భారతీయ బ్యాంకులు పొరుగు దేశాలకు రూపాయలలో రుణాలు ఇవ్వడానికి అనుమతించింది. జాతీయ కరెన్సీలో వాణిజ్య ఇన్‌వాయిసింగ్‌ను చురుకుగా ప్రోత్సహిస్తోంది. సింగపూర్, రష్యా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో ఇటీవలి ఒప్పందాలు రూపాయలలో సెటిల్‌మెంట్ కోసం విస్తృతం చేశాయి. విదేశీ బ్యాంకులు వోస్ట్రో ఖాతాలను తెరవడానికి అనుమతించాయి. విదేశీ సంస్థలు దేశీయ బ్యాంకులతో రూపాయి-డినామినేషన్ ఖాతాల ను కలిగి ఉండటానికి అనుమతిస్తాయి. అయి ంతే, రూపాయి అంతర్జాతీయాకరణ కొంచెం ప్రతికూల పరిస్థితిలో కనిపించింది. ఇటీవల, అమెరికా భారతదేశంపై 50 శాతం సుంకం విధించింది. దీని కారణంగా రూపాయి చాలా బలహీనపడింది. దాని ప్రభావం ఆర్థిక వ్యవస్థపై కూడా కనిపించింది. ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే భారత కరెన్సీ పెద్ద శక్తిగా ఉద్భవించగలదా? అమెరికా-చైనా వంటి కరెన్సీలను ఎదుర్కొనే శక్తి రూపాయికి ఉందా? రూపాయి బలం పెరగడం వల్ల అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం ఎలాంటి ప్రయోజనాలను పొందగలదు? దీనిని వివరంగా అర్థం చేసుకోవడానికి ప్రయత్నిద్దాం.

# ఓజీ నుండి వచ్చిన సువ్వి సువ్వి కూడా కాపీనా




"ఏదైనా దొంగతనం చేస్తే వెంటనే దొరికిపోవడం వాడి స్టైల్" అంటూ జులాయి సినిమాలో బ్రహ్మానందం గురించి అల్లు అర్జున్‌కి రాజేంద్ర ప్రసాద్ చెప్పే డైలాగ్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకి దారి తీసింది . ఎందుకంటే ఆ డైలాగ్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్‌కి పర్‌ఫెక్ట్‌గా సూటవుతోంది అని నెటిజన్లు సెటైర్లు పేలుస్తున్నారు. తమన్‌పై "కాపీ మాస్టర్" అన్న అపవాదు కొత్తది కాదు. హిందీ, ఇంగ్లీష్ సినిమాల నుంచి ట్యూన్లు కాపీ చేస్తూ వచ్చారని, ఇప్పటికే ఎన్నోసార్లు సాక్ష్యాలతో సహా సోషల్ మీడియాలో ఆయనపై విమర్శలు వచ్చిన సంగతీ తెలిసిందే. అయినా తన పని తీరు మార్చుకోకుండా మళ్లీ మళ్లీ అదే పని చేస్తుండటంపై నెటిజన్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు.పవన్ కళ్యాణ్ నటిస్తున్న ఓజీ చిత్రం నుంచి వచ్చిన ఫస్ట్ సింగిల్ మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. హీరో కేరెక్టర్‌ను హై లైట్ చేసేలా ఉన్న ఈ మ్యూజిక్ ట్రాక్ యూట్యూబ్‌లో ట్రెండింగ్‌కి చేరింది. అయితే ఆ సాంగ్ హిందీ మూవీ బేబీ జాన్ ట్యూన్‌ను పోలి ఉందంటూ సోషల్ మీడియాలో తమన్‌ను తీవ్రంగా ట్రోల్ చేశారు. దాంతో ప్రభాస్ అభిమానులు కూడా రియాక్ట్ అవుతూ, తమన్‌ను ద రాజా సాబ్ మూవీ నుంచి తీసేయాలంటూ అనే హ్యాష్‌ట్యాగ్‌ను ట్రెండ్ చేశారు. ఈ చర్చ నడుస్తున్న క్రమంలోనే థమన్ సంగీత సారథ్యంలో రూపొందిన సువ్వి సువ్వి సాంగ్ విడుదలైంది. ఇది కూడా కాపీ అని కొందరు అనుమానిస్తున్నారు.ఈ మెలోడీ ట్రాక్ అందరికి నచ్చినప్పటికీ కొందరు మాత్రం ఇది హీరో నందు నటించిన సవారి సినిమాలోని "ఉండిపోవా నువ్విలా రెండు కళ్ల లోపల" అనే పాటను పోలి ఉందని పలువురు ట్వీట్లు చేస్తూ తమన్‌పై మళ్ళీ సెటైర్లు వేస్తున్నారు. షేఖర్ చంద్ర అందించిన ఆ మ్యూజిక్ అప్పట్లో ఎంతో ప్రశంసలు అందుకుంది. అయితే పవన్ కళ్యాణ్ లాంటి స్టార్ సినిమాకి సంగీతం అందిస్తున్న తమన్ జాగ్రత్త తీసుకోకపోవడం పట్ల అభిమానులు తీవ్రంగా మండిపడుతున్నారు. "ఒక స్టార్ హీరో సినిమా చేస్తున్నప్పుడు ఇలాంటివి కనీసం వెరిఫై చేయవలసిందే కదా?" అంటూ సోషల్ మీడియాలో కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి. అయితే మరోవైపు, తమన్‌పై కావాలని ట్రోలింగ్ చేస్తున్నారని, ఇది ముందుగానే ప్లాన్ చేసిన నెగెటివ్ క్యాంపెయిన్ మాత్రమే అని కొంతమంది ఆయనను సపోర్ట్ చేస్తున్నారు. ఇక ఓజీ దసరా కానుకగా సెప్టెంబర్ 25న ఈ చిత్రం విడుదలకానుండగా, ఈ నెల 29 నుంచి యూఎస్ ప్రీమియర్స్‌కి అడ్వాన్స్ బుకింగ్ ప్రారంభం కానుంది. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో , పవన్ కళ్యాణ్ సరసన ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తోంది. ఇమ్రాన్‌హష్మీకీలక పాత్రలో కనిపించనున్నారు.

# మీ లవ్‌కి ఇన్సురెన్స్ చేసుకున్నారా

తమిళ దర్శకుడు ప్రదీప్ రంగనాథన్ దర్శకత్వం వదిలేసి వరుస సినిమాలు చేస్తున్న విషయం తెలిసిందే. గతేడాది లవ్‌టుడే సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ నటుడు రీసెంట్‌గా డ్రాగన్ సినిమాతో మరో హిట్‌ని అందుకున్నాడు. అయితే తాజాగా ప్రదీప్ మరో రెండు సినిమాలను లైన్‌లో పెట్టాడు. ఇప్పటికే ప్రేమలు భామ మమితా బైజుతో డ్యూడ్ అనే సినిమా చేస్తున్న ప్రదీప్ తాజాగా మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు.ఈ సినిమాకు నయనతార భర్త విగ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తుండగా.. ఎస్ ఎస్ లలిత్ కుమార్‌తో కలిసి నయనతార నిర్మిస్తుంది.ప్రదీప్ రంగనాథన్‌తో పాటు, సూర్య, కృతి శెట్టి, యోగి బాబు, సీమాన్, గౌరీ కిషన్, షా రా తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ తాజాగా ఫస్ట్ పంచ్ పేరిటా టీజర్‌ను విడుదల చేశారు. భవిష్యత్‌లో(2040) ప్రేమ ఎలా ఉండబోతుంది అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుంది. ఇక ఈ చిత్రం సెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు నయనతార ప్రకటించింది. తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ చిత్రం విడుదల కానుందని ఆమె తెలిపారు.%అ%ఈ టీజర్‌లో చెన్నై భవిష్యత్‌లో ఎలా ఉండబోతుందని చూపించారు. హాలీవుడ్ తరహాలో కోలీవుడ్ కొండపై రాసి ఉండగా.. "మిషన్ ఇంపాజిబుల్ 14" సినిమాలో యష్ నటిస్తున్నట్లు, రజినీకాంత్ 2040లో తలైవర్ 189 చేస్తున్నట్లు ఆసక్తికరంగా తీర్చిదిద్దారు మేకర్స్.




# మెగా పవర్ స్టార్ బ్లాస్ట్ రహమాన్ డప్పు రామ్ చరణ్ స్టెప్పు.




రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న తాజా చిత్రం పెద్ది. పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. మూవీకి సంబంధించిన అప్‌డేట్స్ మెగా ఫ్యాన్స్‌లో జోష్ నింపుతున్నాయి. ముఖ్యంగా ఈ సినిమా కోసం క్రేజీ ట్యూన్స్‌ను సిద్ధం చేస్తుండగా, ఇవి మూవీపై అంచనాలు భారీగా పెంచుతున్నాయి. లెజెండరీ మ్యూజీషియన్ ఏఆర్ రెహమాన్ అదిరిపోయే ట్యూన్స్ రెడీ చేస్తున్నారట. ఈ క్రమంలో పెద్ది పై ఆసక్తి రోజురోజుకీ పెరుగుతోంది. దర్శకుడు బుచ్చి బాబు సానా తెరకెక్కిస్తున్న ఈ సినిమా ఒక పవర్‌ఫుల్ స్పోర్ట్స్ డ్రామా గా రూపొందుతోంది. మేకింగ్ పరంగా భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ చిత్రానికి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.ఈ సినిమా నిర్మాణాన్ని మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్నారు.ఈ రోజు (ఆగస్ట్ 27) వినాయక చవితి సందర్భంగా మూవీ యూనిట్ నుండి ఓ భారీ అప్డేట్ వెలువడింది. సినిమాలోని ఓ మాస్ బీట్ సాంగ్‌కి సంబంధించిన షూటింగ్ నేడు ప్రారంభమైందని ప్రకటించారు. ఈ పాటకు సంగీతం అందించింది లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఏ.ఆర్. రెహమాన్. సమాచారం ప్రకారం, ఇది సినిమాలో ఓ హైలైట్ మాస్ నెంబర్‌గా నిలవనుందని టాక్.ఈ పాటను ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నాడు. ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన విషయం ఏంటంటే ఈ పాట కోసం 1000 మంది డ్యాన్సర్లు పాల్గొంటున్నారు. ఈ గ్రాండ్ సెట్‌ను మైసూర్‌లో ఏర్పాటు చేశారు. దీంతో ఈ సాంగ్ విజువల్స్ స్క్రీన్ మీద విపరీతంగా ఆకట్టుకునేలా ఉండబోతున్నాయి. ఈ క్రేజీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమా 2026 మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. రామ్ చరణ్ బుచ్చి బాబు కాంబో, రెహమాన్ మ్యూజిక్, జాన్వీ గ్లామర్, మాస్ బీట్ సాంగ్ తో మైత్రీ సంస్థ ఖాతాలో మరో విజయం చేరండం గ్యారెంటీ అని అంటున్నారు. ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ ఉంటుందన్న విషయం కన్ఫార్మ్ అయ్యింది.హీరోయిన్ సమంత, రామ్ చరణ్ సరసన ఆడిపాడితారన్న టాక్ వినిపిస్తోంది

# స్పిరిట్ సినిమాలో ప్రభాస్ తండ్రిగా స్టార్ హీరో.



రెబల్ స్టార్ ప్రభాస్ లైనప్ చేసిన సినిమాలు చేస్తుంటే మెంటలెక్కుతుందిగా.. గ్యాప్ లేకుండా సినిమాలు చేస్తున్నాడు ప్రభాస్. సలార్, కల్కి సినిమాలు ఇచ్చిన హిట్ తో ప్రభాస్ స్పీడ్ పెంచేశాడు. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన సలార్ సినిమా భారీ హిట్ సొంతం చేసుకుంది. దాదాపు ఆరేళ్ళ తర్వాత ఈ సినిమాతో అభిమానులకు మంచి మీల్స్ పెట్టాడు ప్రభాస్. సలార్ సినిమాసక్సెస్ ను ఫ్యాన్ ఎంజాయ్ చేసేలోగా కల్కి సినిమాను దింపాడు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన కల్కి సినిమా సంచలన విజయాన్ని అందుకుంది. ఈ మూవీ ఏకంగా రూ. 1000కోట్లకు పైగా వసూల్ చేసింది. ఇక ఇప్పుడు ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ షూటింగ్స్‌లో బిజీగా ఉన్నాడు. త్వరలోనే రాజా సాబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. పిచ్చిలేపిందిగా.! కిక్ సినిమాలో ఇలియానా చెల్లి ఇప్పుడు ఎలా ఉందో తెలుసా.మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ప్రభాస్ డ్యూయల్ రోల్ లో కనిపించనున్నాడు. హారర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. అలాగే ఈ సినిమాను డిసెంబర్ 5న రిలీజ్ చేయనున్నారు. ఈ సినిమా తర్వాత సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు ప్రభాస్. ఈ సినిమా షూటింగ్ కూడా త్వరలోనే ప్రారంభం కానుంది. ఈ సినిమాకు స్పిరిట్ అనే టైటిల్ ను ఖరారు చేశారు. అలాగే ఈ సినిమాలో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్ గా కనిపించనున్నాడు.105 కేజీల బరువు పెరిగా.. పిచ్చిపిచ్చిగా ట్రోల్ చేశారు.. హీరోయిన్ ఎమోషనల్ కామెంట్స్ ఇదిలా ఉంటే ఇప్పుడు స్పిరిట్ సినిమా గురించి ఓ ఆసక్తికర వార్త సినిమా ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతుంది. సందీప్ రెడ్డి స్పిరిట్ సినిమాను పవర్ ఫుల్ కథతో తెరకెక్కిస్తున్నాడు. అయితే ఈ సినిమాలో ప్రభాస్ తండ్రి పాత్రలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్నారని టాక్ వినిపిస్తుంది. స్పిరిట్ సినిమాలో ప్రభాస్ తండ్రి పాత్ర చాలా కీలకంగా ఉంటుందని తెలుస్తుంది. ఇందుకోసం మెగాస్టార్ ను సంప్రదిస్తున్నారట సందీప్ రెడ్డి. యానిమల్ సినిమాలో రణబీర్ తండ్రి పాత్రలో అనిల్ కపూర్ నటించి మెప్పించారు. ఇప్పుడు స్పిరిట్ సినిమాలోనూ హీరో తండ్రి పాత్ర హైలైట్ గా ఉంటుందని తెలుస్తుంది. అందుకోసం చిరంజీవిని రంగంలోకి దింపుతున్నారని అంటున్నారు. మరి ఈ వార్తల్లో వాస్తవం ఎంత అన్నది తెలియాల్సి ఉంది.

# పెళ్లికి రెడీ అయిన మరో ముద్దుగుమ్మ



ఈ మధ్య కాలంలో సెలబ్రిటీల ప్రేమ, పెళ్లి వార్తలు సోషల్ మీడియాలో ఎంతగా హల్‌చల్ చేస్తుంటాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కొందరు అఫీషియల్‌గా ప్రకటిస్తుండగా, మరి కొందరు మాత్రం పెళ్లి వరకు ఆ విషయాన్ని సీక్రెట్‌గా ఉంచుతారు. టాలీవుడ్‌లో తన చక్కని నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి నివేదా పేతురాజ్ త్వరలో పెళ్లి చేసుకోబోతున్నట్టు అధికారికంగా ప్రకటించారు. ఈ విషయాన్ని స్వయంగా సోషల్ మీడియా వేదికగా తెలియజేస్తూ, తనకు ఇటీవలే ఎంగేజ్‌మెంట్ జరిగినట్టు తెలిపారు. అంతేకాకుండా తన కాబోయే వరుడిని అభిమానులకు పరిచయం చేస్తూ ఓ ఫోటోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు.నివేదా తన జీవిత భాగస్వామి పేరు రాజ్‌హిత్ ఇబ్రాన్ అని తెలియజేసింది. ఆయన ఒక ప్రముఖ వ్యాపారవేత్తగా చెబుతున్నారు. అందుతున్న సమాచారం ప్రకారం, రాజ్‌హిత్ దుబాయ్‌కు చెందిన బిజినెస్ మ్యాన్ అని టాక్. ఈ ఏడాది చివర్లో వీరి వివాహ వేడుక జరగనున్నట్లు టాలీవుడ్ వర్గాలు భావిస్తున్నాయి. కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో నిరాడంబరంగా ఈ పెళ్లిని జరపాలని భావిస్తున్నారట. వివాహ తేదీ, వేదిక వంటి వివరాలు త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు.ఈ శుభవార్త బయటకు రావడంతో నివేదా అభిమానులు, పరిశ్రమలోని శ్రేయోభిలాషులు ఆమెకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తమిళంలో 'ఒరు నాల్ కూతు' సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసిన నివేదా, తెలుగులో 'మెంటల్ మదిలో' ద్వారా ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత 'చిత్రలహరి', 'బ్రోచేవారెవరురా', 'అల వైకుంఠపురములో', 'రెడ్', 'విరాటపర్వం', 'పాగల్', 'దాస్ కా ధమ్కీ', 'బ్లడీ మేరీ' వంటి చిత్రాల్లో నటించి టాలీవుడ్ ప్రేక్షకుల మనసులు గెలుచుకున్నారు. ప్రస్తుతం సినిమాలకు కొంత గ్యాప్ తీసుకున్న నివేదా, వ్యక్తిగత జీవితాన్ని మరో అధ్యాయంలోకి తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఆమె కొత్త జీవితం సంతోషంగా, ప్రశాంతంగా సాగాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# బేబీ బంప్ తో మెగా కోడలు లావణ్య త్రిపాఠి



మెగా హీరో వరుణ్ తేజ్, హీరోయిన్ లావణ్య త్రిపాఠి ప్రేమ కథ ఇండస్ట్రీలో ఎంత హాట్ టాపిక్‌గా మారిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆరేళ్ల పాటు ప్రేమలో మునిగి తేలిన ఈ జంట ఆ తర్వాత పెద్దలని ఒప్పించి , 2023లో గ్రాండ్ వెడ్డింగ్ చేసుకున్నారు. అప్పటి నుంచి సినిమాలతో పాటు వ్యక్తిగత జీవితాన్నీ బ్యాలెన్స్ చేస్తూ, హ్యాపీగా ముందుకు సాగుతున్నారు.ఈ ఏడాది మేలో లావణ్య త్రిపాఠి తన ప్రెగ్నెన్సీ వార్తను అధికారికంగా షేర్ చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఆమె ఎక్కువగా పబ్లిక్‌గా కనిపించలేదు.అయితే, వినాయక చవితిని పురస్కరించుకుని, వరుణ్%–%లావణ్య దంపతులు ఇంట్లో గణేశుని పూజ నిర్వహించి, కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆ ఫొటోలో లావణ్య బేబీ బంప్‌తో మెరిసిపోతూ కనిపించారు. లావణ్య త్రిపాఠి గ్లామరస్ లుక్ ప్రస్తుతం నెటిజన్లను ఆకట్టుకుంటోంది. ఎంతో అందంగా, ఆనందంగా కనిపిస్తున్న ఈ జంట ఫొటో వైరల్ అవుతోంది. మెగా ఫ్యాన్స్ కూడా సోషల్ మీడియాలో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. వరుణ్%–%లావణ్య త్వరలోనే తల్లితండ్రులు కాబోతున్నారు. ఈ క్యూట్ కపుల్ జీవితంలోకి మరో వ్యక్తి రాబోతున్నారు. ఈ మధుర క్షణాల్లో లావణ్యను ఇలా బేబీ బంప్‌తో చూడడం ఫ్యాన్స్‌కి ప్రత్యేక ఆనందాన్ని ఇచ్చింది.వరుణ్ తేజ్ కొన్నేళ్లుగా మంచి సక్సెస్ లు అందుకోలేకపోతున్నారు. వైవిధ్యమైన సినిమాలు ట్రై చేస్తున్న వరుణ్ వరుస ఫ్లాపులని తన ఖాతాలో వేసుకుంటున్నాడు. మరో వైపు లావణ్య త్రిపాఠి గతంలో మాదిరిగా సినిమాలు చేయడం లేదు. ఏదో అడపాదడపా అలా మెరిసి ఇలా పోతుంది.

# చారిత్రక కథతో వస్తున్న ద్రౌపతి 2



నేతాజీ ప్రొడక్షన్స్ తరపున చోళ చక్రవర్తి, జి.ఎం.ఫిల్మ్ కార్పొరేషన్ సంయుక్తంగా రూపొందిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'ద్రౌపతి –2'. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇది వరకు పళయ వన్నారపేట్టై, ద్రౌపతి, రుద్ర తాండవం, బకాసురన్ వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన మోహన్.జి ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో సినిమా రూపొందుతోంది. ఈ చిత్రంలో రిచర్డ్ రిషి, రక్షణ ఇందుసుదన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. నట్టి నటరాజ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇంకా వై.జి.మహేంద్రన్, నాడోడిగల్ భరణి, శరవణ సుబ్బయ్య, వేల్ రామమూర్తి, సిరాజ్ జానీ, దినేష్ లాంబా, గణేష్ గౌరంగ్, దివి, దేవయాని శర్మ, అరుణోదయన్ తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com